ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..
3.6.2025 మంగళవారం Tuesday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 6 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ. 2.00 | Published from : Siddipet Circulated to : Telangana



# చక్కదిద్దుతూ వస్తున్నాం

## సర్వతోముఖాభివృద్ధి.. 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం

- పదేళ్లలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం
- రాష్ట్రాన్ని గాడిన పెట్టడం నల్లేరుపై నడక కాదని తెలుసు
- దశాబ్దాల పోరాటంతో తెలంగాణ సాధించుకున్నాం
- కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం
- ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ
- తెలంగాణ అవతరణ దినోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, రోమింగ్‌న్యూస్ :** తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అడుగులు వేస్తున్నామని, ప్రపంచంలోనే తెలంగాణను అగ్రభాగాన నిలబెట్టే ప్రయత్నంలో ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు నిచ్చారు. కట్టుబానిసత్వాన్ని, వెట్టిచాకిరీని తెలంగాణ సమాజం సహించదు. అందుకే ప్రజా ప్రభుత్వం లో ప్రజల ఆలోచనలే మా ఆచరణగా ముందుకు వెళ్తున్నాం అన్నారు. పదేళ్లలో నిర్వీర్యమైన వ్యవస్థలను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతున్నామని వెల్లడించారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవే ర్చడమే తమ అజెం డా అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తాము బాధ్యతలు చేప ట్టేనాటికి ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంద ని చెప్పారు. పదేళ్లపాటు నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నామన్నారు. సికిం ద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన తెలం గాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం పాల్గొని జా తీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించా రు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా ప్రజలకు మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రావతరణ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్దాల పోరాటంతో తెలంగాణను సాధించుకున్నామని ఉద్ఘాటించారు. ఆవిర్భావ వేడుకల్లో ముఖ్యఅతిథిగా జపాన్‌లోని కితాక్యూషూ సిటీ మేయర్ టేకుచి పాల్గొన్నారు. దేశాన్ని 30 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దడంలో తెలంగాణను అగ్రభాగాన నిలిపేందుకు మిగతా 2 లో


## వైమానిక రవాణా పరిశ్రమలో
# భారత్ కీలక పాత్ర

- విమానయాన రంగం వేగంగా అభివృద్ధి
- గ్లోబల్ కంపెనీల పెట్టుబడులకు అవకాశాలు
- అంతర్జాతీయ వైమానిక రవాణా సంఘం సమావేశంలో మోడీ

04

## రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు





- ప్రధాని, రాష్ట్రపతి, అమిత్‌షా, చంద్రబాబు తదితరుల విషెష్

02



## ఉద్యమ వీరులకు కోటి పురస్కారం

పాశం యాదగిరి తదితరులకు అందచేత

.. వివరాలు 2లో



# ఎల్లుండి రాలేను

- 11న విచారణకు వస్తా
- కాళేశ్వరం కమిషన్‌కు కేసీఆర్ వివరణ

02

## 2 వేల నోట్లు ఉంటే మార్చుకోవచ్చు



- పోస్టాఫీసులు.. ఆర్బీఐ శాఖల్లో మార్పు
- ఆర్బీఐ కీలక ప్రకటన

04

## రుజువు చేస్తే రాజీనామా చేస్తా



- మహిళలకు 21 వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఎక్కడ ఇచ్చారు
- అభివృద్ధిలో కేసీఆర్.. అబద్ధాల్లో రేవంత్ అగ్రగామి
- ఒంటరిగానే బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది
- తెలంగాణ భవన్ అవతరణోత్సవాల్లో హరీష్‌రావు సవాల్

**హైదరాబాద్, జూన్ 2:** అభివృద్ధిలో కేసీఆర్.. అబద్ధాల్లో సీఎం రేవంత్‌రెడ్డి అగ్రగామి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. మహిళలకు రూ. 21కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు సీఎం చెప్పారని.. దాన్ని నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో హరీశ్‌రావు పాల్గొని మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డికి మిగతా 2 లో

## హరీష్ రావును కలవాల్సిన అవసరం ఏముంది

- అవినీతి కేసులపై విచారణలు ఏమయ్యాయి
- కాంగ్రెస్ తీరు వల్లనే ఎందరో విద్యార్థుల బలిదానం
- ఎంపీ ఈటెల రాజేందర్ విమర్శలు



03



## బనకచర్ల ప్రాజెక్టుపై ఏపీ దూకుడు

- ప్రాజెక్టుపై మరోసారి కేంద్రానికి పూర్తి ప్రతిపాదనలు

'పోలవరం - బనకచర్ల' ప్రాజెక్టుపై ఏపీ ప్రభుత్వం వేగం పెంచింది. ఓ వైపు తెలంగాన నుంచి విమర్శలువస్తున్న వేళ మరింత చురుకుగా ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో కేంద్రం ముందుకు ఏపీ ప్రభుత్వం ప్రతిపాదనలు తీసుకెళ్లింది. పోలవరం నుంచి బనకచర్లకు నీటి తరలింపు ప్రాజెక్టుపై కేంద్ర ఆర్థిక శాఖకు రాష్ట్ర అధికారులు ప్రాజెక్టు పూర్తి వివరాలు అందించారు.

04

## దమ్ముంటే.. సస్పెండ్ చేయండి

- పార్టీ అధిష్టానానికి బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ సవాల్



# తెలంగాణ సర్వతోముఖాభివృద్ధి

మొదటి పేజీ తరువాయి

ప్రయత్నం చేస్తున్నాం. అందుకే తెలంగాణ రైజింగ్-2047 భవిష్యత్ ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నాం. వచ్చే పదేళ్లలో తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిద్దాలని నిర్ణయించాం. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. పారదర్శక పరిపాలనతో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజా ప్రభుత్వానికి మీరంతా అండగా ఉంటారని ఆశిస్తున్నానని రేవంత్ రెడ్డి అన్నారు. సకల జనుల ఆకాంక్షలు నెరవేరిన రోజు తెలంగాణ ఆవిర్భావమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రాన్ని పునర్నిర్మించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. రాష్ట్రం వచ్చి పదేళ్లయినా ఆకాంక్షలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి.. ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తాము అధికారం చేపట్టే నాటికి వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉన్నాయని మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దటమే తమ ప్రభుత్వం లక్ష్యమని వ్యాఖ్యానించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. ఆడబిడ్డలకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్ వన్‌గా ఉందని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వంలో రైతులకు ఉపయోగపడేలా భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని చెప్పారు. పాఠశాలల్లో మౌళిక సదుపాయాలను కల్పించే పనులను అమ్మ ఆదర్శ కమిటీలకు అప్పగించాం. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నాం. విద్యా కమిషన్, వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేసుకున్నాం. సమాచార కమిషనర్లను, లోకాయుక్త, ఐఈ సభ్యులను నియమించుకుని, వ్యవస్థలు స్వతంత్రంగా పనిచేసేలా చర్యలు తీసుకున్నాం. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తొలి ఏడాదిలోనే రూ.21వేల కోట్లు సున్నా వడ్డీ రుణాలను పంపిణీ చేశామని తెలిపారు. రాష్ట్రానికి రైతే వెన్నెముక. అందుకే రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది. రుణమాఫీ చేసి అన్నదాతల రుణం తీర్చుకున్నాం. 275 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచింది. యువతే మన భవిష్యత్తు... అందుకే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన16 నెలల్లోనే 60వేలకు పైగా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసి, నియామక పత్రాలను అందించాం. డీఎస్సీ ప్రకటించి 10వేల మందికి పైగా ఉపాధ్యాయులను



నియమించాం. అంతర్జాతీయ పెట్టు-బడులు రావడంతో ప్రైవేట్ రంగంలో లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాం. వైద్యరంగంలో, పోలీస్, నీటిపారుదల, సింగరేణి కాలరీస్, ఇలా వివిధ రంగాల్లో ఖాళీలను భర్తీ చేస్తూ నిరుద్యోగులకు భరోసా కల్పిస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేసి యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నాం. వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నాం. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య, వైద్య రంగాల్లో ప్రక్షాళనకు విప్లవాత్మక చర్యలు తీసుకున్నాం. ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య ప్రమాణాలు పెంచేందుకు విద్యా కమిషన్‌ను నియమించాం. తొలి దశలో రూ.11,600 కోట్లతో 58 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం చేపట్టాం అని వివరించారు. రాష్ట్రంలోని ఆస్పత్రుల్లో మౌళిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటు-న్నాం. వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఉస్మానియా ఆస్పత్రికి పూర్వ వైభవం తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నాం. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నాం. కులగణన ద్వారా దేశానికే తెలంగాణను ఆదర్శంగా నిలిపాం. తెలంగాణ బాటలోనే కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణన చేపట్టేందుకు సిద్ధమైంది అని అన్నారు. సంక్షేమ పథకాలను పటిష్టంగా అమలు చేసి పేదలకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఇండ్లు లేని నిరుపేదల కోసం ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఆర్థిక సాయం అందిస్తున్నాం. ఈ పథకం ద్వారా నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేస్తున్నాం. నిజమైన లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేస్తున్నాం. మే 20 నాటికి 5,364 ఇందిరమ్మ లబ్ధిదారులకు రూ.53కోట్ల 64లక్షలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమచేశాం. పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణను తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. దావోస్, సింగపూర్, జపాన్ లాంటి దేశాల్లో పర్యటించి ఇప్పటి వరకు రూ.3లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకున్నాం. తెలంగాణ రైజింగ్‌లో ఇదొక తొలి మెట్టు అని వివరించారు. ప్రపంచ దేశాల నగరాలకు ధీటుగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందకు ప్రణాళికలు రూపొంది స్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో మౌళిక సదుపాయాల్లో భాగంగా విమానాశ్రయాల సంఖ్యను పెంచుకునేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే వరంగల్ మామునూరు విమానాశ్రయం పునరుద్ధరణకు అన్ని అనుమతులు సాధించాం. హైదరాబాద్ నగర అభివృద్ధి లక్ష్యంగా దాదాపు రూ. 18వేల కోట్లతో రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాం. రీజనల్ రింగ్ రోడ్ నుంచి ఔటర్ రింగ్ రోడ్డు వరకు రేడియల్ రోడ్లు నిర్మించ బోతున్నామని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖను మరింత పటిష్టపరిచాం. డ్రగ్స్‌పై ఉక్కు పాదం మోపేందుకు చర్యలు తీసుకున్నాం. ఇండియా జస్టిస్ రిపోర్ట్-2025 ప్రకారం దేశంలోనే తెలంగాణ పోలీస్ నెంబర్‌వన్‌గా నిలిచింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాం. ఈ కార్యక్రమం ద్వారా హైదరాబాద్‌ను అంతర్జాతీయ వేదికగా మార్చాం. ప్రపంచవ్యాప్తంగా 100కు పైగా దేశాల నుంచి దాదాపు 450 మంది ప్రతినిధులు ఈ సమ్మిట్‌లో పాల్గొన్నారు. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అందించిన అలీన విధాన స్ఫూర్తితో ప్రపంచం ఎదుర్కొంటు-న్న అనేక సమస్యలపై సమ్మిట్‌లో చర్చించాం. భారత్ సమ్మిట్ వేదికగా తెలంగాణ రైజింగ్‌ను ప్రపంచం దృష్టికి తీసుకెళ్లాం. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రపంచ సుందరి పోటీలకు ఆతిథ్యం కల్పించాం. తెలంగాణ జరూర్ ఆనా అంటూ వందకు పైగా దేశాల నుంచి 72వ మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చారు. వారంతా తెలంగాణ చారిత్రక కట్టడాలను, టూరిస్ట్ ప్రదేశాలను సందర్శించి తెలంగాణ చారిత్రక వైభవాన్ని ప్రపంచ నలుదిశలా చాటారు. 2047 నాటికి భారతదేశం వందేళ్ల స్వాతంత్ర్య వేడుకలకు సిద్ధమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, నగరపోలీస్ కమిషనర్ సివి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## ఆవిర్భావ దినోత్సవానికి కీలక నేతల డుమ్మా..!

### ఫాంహౌస్‌లో కేసీఆర్.. డల్లాస్‌లో కేటీఆర్

### నివాసంలోనే ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్, జూన్2:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో తామే చాంపియన్స్ అని చెప్పుకుంటున్న బీఆర్‌ఎస్ కీలక నేతలు సోమవారం పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఆవిర్భావ వేడుకులకు గైర్హాజరయ్యారు. సీఎం కేసీఆర్ ఎప్పటిలాగే ఎర్రవల్లి ఫాంహౌస్ కే పరమితమయ్యారు. చావునోట్లో తలపెట్టి తెలంగాణ సాధించినట్టు పదే పదే చెబుతున్న ఆయన ఈ సారి పార్టీ కార్యాలయంలో జరిగిన ఉత్సవాల్లో పాల్గొనలేదు. అధికారం కోల్పోయిన తర్వాత ఫాంహౌస్ కు పరిమితమయ్యారు. కేసీఆర్ కేవలం మూడు సార్లు మాత్రమే అసెంబ్లీకి వెళ్లారు. గతేడాది తెలంగాణ భవన్ లో జరిగిన వేడుకలకు వచ్చిన కేసీఆర్ ఈ సారి మాత్రం రాలేదు. కవిత లేఖ పరిణామాల నేపథ్యంలో కేసీఆర్ తెలంగాణ భవన్ కు వస్తారని, జెండాను ఆవిష్కరించి కీలక అంశాలను ప్రస్తావిస్తారని భావించారు. కానీ, అలాంటిదేమి జరుగలేదు. ఇక కేటీఆర్ డల్లాస్ లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ సభలో పాల్గొన్నారు. తమకు తెలంగాణపై ప్రేమ తగ్గదంటూ చెప్పుకొచ్చారు. అటు కవిత కూడా బీఆర్‌ఎస్ కార్యాలయంలో జరిగిన ఉత్సవాలకు రాలేదు. ఆమె తన నివాసంలోనే ఉన్నట్టు తెలిసింది. జెండా ఆవిష్కరించిన చారి తెలంగాణ భవన్‌లో జరిగిన ఆవిర్భావ ఉత్సవాల్లో పార్టీ సెక్రటరీ జనరల్, మండలిలో బీఆర్‌ఎస్ పక్ష నేత సిరికొండ మధుసూదనా చారి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి హరీశ్ రావు హాజరయ్యారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు

### ప్రధాని, రాష్ట్రపతి, అమిత్‌షా, చంద్రబాబు తదితరుల విషెష్

**న్యూఢిల్లీ, జూన్ 2:** రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆర్థికంగా, సాంకేతికంగా అభివృద్ధి సాధిస్తోంది. ఈ రాష్ట్రం శక్తిమంతమైన పర్యావరణ వ్యవస్థ కలిగి ఉంది. తెలంగాణ ప్రజలు పురోగతిలో మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నానని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ.. రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ పురోగతికి లెక్కలేనంత కృషి చేసేలా తెలంగాణ ప్రసిద్ధి చెందింది. గత దశాబ్ద కాలంలో రాష్ట్ర అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టింది. తెలంగాణ ప్రజల మెరుగైన జీవన సౌలభ్యానికి కేంద్రం కృషి చేస్తోందని ప్రధాని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు. రాష్ట్ర అభివృద్ధిలో కొత్త శిఖరాలను చేరుకోవాలని కోరుకుంటున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. గొప్ప సంస్కృతి, కష్టపడి పనిచేసే ప్రజలతో తెలంగాణ ప్రకాశిస్తోందని షా అన్నారు. తెలుగు రాష్ట్రాలు వేరైనా.. తెలుగు ప్రజలు, తెలుగు జాతి ఒక్కటే. తెలుగువారు ఎక్కడున్నా సమున్నతంగా ఎదగాలన్నదే నా ఆలోచన, ఆకాంక్ష. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్న తెలంగాణ ప్రజలకు ఏపీ సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎల్లుండి రాలేను..11న వస్తా..

### కాళేశ్వరం కమిషన్‌కు కేసీఆర్ వివరణ

**హైదరాబాద్, జూన్ 2 :** బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కీలక నిర్ణయం తీసుకున్నారు. కాళేశ్వరం కమిషన్ ఎదురుగా విచారణకు ఈ నెల 5వ తేదీన హాజరు కావడం లేదని స్పష్టం చేశారు. ఈ నెల 11వ తేదీన హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. అయితే, విచారణకు మరింత సమయం కావాలని కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ను ఆయన కోరినట్లు తెలుస్తుంది. ఇప్పటికే, ఈ విషయాన్ని కాళేశ్వరం కమిషన్ కు సమాచారం అందజేశారు. గులాబీ బాస్ కోరిక ప్రకారం ఈ నెల 11వ తేదీన విచారణకు వచ్చేందుకు కాళేశ్వరం కమిషన్ అంగీకరించింది. అయితే, మరోవైపు, ఇవాళ తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టు మీద చేపట్టిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ కూడా వాయిదా వేశారు. ఈ నెల 9వ తేదీన కమిషన్ ముందు హాజరు కానున్నారు.. అలాగే, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కూడా కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ పీసీ ఘోష్ ముందు విచారణకు వెళ్లనున్నారు. ఇక, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుపై విచారణ కమిషన్ వేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటైన కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపుగా తుది దశకు చేరుకుంది. కాగా, ప్రాజెక్టు నిర్మాణం జరిగినప్పుడు సీఎంగా ఉన్న కేసీఆర్, ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేసిన హరీష్ రావు, ఆర్థిక శాఖ మంత్రిగా పని చేసిన ఈటెల రాజేందర్ కమిషన్ ముందు హాజరు కావాలని నోటీసులను ఇప్పటికే అందజేసింది. ఈనెల 5వ తేదీన విచారణకు రావాలని కాళేశ్వరం కమిషన్ ఆయనకు నోటీసులు ఇచ్చింది. ఈ విచారణకు మరింత సమయం కావాలని కమిషన్ ఛైర్మన్‌ను కేసీఆర్ కోరినట్లు- సమాచారం. కాళేశ్వరం కమిషన్ ముందు హాజరుకావడంపై ఆయన సుదీర్ఘ ఆలోచనలు చేస్తున్నట్లు- తెలుస్తోంది. హరీష్‌రావు హాజరు తర్వాత పరిణామాలను బేరీజు వేసుకుని ఈనెల 11న విచారణకు వెళ్లాలా, వద్దా? అనే విషయంపై కేసీఆర్ నిర్ణయం తీసుకోనున్నారు.



## ఉద్యమ వీరులకు కోటి పురస్కారం

**హైదరాబాద్, జూన్ 2 :** తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన తొమ్మిది మందికి రూ.కోటి నగదును సీఎం రేవంత్‌రెడ్డి అందజేశారు. ఉద్యమ సమయంలో ప్రజల గుండెల్లో నిలిచిన కవులు, కళాకారులు సాహితీవేత్తలకు నగదు పురస్కారం అందిస్తామని తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సమయంలో సీఎం ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఎక్కా యాదగిరిరావు, అందెశ్రీ, సుద్దాల అశోక్‌తేజ, జయరాజు, పాశం యాదగిరికి నగదు పురస్కారాన్ని అందించారు. దివంగత గూడ అంజయ్య, గద్దర్, బండి యాదగిరి తరఫున వారి కుటు-ంబసభ్యులు అందుకున్నారు. విదేశీ పర్యటనలో ఉన్న గోరటి వెంకన్న తరఫున ఆయన కుమార్తె పురస్కారాన్ని స్వీకరించారు.

## ఎకోటౌన్ మోడల్‌తో ప్రేరణ పొందాం

- మూసీ పునరుజ్జీవనకు అధికా ప్రాధాన్యం
- కిటాక్యూషు నగరాభివృద్ధిని పరిశీలించా
- జపాన్ ప్రతినిధి బృందంతో సీఎం రేవంత్



**హైదరాబాద్, జూన్ 2:** కితాక్యూషు నగరం ఎకోటౌన్ మోడల్‌తో చాలా ప్రేరణ పొందినట్లు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. జపాన్‌లోని కితాక్యూషు సిటీ మేయర్ కజుహిసా, జపాన్ బృందంతో ఐటీసీ కాకతీయలో సీఎం సమావేశమయ్యారు. తెలంగాణ, కితాక్యూషు పరస్పర సహకార ఒప్పందంపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రపంచ భాగస్వామ్యంతో రాష్ట్ర పురోగతిని ముందుకు తీసుకెళ్తున్నాం. కితాక్యూషు నగర అభివృద్ధి తెలంగాణ రైజింగ్‌కు సరిపోయేలా ఉంది. తెలంగాణ కితాక్యూషు సహకార ఒప్పందం జరగడం సంతోషంగా ఉంది. ప్రస్తుతం మూసీ నది అభివృద్ధి, పునరుజ్జీవన ప్రాజెక్టుపై మా దృష్టి ఉంది. రాష్ట్ర యువతకు నైపుణ్య కల్పించడం మా ప్రాధాన్యత. హైదరాబాద్-కితాక్యూషు మధ్య విమాన కనెక్టివిటీ-కి ప్రయత్నిస్తున్నాం అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జపాన్ కిటాక్యూషు నగర ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర భవిష్యత్తు కోసం కొత్త అంతర్జాతీయ భాగస్వామ్యాలు ఎలా నిర్మించబడుతున్నాయో వివరించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు, రాష్ట్ర పురోగతిని వేగవంతం చేయడం కోసం, కొత్త ప్రపంచ భాగస్వామ్యాలను ఏర్పాటు- చేయడమే మా లక్ష్యం అని సీఎం పేర్కొన్నారు. ఎప్రిల్‌లో జపాన్‌ను సందర్శించిన సమయంలో, కిటాక్యూషు నగర అభివృద్ధిని దగ్గర నుంచి పరిశీలించినట్లు- ఆయన తెలిపారు. ఎకో-టౌన్ మోడల్ నాకు గట్టిగా ప్రేరణనిచ్చింది. ఆ ప్రేరణతో హైదరాబాద్‌లో కూడా అలాంటి మోడల్‌ను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందడుగు వేస్తున్నాం అన్నారు. ఈ దిశగా ఇప్పటికే అనేక జపనీస్ కంపెనీలతో అవగాహన ఒప్పందాలపై తెలంగాణ ప్రభుత్వం సంతకాలు చేసింది. ఈ ఒప్పందాలు సమ్మిళిత ఆర్థిక వ్యవస్థ, సున్నా ఉద్గారాల లక్ష్యం, పట్టణ ఆవిష్కరణలలో భాగస్వామ్యానికి పునాది కానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కిటాక్యూషు-తెలంగాణ సహకార ఒప్పందంపై ఈ రోజు సంతకం చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. రాష్ట్రం ప్రస్తుతం మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుపై కేంద్రీకృత దృష్టితో పనిచేస్తోందని చెప్పారు. అలాగే, తెలంగాణ యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. మా విద్యార్థులు జపనీస్ భాష నేర్చుకోవాలనే ఆసక్తి చూపుతున్నారు. జపాన్‌లో అవకాశాలను అన్వేషించాలనుకుంటున్నారు. మీ సహకారంతో వారికి జపనీస్ నేర్పించే అవకాశాలపై పని చేస్తాం అన్నారు. ఇక హైదరాబాద్, కిటాక్యూషు మధ్య ప్రత్యక్ష విమాన కనెక్టివిటీ- ఏర్పాటుకు కూడా ప్రభుత్వం కృషి చేస్తోందని సీఎం వెల్లడించారు. మీ నగరం చూపిన నాయకత్వం అభినందనీయం. కిటాక్యూషు అభివృద్ధి నమూనా, తెలంగాణ రైజింగ్‌కు సరిపోయేలా ఉంది. మన స్నేహం సుదీర్ఘంగా, అద్భుతంగా ఉండాలని కోరుకుంటున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### గన్‌పార్క్ వద్ద సీఎం రేవంత్ నివాళి

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గన్‌పార్క్‌లో అమరవీరుల స్థూపం దగ్గర ముఖ్యమంత్రి నివాళులు అర్పించారు. అవతరణదినోత్సవానికి వెళ్లే ముందు ఆయన నేరుగా గన్‌పార్క్ వెళ్లి స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్, సిపిఐ నేత నారాయణ తదితరులు పాల్గొన్నారు. పరేడ్ గ్రౌండ్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జపాన్‌లోని కితాక్యూషూ సిటీ మేయర్ కజుహిసా టకేచీ, ఉన్నతాధికారులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన 19 మంది పోలీసు అధికారులకు మెడల్ ఫర్ గ్యాలెంట్రీ-, 11 మందికి మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ అవార్డులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించారు. బహు భాషా సాహితీ వేత్త నలిమెల భాస్కర్ కు కాళోజీ పురస్కారం అందించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
3 జూన్ 2025


# రుజువు చేస్తే రాజీనామా చేస్తా

- మహిళలకు 21 వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఎక్కడ ఇచ్చారు
- అభివృద్ధిలో కేసీఆర్.. అబద్ధాల్లో రేవంత్ అగ్రగామి
- ఒంటరిగానే బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది
- తెలంగాణ భవన్ అవతరణోత్సవాల్లో హరీష్‌రావు సవాల్



**హైదరాబాద్, జూన్ 2:** అభివృద్ధిలో కేసీఆర్.. అబద్ధాల్లో సీఎం రేవంత్‌రెడ్డి అగ్రగామి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. మహిళలకు రూ.21కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు– సీఎం చెప్పారని.. దాన్ని నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో హరీశ్‌రావు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు సవాలు విసిరారు. రూ.21 వేల కోట్ల వడ్డీలేని రుణాలను మహిళలకు ఇచ్చినట్లు ఆధారం చూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఛాలెంజ్ చేశారు. అలాగే బీఆర్ఎస్ ఏ పార్టీతో పొత్తు పెట్టుకోబోదని.. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీచేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే వంద సీట్లతో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదన చారి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో జాతీయ జెండాతో పాటు– బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. అమ–రవీరులకు, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి గారికి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. సుప్రీంకోర్టుకు వెళ్లి బనకచర్ల ప్రాజెక్ట్‌ను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. బీజేపీ ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే గోదావరి నదిపై బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తే రెడ్ బుక్‌లో పేర్లు రాసుకుంటామని హరీశ్‌రావు తెలిపారు. రాబోయేది తమ ప్రభుత్వమేనని.. జాగ్రత్తగా ఉండాలని పోలీసులు, ఇతర ఉన్నతాధికారులను హెచ్చరించారు. రాష్ట్రంలో 12 వేల కోట్ల ప్రాజెక్టులను కేవలం నలుగురు బడా కాంట్రాక్టర్లకే కట్టబెట్టారని విమర్శించారు. రేవంత్ రెడ్డికి సన్నిహితంగా ఉండే ఒక ఎంపీ, ఒక కార్పొరేషన్ చైర్మన్ మిస్ వరల్డ్ ఇంగ్లండ్ కంటెస్టెంట్ మిల్లీ మ్యాగీతో అసభ్యకరంగా ప్రవర్తించారనే వార్తలు వస్తున్నాయని తెలిపారు. దీనిపై వెంటనే సీసీ టీవీ ఫుటేజీ రిలీజ్ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టినందుకు పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్షలు నిర్వహిస్తున్నా వా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఒక్క ప్రాజెక్టు కట్టారా? ఒక్క చెరువు తవ్వారా అని ప్రశ్నించారు. రైతుబంధు, రైతుబీమా ఎగ్గొట్టారు.. రుణమాఫీ కొంతే చేశారని విమర్శించారు. భాజపాలో భారాస కలుస్తుందని కొందరు మాట్లాడుతున్నారు. భారాస ఎవరితోనూ పొత్తు పెట్టుకోదు.. ఒంటరిగానే అధికారంలోకి వస్తుంది. కేసీఆర్ మొన్ననే కుండబద్ధలు కొట్టి చెప్పారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా భారాసకు 100 సీట్లు ఖాయం. గోదావరి–బనకచర్లపై భాజపా నేతలు ఎందుకు మాట్లాడట్లేదు? అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్లి గోదావరి–బనకచర్లను అడ్డుకుంటాం. అతి చేస్తున్న అధికారుల పేర్లు రెడ్‌బుక్‌లో రాసుకుని గుణపాఠం చెప్తాం. అందాల పోటీలు నిర్వహించడం చేతగాక రాష్ట్రం పరువు తీశారు. మిస్ ఇంగ్లండ్ చేసిన ఆరోపణలపై సీసీ ఫుటేజీ బయటపెట్టాలని హరీశ్‌రావు అన్నారు.



## రాజ్‌భవన్‌లో ఎట్ హోమ్

### హాజరైన ప్రపంచ సుందరి సుచాత

**హైదరాబాద్, జూన్ 2:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తేనీటి విందు ఏర్పాటు చేశారు. ఎట్‌హోమ్‌లో పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ విందుకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, సీఎస్, డీజీపీ, పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, నిర్మాత దిల్‌రాజు దంపతులు హాజరయ్యారు. వీరితోపాటు– తాజాగా మిస్‌వరల్డ్‌గా ఎంపికైన థాయ్‌లాండ్ సుందరి ఓపల్ సుచాత, మొదటి రన్నరప్ హాసెట్ డెరెజే(ఇథియోపియా), రెండో రన్నరప్ మయా క్లైరాడా(పోలాండ్), మూడో రన్నరప్ ఆరేలి జోచిమ్(మార్టినిక్) కూడా గవర్నర్ తేనీటి విందులో పాల్గొన్నారు. రాజ్‌భవన్‌ను సందర్శించి.. గవర్నర్‌ను కలిశారు. మిస్ వరల్డ్ కిరీటం గెలిచిన సుచాతను గవర్నర్ సన్మానించారు. ఈ సందర్భంగా ప్రపంచ సుందరీమణులతో గవర్నర్ ముచ్చటించారు.. తెలంగాణ ప్రాంతాలు వికసిత్ భారత్‌ను సూచిస్తాయి. మీరు వెళ్లాక తెలంగాణ గురించి చెప్పడానికి చాలా విషయాలుంటాయని అన్నారు. తెలంగాణ ఆతిథ్యంపై మిస్‌వరల్డ్ సుచాత స్పందిస్తూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు బాగున్నాయన్నారు. తెలంగాణ ఎప్పటికీ తన మనసులో నిలిచిపోతుందని చెప్పారు.





## దమ్ముంటే సస్పెండ్ చేయండి

### బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ సవాల్

**హైదరాబాద్, జూన్ 2:** గోషా మహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. నోటీసులు కాదు.. దమ్ముంటే సస్పెండ్ చేయండంటూ పార్టీ అధిష్టానానికి ఆయన సవాల్ విసిరారు. పార్టీ అధిష్టానం నోటీసులు జారీ చేస్తుందంటూ వార్తలు వస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే రాజాసింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. పార్టీ హద్దులను అతిక్రమించడంతో ఎమ్మెల్యే రాజాసింగ్‌పై చర్యలు తీసుకునేందుకు అటు–జాతీయ, ఇటు రాష్ట్ర పార్టీ నాయకత్వం సిద్ధమైంది. గత కొద్ది రోజులుగా పార్టీపై ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర అసంతృప్తిని వినిపిస్తున్నారు. దీంతో ఆయనపై క్రమశిక్షణ చర్యలు తీసుకోనేందుకు జాతీయ నాయకత్వం సిద్ధమైంది. అందులోభాగంగా రాష్ట్ర నాయకత్వానికి కీలక సూచనలు చేసింది. దాంతో రాష్ట్ర క్రమశిక్షణ సంఘం నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమైనట్లు– తెలుస్తోంది. ఇదే విషయం అటు మీడియాలో ఇటు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ క్రమంలో ఎమ్మెల్యే రాజా సింగ్ సోమవారం కాస్తా ఘాటుగానే ప్రతిస్పందించారు. తనకు నోటీసులు ఇవ్వడమేంటి.. దమ్ముంటే పార్టీ నుంచి సస్పెండ్ చేయడంటూ పార్టీ అధిష్టానానికి సూటిగా సవాల్ విసిరారు. రాష్ట్రంలోని పలువురు సీనియర్లపై ఎమ్మెల్యే రాజాసింగ్ వరుసగా కీలక వ్యాఖ్యలు చేస్తున్నారు. దీంతో ఈ విషయాన్ని కేంద్ర నాయకత్వం దృష్టికి రాష్ట్ర నాయకత్వం తీసుకు వెళ్లింది. దీంతో కేంద్ర నాయకత్వం రాజాసింగ్‌పై దృష్టి సారించింది. అందులోభాగంగా అతడికి నోటీసులు ఇవ్వాలని నిర్ణయించినట్లు– సమాచారం.

## హరీష్ రావును కలవాల్సిన అవసరం ఏముంది

### అవినీతి కేసులపై విచారణలు ఏమయ్యాయి

### కాంగ్రెస్ తీరు వల్లనే ఎందరో విద్యార్థుల బలిదానం

### ఎంపి ఈటెల రాజేందర్ విమర్శలు



**హైదరాబాద్, జూన్ 2:** బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావును, తాను ఎందుకు కలుస్తామని బీజేపీ ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. ఆయనను కలవాల్సిన అవసరం తనకు లేదన్నారు. మూడు తరాల ఉద్యమంలో అసువులు బాసిన అమరులకు ఈటెల నివాళులర్పించారు. ఫోన్ ట్యాపింగ్ విచారణ ఎక్కడికి పోయిందని, ఒక్క అవినీతి, అక్రమాలపైనైనా చర్యలు తీసుకున్నారా అని ప్రశ్నించారు. ఎపి అద్భుతంగా అభివృద్ధి చెందుతుంటే.. తెలంగాణ వెలవెలబోతుందని ఎద్దేవా చేశారు. సిఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ప్రధానిని పెద్దన్నఅంటారని, గల్లీకీ వచ్చి విమర్శిస్తారని అన్నారు. తెలంగాణ ప్రజల ఆశలను బిఆర్ఎస్, కాంగ్రెస్ కల్లలు చేసిందని దుయ్యబట్టారు. తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని, అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని గట్టె–క్కించడం తథ్యం అని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని కాంగ్రెస్ పార్టీ అణచివేసిందని.. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిందని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మూడు తరాల ఉద్యమంలో అసువులు బాసిన విద్యార్థులకు నివాళులర్పిస్తున్నట్లు– తెలిపారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో అన్ని పార్టీలూ ఏకమై సంఘటితంగా పోరాటం చేశాయి. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు బీజేపీ అన్ని విధాలుగా సహకరించింది. కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్లలో నిరంకుశ పాలన చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా అమరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు. భారాస పేరు చెప్పి కాంగ్రెస్ తప్పించుకుంది. తెలంగాణ కంటే ఏపీ జీడీపీ, ఆదాయం తక్కువ. ఏపీ అద్భుతంగా అభివృద్ధి చెందుతుంటే తెలంగాణ వెలవెలబోతోంది. సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీకి వెళ్లి ప్రధానిని పెద్దన్న అంటారు.. గల్లీకి వచ్చి విమర్శిస్తారు. తెలంగాణ ప్రజల ఆశలను భారాస, కాంగ్రెస్ కల్లలు చేశాయి. ఇక్కడ బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం.. అన్నారు. భారాస నేత హరీశ్‌రావు, నేను ఎందుకు కలుస్తాం? ఫోన్ ట్యాపింగ్ కేసు ఏమైంది? భారాస హయాంలోని ఒక్క అవినీతి, అక్రమాలపైనైనా చర్యలు తీసుకున్నారా అని ఈటల ప్రశ్నించారు.

## ఎందరో బలిదానాల ఫలం తెలంగాణ రాష్ట్రం

### పార్టీ కార్యాలయంలో కిషన్ రెడ్డి జెండా ఆవిష్కరణ



**హైదరాబాద్, జూన్ 2 :** ఎంతో మంది ఆత్మబలిదానాలతో తెలంగాణ వచ్చిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలోనూ, ఏడాదిన్న కాంగ్రెస్ పాలనలోనూ తెలంగాణ ఆకాంక్షలు నెరవేరడం లేదన్నారు. తెలంగాణ అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని అన్నారు. రాష్ట్ర బిజెపి కార్యాలయంలో జరిగిన తెలంగాణ అవతరణ దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం అహింసా పద్ధతిలో సాగింది. ఉద్యమంలో భాజపా కీలక పాత్ర పోషించింది. తెలంగాణకు అనుకూలమని అందరికంటే ముందు నిర్ణయం తీసుకున్న పార్టీ బిజెపిదని అన్నారు. తెలంగాణ వచ్చాక నీళ్ల పేరుతో నిధుల దోపిడీ జరిగింది. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని యువత భావించింది. కేసీఆర్ కుటుంబానికి ఉద్యోగాలు వచ్చాయి కానీ.. యువతకు రాలేదు. ఏ ఆకాంక్షల కోసం ప్రజలు పోరాడారో గత పదేళ్లలో అవి నెరవేరలేదు. మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణ ఇవాళ రూ.10 లక్షల కోట్ల అప్పుల్లోకి వెళ్లిందని కిషన్‌రెడ్డి అన్నారు.

## పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై చర్చిద్దామా

### హరీష్ రావుకు టీపీసీసీ చీఫ్ సవాల్

**హైదరాబాద్, జూన్ 2:** బిఆర్ఎస్ పదేళ్ల పాలనపై చర్చకు రావాలని మాజీ మంత్రి హరీష్ రావును టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. సోమవారం గాంధీభవన్‌లో మాట్లాడిన ఆయన, బీఆర్ఎస్ పాలనపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించలేదు అనే మాట నిజమా అని ప్రశ్నించారు. హరీష్ రావు, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ భేటీ అయ్యారని సంచలన వ్యాఖ్యలు చేస్తూ, ఈ సమావేశంపై మా వద్ద స్పష్టమైన సమాచారం ఉందని పేర్కొన్నారు. బీఆర్ఎస్, బీజేపీ మధ్య పొత్తు ఉందన్న అభియోగాలపై స్పష్టత కోరుతూ, ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలకు ముందు హరీష్ రావు సమాధానం చెప్పాలన్నారు.

## గో సంరక్షకులపై దాడులు దారుణం

- పోలీసులు దాడులు చేసిన వారికే వత్తాసు తగదు
- దాడికి గురైన రాజారంను పరామర్శించిన ఎంపీ రఘునందన్



**సిద్దిపేట, జూన్ 2:** హిందువుల మనోభావాలను గౌరవించాల్సిన ముస్లింలు గోవధ చేస్తున్నారని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. సిద్దిపేట ప్రభుత్వాస్పత్రిలో ఓ వర్గం చేతిలో గాయపడి చికిత్స పొందుతున్న బజరంగ్‌దళ్ నాయకులు రాజారాంను ఎంపీ రఘునందన్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి బక్రీద్ పండుగ వచ్చినప్పుడు దాడులు, గోవధ చేయడం ఆనవాయితీగా మారిందని చెప్పారు. ఈ దేశంలో మెజార్టీ ప్రజలు గౌరవిస్తున్న గోమాత విషయంలో వారు మానవత్వంతో ప్రవర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎంతసేపు మర్యాదగా ఉన్నప్పటికీ కావాలని కొంతమంది వ్యక్తులు కవ్వింపు చర్యలకు పాల్పడటం సరికాదని చెప్పుకొచ్చారు. గతంలో దుబ్బాక ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కూడా ఇలాంటి సంఘటన జరిగిందని గుర్తుచేశారు. చట్టం ప్రకారం పోలీసులు వారి పని చేయాలని, ఒక వర్గానికి వత్తాసు పలకడం ఏంటని ప్రశ్నించారు. పోలీసులు సరిగా విధులు నిర్వహించక పోవడంతోనే హిందూ సంఘాల నాయకులు గోవులను రక్షిస్తున్నారని తెలిపారు. హిందువులను చైతన్య పరుస్తున్న రాజారాంపై భౌతిక దాడి చేసేందుకు కొంతమంది ప్రయత్నించారని మండిపడ్డారు. వారే ముందుగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం ఏమిటని... దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం రాజారాంకు భద్రత కల్పించాలని ఎంపీ రఘునందన్ రావు కోరారు. గత ఏడాది మెదక్‌లో బక్రీద్ పండుగకు 25 మంది హిందువులను రిమాండ్ చేసిన సంఘటనను ఎంపీ రఘునందన్ రావు గుర్తు చేశారు. ఉద్దేశపూర్వకంగా కొంతమంది వ్యక్తుల మీద భౌతిక దాడులు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## సంపాదకీయం



# విద్యారంగ పటిష్టత..
# నీటిమీద రాతలు!

ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం కారణంగా విద్యారంగం కుదేలవుతోంది. దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది. విద్యలో తెలుగు రాష్ట్రాలు వెనకబడి పోవడానికి సరైన దృక్పథం, చిత్తశుద్ధి లేకపోవడంగా చూడాలి. ప్రభుత్వ విద్యారంగం పటిష్టత పేరుతో ఏళ్లుగా కబుర్లు చెప్పి కాలయాపన చేస్తున్నారు. అలాగే ఉపాధ్యాయుల కొరత, పదోన్నతులు వంటి సమ-స్యలు తీర్చాల్సిందే. ఈ దశలో విద్యారంగం పటిష్టత కోసం గతంలో చేసిన హామీలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కెజి టూ పిజి అన్న ప్రతిపాదన కోల్డ్ స్టోరేజీకి వెళ్లింది. స్కూళ్లకు సరైన వసతులు ఉండవు. టీచర్ల సంగతి సరేసరి. ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయులు లేక అనేక స్కూళ్లు మూతపడి వున్నాయి. ఇకపోతే జూన్ మాసం వచ్చిందంటే తల్లిదండ్రులు గుండోల్లో దడ పట్టుకుంటుంది. ఫీజులు, పుస్తకాలు, షూస్ ఇలా ఖర్చులు తడిసిమోపెడు అవుతుంటాయి. నోట్ల కట్టలను కట్టగట్టి పిల్లలను పాఠశాలలకు పంపాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. మరో వారం రోజుల్లో పాఠశాలలు పున:ప్రారంభం అవుతాయి. ఇప్పటికే ప్రయివేటు పాఠశాలలు తెరుస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లను చేసేస్తున్నారు. పుస్తకాలు వచ్చాయని, వెంటనే తీసుకోవాలంటూ తల్లిదండ్రులకు ఫోన్లమీద ఫోన్లు చేస్తున్నారు. ముందస్తు ఫీజులు, పుస్తకాలు కొనుగోలు చేయాలంటూ ఒత్తిడి తెస్తున్నారు. కొత్త ఏడాది పిల్లల్ని పాఠశాలలకు పంపాలంటే ఇద్దరు విద్యార్థులు ఉన్న కుటుంబంలో ప్రయివేటు పాఠశాల అయితే రూ.50వేలు, కార్పొరేట్ పాఠశాల అయతే రూ.లక్షకు పైగా ఖర్చు చేయాల్సి ఉంది. ఫీజుల మోతతో తల్లిదండ్రులపై మోయలేని భారం పడుతోంది. హైదరాబాద్ లాంటి నగరంలో పిల్లవాడికి కనీసం 2 నుంచి 3 లక్షల వరకు ఖర్చు అవుతోంది. యూనిఫామ్, పుస్తకాలు, తదితరాలు మళ్లీ అదనమని గుర్తించాలి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. వారికి కరెంట్ అంటే ఏమిటో తెలియదు. విద్య,వైద్యం వారి దరికి చేరడం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలకు స్జబెక్టు టీచర్లు లేరు. రాష్ట్రం లోని కొన్ని వేల స్కూళ్లు 5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. ఇకపోతే ఎపిలో ఇంగ్లీషు మాధ్యమంతో ముందుకు పోదామని గత ప్రభుత్వం ప్రయత్నించి విఫలమయ్యింది. తెలుగు మీడియం ఎందుకు వద్దని అడిగితే పేదలకు ఇంగ్లీషు వద్దా అన్న చర్చ సాగింది. అదీలేదు...ఇదీ లేదన్నట్లుగా రెంటికి చెడ్డ రేవడిలా విద్యారంగం తయారయ్యింది. ముఖ్యంగా ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీపై నియంత్రణ లేకుండా పోయింది. ప్రభుత్వ స్కూళ్లు బలపడితే ప్రైవేట్ దోపిడీ తగ్గుతుందన్న కనీస జ్ఞానం లేకుండా పాలకులు ఉన్నారు. నాయకుల పిల్లలు ఇంగ్లీషులో చదువుకుంటుంటే పేదల పిల్లలు చదువు కోకూడదా? అన్న మౌళిక ప్రశ్నలు వచ్చాయి. డబ్బున్న వాళ్ళు లక్షల రూపాయలు పోసి ఇంగ్లీషులో చదువుకోగా, పేదలకు ప్రభుత్వం ఉచితంగా ఇంగ్లీషు చదువు చెప్పడం తప్పా? అన్న వారు ఏ పనీ చేయకుండానే పోయారు. నిజానికి ఇంగ్లీషు మాధ్యమం పెట్టడాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదు. తెలుగు మాధ్యమాన్ని రద్దు చేయొద్దనే అడుగుతున్నారు. అయితే ఇంగ్లీష్ మీడియం ప్రకటించడానికి ముందు ఆ మేరకు స్కూళ్లను, తయారు చేసి టీచర్లను నియమించాల్సి ఉంది. ప్రకటనలు బాగున్నా ఆచరణలో పక్కా ప్రణాళిక ఉండాలి. మాధ్యమం గొడవ పక్కన పెట్టి పిల్లలందరికి విద్యను చేరువ చేసే కార్యక్రమం జరగాలి. ఏ ఒక్క పిల్లవాడు బడిబయట ఉండకుండా చూడాలి. అప్పుడు తెలుగా, ఇంగ్లీషా అన్న తర్కం చేయవచ్చు. మాతృభాష ద్వారానే జాతి సంస్కృతి, సాంప్రదాయాలు నిలబడతాయని అందరి అభిప్రాయం. నిపుణులు మాతృభాషా బోధనే మేలంటున్నారు. ఇంగ్లీష్ నేర్పడం వేరు. బోధన వేరని అభిప్రాయంగా ఉంది. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, వికాసానికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత పరిశోధనలు పరిగణలోకి తీసుకోవాలి. భాషా శాస్త్రవేత్తలు, సంఘాలు, రాజకీయ పార్టీలతో సంప్రదించాలి, చర్చించాలి. అతి చిన్న దేశాలు మొదలు అతి పెద్ద జనాభాగల చైనా వరకు అన్ని దేశాలూ వారి మాతృభాష లోనే ప్రాథమిక విద్య బోధిస్తున్నాయి. కొన్ని దేశాలు పి.జి వరకు మాతృభాషనే వాడుకుంటున్నాయి. జపాన్, జర్మనీ, ఫ్రాన్స్‌తో సహా అత్యంత అభివృద్ధి చెందిన దేశాలు మాతృభాష మాధ్యమంలోనే నడు-స్తున్నాయి. చిన్న దేశమైన క్యూబా మాతృభాష లోనే వైద్యంలో అద్భుతాలు సాధించింది. మన దేశంలో అన్ని రాష్ట్రాలు వారి భాషా మాధ్యమంలో విద్యను కొనసాగిస్తు న్నాయి. విద్యలో దేశంలోనే కేరళ ముందున్నది. అది కూడా మాతృభాష లోనే ప్రాథమిక విద్యను అందిస్తున్నది. కేరళ ప్రజలే ఎక్కువగా విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. ఇంగ్లీషు నేర్చు కోవడంలో తప్పులేదు. మాతృభాషలో బోధన చేస్తూనే ఇంగ్లీష్,హిందీభాషలు నేర్పితే సరిపోతుంది. తెలుగే అర్థం కాక వారి తెగల భాషలో వాలంటీర్లు అనువాదం చేస్తే తప్ప గిరిజన పిల్లలు స్కూలుకు రాని పరిస్థితి వుంది. ఇక ఇంగ్లీషు రుద్దితే బడి మానేస్తారు తప్ప అద్భుతంగా రాణించలేరు. ఇంట్లో తెలుగు, ఊరిలో తెలుగు, సమాజమంతా తెలుగు వినిపిస్తోంది. పుట్టిన దగ్గర నుండి తెలుగు వింటూ, మాట్లాడు తుంటారు. కనుక తెలుగులో క్లిష్టమైన విషయాన్ని కూడా అర్థం చేసుకోడానికి అవకాశం వుంది. ఇంగ్లీషు భాషలో అర్థం చేసుకోవడం కష్టం. ఇంగ్లీషు తెలియని ఇళ్ళు, సమాజం నుండి వివరణ అడిగి తెలుసుకునే అవకాశం తక్కువ. అందువలన ప్రాథమిక విద్యా స్థాయిలో... ఆంగ్ల మాధ్యమం లో విషయ పరిజ్ఞానం, జ్ఞాన సంపాదన కష్టం. పైగా పేదలు తమ పిల్లలకు డబ్బు పెట్టి ట్యూషన్‌కు పంపించలేరు. టీచర్లను పెట్టి చదివించుకోలేరు. అన్ని విధాలా పేదల పిల్లలు ఇంగ్లీషు మాధ్యమంలో నష్టపోవడం ఖాయం. డబున్న వాళ్లకు అన్ని అవకాశాలు వుంటాయి గనుక ఏ మాధ్యమ మైనా ఫర్వాలేదు. ముందుగా ప్రతి ఒక్కరికి చదువు అన్నది నినాదంగా..దేశంలో జాతీయోద్యమంగా సాగాలి.

# వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలక పాత్ర

- వేగంగా అభివృద్ధి చెందుతున్నవిమానయాన రంగం
- గ్లోబల్ కంపెనీల పెట్టుబడులకు అద్భుతమైన అవకాశాలు
- అంతర్జాతీయ వైమానిక రవాణా సంఘం సమావేశంలో మోడీ



**న్యూఢిల్లీ,జూన్ 2:** అంతర్జాతీయ వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలక పాత్ర పోషిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత విమానయాన రంగంలో ప్రముఖ గ్లోబల్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరగుతున్న అంతర్జాతీయ వైమానిక రవాణా సంఘం 81వ వార్షిక సాధారణ సమావేశంలో ప్రధానమంత్రి సోమవారంనాడు పాల్గొన్నారు. విమానయాన రంగం, టాలెంట్ ఫర్ టెక్నాలజీ అండ్ ఇన్నొవేటర్స్, ఓపెన్ అండ్ సపోర్టివ్ పాలసీకి ఇండియా మార్కెట్‌లో అవకాశాలు ఉన్నాయని చెప్పారు. విమానయాన రంగంతో పాటు-అంతర్జాతీయ సహకారం, వాతావరణ కట్టుబాట్లు-, సమానమైన వృద్ధి ఎజెండాను ముందుకు తీసుకువెళ్లే వేదికగా ఈ సదస్సు మందుకు సాగాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత విమానయాన రంగంలో ప్రముఖ గ్లోబల్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 42 ఏళ్ల తర్వాత దేశంలో జరుగుతున్న గ్లోబల్ ఎయిర్‌లైన్స్ గ్రూప్ ఐఏటీఏ వార్షిక సాధారణ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 2030 నాటికి నిర్వహణ, మరమ్మతు, ఓవర్‌హాల్ సెగ్మెంట్ పరిమాణాన్ని 4 బిలియన్ డాలర్లకు పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రపంచ వాయు రవాణా పరిశ్రమలో భారత విమానయాన రంగం కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ఈ రంగంలో భారీ పెట్టుబడులకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశీయ పౌర విమానయాన మార్కెట్ భారత్‌దే. భారత్‌ను ప్రపంచం కేవలం విమానయాన మార్కెట్‌గా మాత్రమే కాకుండా వాల్యూ చైన్ లీడర్‌గా చూడాలని కోరుకుంటున్నాం. మా దిశ సరైంది. మా వేగం సరైంది.. అందువల్ల మేం శరవేగంగా ముందుకు దూసుకెళ్లడాన్ని కొనసాగిస్తాం అన్నారు. విమానాశ్రయాల్లో భారత్ పెట్టుబడులు పెడుతోందన్న ప్రధాని.. విమానాశ్రయాల సంఖ్య 74 నుంచి 162కి పెరిగిందన్నారు. ఉడాన్ పథకం విజయవంతం కావడం భారత పౌర విమానయాన రంగంలో ఒక సువర్ణాధ్యాయమని చెప్పారు.

# 2 వేల నోట్లు ఉంటే మార్చుకోవచ్చు

### పోస్టాఫీసులు.. ఆర్బీఐ శాఖల్లో మార్పు

## ఆర్బీఐ కీలక ప్రకటన




**ముంబై, జూన్ 2:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 2000 నోట్ల గురించి కీలక ప్రకటన చేసింది. వీటిని మే 19, 2023న ఉపసంహరించాలని నిర్ణయించినప్పటికీ, రెండేళ్ల తర్వాత కూడా ప్రస్తుతం రూ.6,181 కోట్ల విలువైన నోట్లు ఇంకా ప్రజల వద్ద ఉన్నాయని ఆర్బీఐ డేటా సోమవారం తెలిపింది. ఈ నోట్లు ఇప్పటికీ చెల్లుబాటు అవుతాయని, అంటే వాటిని లావాదేవీల కోసం ఉపయోగించవచ్చని స్పష్టం చేసింది. 2023లో వీటి రద్దు నిర్ణయం ప్రకటించినప్పుడు మొత్తం రూ. 3.56 లక్షల కోట్ల విలువైన రూ. 2000 నోట్లు చలామణిలో ఉన్నాయి. ఆ తర్వాత 2025 మే 31 నాటికి ఈ మొత్తం గణనీయంగా తగ్గి కేవలం రూ. 6,181 కోట్లకు చేరింది. అంటే, 98.26 శాతం నోట్లు మాత్రమే ఇప్పటికీ బ్యాంకింగ్ వ్యవస్థకు తిరిగి చేరాయి. మిగిలిన ఆరు వేల కోట్లు ఇంకా ప్రజల వద్దనే ఉన్నాయి. మిగిలిన రూ. 2000 నోట్లను సాధారణ బ్యాంక్ బ్రాంచ్‌లలో డిపాజిట్ చేయడం లేదా మార్చుకోవడం 2023 అక్టోబర్ 7తో ముగిసింది. దేశంలో గడచిన కొన్ని సంవత్సరాలుగా చలామణిలో ఉన్న రూ.2 వేల నోట్లు- దశలవారీగా మార్కెట్ నుంచి తొలగించబడు తున్నాయి. ఇప్పటికే ఎక్కువ శాతం నోట్లను ప్రజలు బ్యాంకుల ద్వారా తిరిగి ఇచ్చారు. అయితే తాజాగా ఈ పక్రియకు సంబంధించి భారతీయ రిజర్వ్ బ్యాంక్ కీలక ప్రకటన చేసింది. ఆర్బీఐ తెలిపిన వివరాల ప్రకారం, ఇప్పటి వరకు తిరిగి వచ్చిన రూ.2 వేల నోట్ల పరిమాణం 98.26 శాతానికి చేరింది. ఈ నోట్లను మార్చుకోవ డానికి ప్రజలు ఎంపిక చేసిన పోస్టాఫీసులు లేదా ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాలను సంప్రదించవచ్చని ఆర్బీఐ వెల్లడించింది. ఇంకా తమ వద్ద ఈ నోట్లు ఉన్నవారు వీలైనంత త్వరగా వాటిని సరైన మార్గంలో మార్చుకోవాలని సూచించింది. నగదు పరిమితిని నియంత్రించేందుకు, నల్లధనం నిలుపుదల, క్లీన్స్ నోట్ల పాలసీ అమలు వంటి కారణాలతో 2023లో రూ.2 వేల నోట్లు మార్కెట్ నుంచి ఉపసంహరించుకునేందుకు నిర్ణయం తీసుకుంది. అప్పటి నుంచి ఇవి చెలామణిలో ఉండకుండానే క్రమంగా బ్యాంకులు తిరిగి స్వీకరిస్తున్నాయి. ఆర్బీఐ ఈ పక్రియపై స్పష్టతనిచ్చిన సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంకా తమ వద్ద ఉన్న రూ.2 వేల నోట్లను ఆలస్యం చేయకుండా మార్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# బనకచర్ల ప్రాజెక్టుపై ఏపీ దూకుడు

### ప్రాజెక్టుపై మరోసారి కేంద్రానికి పూర్తి ప్రతిపాదనలు

**అమరావతి, జూన్ 2:** 'పోలవరం - బనకచర్ల' ప్రాజెక్టుపై ఏపీ ప్రభుత్వం వేగం పెంచింది. ఓ వైపు తెలంగాన నుంచి విమర్శలువస్తున్న వేళ మరింత చురుకుగా ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో కేంద్రం ముందుకు ఏపీ ప్రభుత్వం ప్రతిపాదనలు తీసుకెళ్లింది. పోలవరం నుంచి బనకచర్లకు నీటి తరలింపు ప్రాజెక్టుపై కేంద్ర ఆర్థిక శాఖకు రాష్ట్ర అధికారులు ప్రాజెక్టు పూర్తి వివరాలు అందించారు. సుమారు రెండు గంటలపాటు సాగిన సమావేశంలో.. ఈ ప్రాజెక్టు వల్ల రైతులకు, ప్రజలకు కలిగే ప్రయోజనాలను కేంద్ర ఆర్థికశాఖ కార్యదర్శికి రాష్ట్ర ఆర్థికశాఖ కార్యదర్శి, నీటిపారుదలశాఖ అధికారులు ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రూ.81 వేల కోట్లతో ఈ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తోంది. గత నెలలో జరిగిన భేటీల్లో ఈ ప్రాజెక్టు ప్రతిపాదనలను ప్రధాని, ఆర్థిక మంత్రికి సీఎం చంద్రబాబు వివరించారు. సీఎం ప్రతిపాదనలపై పూర్తి వివరాలు ఇవ్వాలని గతంలో కేంద్ర ఆర్థిక శాఖ కోరింది. భవిష్యత్‌లో స్వీయ ఆర్థిక ప్రాజెక్టుగా ఉంటుందని ఏపీ అధికారులు వివరించారు. మరోవైపు తెలంగాణ అభ్యంతరాలపైనా ఏపీ సమాధానం ఇచ్చింది.



# విశ్వవేదికపై అగ్రగామిగా

### అవతరణ దినోత్సవంలో శ్రీధర్ బాబు

**కరీంనగర్, జూన్ 2:** విశ్వవేదికపై తెలంగాణను అగ్రగామిగా నిలబెడుతున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కరీంనగర్‌లో జాతీయ జెండాను మంత్రి శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తున్నామని ప్రకటించారు. తెలంగాణకి వేల కోట్ల పెట్టు-బడులు సాధిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ వేదికగా గ్లోబల్ ఈవెంట్స్‌ను నిర్వహించామని తెలిపారు. భూభారతితో రైతుల సమస్యలు పరిష్కరిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నోటీసులతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రాజకీయం చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు మండిపడ్డారు. తెలంగాణలో ఇతర పార్టీలకి మనుగడ లేదని చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్‌ల డ్రామాను ప్రజలు చూస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని కవిత చెప్పిందని గుర్తుచేశారు. తమకు బలమైన నాయకత్వం ఉందని స్పష్టం చేశారు. ఎవరు కుట్రలు చేస్తున్నారో బీఆర్ఎస్, బీజేపీ నేతలు తేల్చుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

# నీట్ పీజీ 2025 పరీక్ష వాయిదా

### త్వరలోనే కొత్త తేదీని ప్రకటిస్తామని వెల్లడి

**న్యూఢిల్లీ, జూన్ 2 :** నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ నీట్ పీజీ 2025 పరీక్షను వాయిదా వేసినట్లు ప్రకటించింది. ఈ పరీక్ష జూన్ 15న జరగాల్సి ఉండగా, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహించాలన్న నిర్ణయం కారణంగా ఈ వాయిదా జరిగింది. కొత్త తేదీలను త్వరలో ప్రకటిస్తామని తెలిపింది. మే 30న సుప్రీం కోర్టు, నీట్ పీజీ 2025 పరీక్షను రెండు షిఫ్ట్‌లలో నిర్వహించడం వల్ల అసమానతలు ఏర్పడతాయని, అందుకే ఒకే షిఫ్ట్‌లో నిర్వహించాలని ఆదేశించింది. ఈ నిర్ణయం పరీక్షలో పారదర్శకత, సమానత్వాన్ని నిర్ధారించడానికి తీసుకోబడింది. అయితే, ఒకే షిఫ్ట్ లో పరీక్ష నిర్వహణకు అవసరమైన అదనపు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడానికి సమయం కావాలని, అందుకే పరీక్ష వాయిదా వేస్తున్నట్లు- తెలిపింది. ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహించడానికి దాదాపు 900 అదనపు పరీక్ష కేంద్రాలు అవసరం. ఈ కేంద్రాలను పారదర్శకంగా ఏర్పాటు- చేయడానికి సమయం కావాలని సుప్రీంకోర్టుకు తెలిపింది. ఈ కారణంగా, జూన్ 15న జరగాల్సిన పరీక్షను వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. నీట్ పీజీ 2025 సిటీ-ఇంటిమేషన్ స్లిప్ జూన్ 2న విడుదల కావాల్సి ఉండగా, పరీక్ష వాయిదా కారణంగా దీని విడుదల తేదీ కూడా మారుతుంది. అడ్మిట్ కార్డ్ విడుదల తేదీని కూడా త్వరలో ప్రకటిస్తారు. అధికారిక వెబ్‌సైట్ ద్వారా కొత్త పరీక్ష తేదీలు, సిటీ- ఇంటిమేషన్ స్లిప్, అడ్మిట్ కార్డ్ విడుదల తేదీలను తెలియజేస్తామని పేర్కొంది. విద్యార్థులు సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లను నమ్మవద్దని, అధికారిక ప్రకటనల కోసం కఇఊః÷ూ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు. పరీక్ష తేదీ వాయిదా అయినప్పటికీ, విద్యార్థులు తమ ప్రిపరేషన్‌ను కొనసాగించాలని సూచించారు. నీట్ పీజీ 2025 పరీక్ష భారతదేశంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులలో ప్రవేశానికి నిర్వహించే ఎగ్జామ్. ఈ పరీక్షను 2.5 లక్షల మందికి పైగా విద్యార్థులు రాయనున్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
3 జూన్ 2025


# పిల్లల్లో ఉన్న కళల్ని ప్రోత్సహించడం తల్లిదండ్రుల బాధ్యత

## మాజీ ఎం పి పసునూరి దయాకర్

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ మూడవ వార్షికోత్సవ సంబరాలు హనుమకొండ తనిష్క్ జువెలెర్స్ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన సందర్భంగా మాజీ ఎం పసునూరి దయాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పిల్లల్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పిల్లల్లో చదువే కాకుండా ఇతర ఆసక్తులను, అభిరుచులను గమనించి వాటిని ప్రోత్సహిస్తే భవిష్యత్తులో గొప్ప స్థాయికి చేరుకుంటారని, ఇది తల్లిదండ్రుల బాధ్యత అని, తను ఎంపి కాకుండా ఒక ఆర్టిస్ట్ అని చిత్ర కళతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అకాడమీ డైరెక్టర్ మంజుల మాట్లాడుతూ అకాడమీ ఏర్పాటు చేసి చిన్నారులకు తనకు నచ్చిన, వచ్చిన విద్యను పంచడం అదృష్టం అని, చాలా మంది చిన్నారులు తమ అకాడమీ ద్వారా చిత్రకళలో శిక్షణ తీసుకుంటున్నారని, ప్రతి నెల ఒక పోటీ నిర్వహిస్తూ, బహుమతులు అందిస్తున్నానని, మూడు సార్లు వేసవి కాలంలో క్యాంప్ లు ఏర్పాటు చేసి పిల్లలను చిత్ర కళలో మెళకువలు నేర్పిస్తున్నానని ఇదే విధంగా చారిత్రక వరంగల్ లో ఫైన్ ఆర్ట్స్ కాలేజ్ ఉంటే ఎంతో మందికి ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ



కార్యక్రమంలో ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి ఏడుగురు ప్రముఖ ఆర్టిస్టులు గిరిధర్ అరసవల్లి, డా లింగరాజు, సుజాత వెంకట్, పావని, బీర శ్రీనివాస్, అబ్దుల్ రాయ-ంబోస్, జయశ్రీ ప్రభాకర్ లకు విజువల్ మాస్ట్రో అవార్డులను దయాకర్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా జై జవాన్ పేరుతో నిర్వహించిన 23 వ డ్రాయింగ్ పోటీలో దాదాపు 60 మంది చిన్నారులు పాల్గొన్నారు. పోటీ అనంతరం సర్టిఫికెట్లు, విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ పి విజయ్ కుమార్ , చిత్రకారుడు చిప్పకుర్తి శ్రీనివాస్, విప్పనపల్లి రవి కుమార్ అడ్వకేట్, విద్యాంచల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు హరి నాథ రావు, హరి ప్రియ, సుధ, వినీల, తనిష్క్ మేనేజర్ రావణ వర్మ, సంజన, విరాట్ సాయి, రఘుపతి, రాజ్ కుమార్, లతో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు. పిల్లల తో ఫాన్సీ డ్రెస్ షో నిర్వహించడం కొసమెరుపు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

- **ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు**
- **అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు**

**నేటి సాక్షి ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల : ( కోక్కుల వంశీ ) :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లా పోలీస్ భవన్ సమీపంలోని పరేడ్ గ్రౌండ్ లో సోమవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ముందుగా సిరిసిల్లలోని పాత బస్ స్టాండ్ సమీపంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే తదితరులతో కలిసి నివాళులర్పించారు. అనంతరం పరేడ్ గ్రౌండ్లో జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. జిల్లాలోని 110 స్వశక్తి సంఘాలకు 102 కోట్ల 45 లక్షల బ్యాంక్ లింకేజీ రుణాలను పంపిణీ చేశారు. ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి ఆద్వర్యంలో



ప్రతి గ్రామానికి నాణ్యమైన విధానం %-% రైతన్నకు నేస్తం( యథా బీజం %-% తథా సస్యం) పేరిట వానాకాలం 2025లో నాణ్యమైన వితనాలను పలువురు రైతులకు అందజేశారు. టీ ప్రైడ్ పథకం కింద 42 మంది ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులకు 1 కోటి 85 లక్షల సబ్సిడీ మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపరెడ్డి వేములవాడ సిరిసిల్ల ఆర్డీవోలు రాధాబాయి వెంకటేశ్వర్లు, అడిషనల్ ఎస్పీ చంద్రయ్య డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి,సిరిసిల్ల తహసిల్దార్ మహేష్ కుమార్ మున్సిపల్ కమిషనర్లు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ సమాజం ఏర్పాటు చేసిన కృతజ్ఞత అభినందన సభ

## వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కే.ఆర్ నాగరాజు తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** కాంగ్రెస్ ప్రభుత్వం సబ్బండ వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రైస్తవుల సంక్షేమం కోసం పాటు పడుతున్నారని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండ సెంటినరీ బాప్టిస్టు చర్చిలో నిర్వహించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ క్రైస్తవ సమాజం ఏర్పాటు చేసిన కృతజ్ఞత అభినందన సభకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో మనుషులు అంతరిక్షంలోకి వెళుతున్నారు, చంద్ర మండలంలోకి వెళుతున్నారు కానీ ఒక మనిషి చనిపోతే పూడ్చిపెట్టడానికి 6 అడులగు స్థలం దొరకని పరిస్థితిలో ఉన్నామంటూ ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదని క్రైస్తవుల కోసం మూడెకరాల గ్రేవ్ యార్డ్ స్థలం కేటాయించడం జరిగిందని తెలియజేశారు. బిజెపి భారతదేశాన్ని సైతాన్ లా పట్టి పీడిస్తుందని ఎంపీ డా. కడియం కావ్య విమర్శించారు. మణిపూర్ లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను ప్రపంచానికి తెలియకుండా బిజెపి కప్పి పెడుతుందని అన్నారు. క్రైస్తవులను ఏ విధంగానైనా సరే అణిచి వేయాలని చూస్తున్న బిజెపికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. క్రైస్తవులంతా ఏక తాటిపైకి వచ్చి సెక్యులర్ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీని రానున్న రోజుల్లో



గెలిపించుకోవాలని ఎంపీ పిలుపునిచ్చారు. గ్రేవ్ యార్డ్ కొరకు శ్రమించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి కి ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు కృతజ్ఞతలు తెలియ జేయాలన్నారు. గ్రేవ్ యార్డ్ లో సెంట్రల్ లైటింగ్, గార్డెనింగ్, ఇతర అవసరాలకు తన ఎంపీ లాడ్స్ నుండి నిధులు కేటాయిస్తానని ఎంపీ తెలియజేసారు. క్రైస్తవులకు అండగా తానున్నానని, అన్నివేళలా క్రైస్తవుల సంక్షేమం కోసం కృషి చేస్తానని ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ క్రైస్తవ సంఘ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా ఎర్రజెండా ఉంటుంది

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాలను భారతదేశ వ్యాప్తంగా జరుపుకోవాలని నిర్ణయం చేసి, గ్రామస్థాయి నుంచి ఢిల్లీ వరకు శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలం ఎర్రనమ్ కాలనీలో సిపిఐ గ్రామ శాఖ సమావేశాన్ని కోట అన్నపూర్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎర్ర నామ్ కాలనీలో మౌలిక వసతులు లేక ప్రజలు అనేక ఇబ్బందులు గురవుతున్నారని, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను తీర్చాలని వారన్నారు. ఒకవేళ అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రజలను సమీకరణ చేసి ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని వారన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఎర్రన కాలనీకి ఎక్కువగా కేటాయించి, వారికి ఇవ్వాలని



వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు జమ్ముల కోటయ్య పోలిపల్లి ఉదయ్ కుమార్, సులేమాన్, కోట శుద్ధ బోయిన రాములు, శంకర్ శెట్టి, జ్యోతి, జమ్ముల జ్యోతి, కోట మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

# 1501 రోజులుగా పేదలకు నిరంతర అన్నదానం



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ: ( కోక్కుల వంశీ ) :** మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1501 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో సోమవారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలిపారు.సోమవారం అన్నదాతలుగా పెళ్లిరోజు సందర్భంగా పీర్ మహమ్మద్ షాహేదా దంపతులు, నక్క వేణు స్వప్న దంపతులు, కూతురి పుట్టినరోజు సందర్భంగా పాత్రికేయ మిత్రులు మహమ్మద్ రఫీక్, అన్నదానం చేయాలన్న సంకల్పంతో పత్రి మల్లేశం సరోజ దంపతులు, కారంగుల మధుసూదన్ రావు కవిత దంపతులు, అన్నకూతురి పుట్టినరోజు సందర్భంగా సిరిసిల్ల వాస్తవ్యులు మెరుగు సతీష్ స్రవంతి దంపతులు, సోమవారం సందర్భంగా జగిత్యాల వాస్తవ్యులు నల్ల వసంత సతీష్ దంపతులు మరియూ వెంకటరావుపల్లి వాస్తవ్యులు నక్క శ్రీకాంత్ సంతోష దంపతులు, శాశ్వతఅన్నదాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప సంపత్ స్వప్న దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని పేదలకు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలను కునే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించా లని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, గొంగళ్ల రవికుమార్, సగ్గు రాహుల్, చేపూరి రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** వరంగల్ జిల్లా ఎస్ ఆర్ ఆర్ తోట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో భాగంగా సోమవారం రోజున మెడికల్ ఆఫీసర్ డాక్టర్. అనిత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అమరుల త్యాగాలను స్ఫూర్తిస్తూ ప్రత్యేకంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని డాక్టర్. అనిత ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో నర్సింగ్ ఆఫీసర్లు గుడికందుల వాణి, మేకల మంజుల, డాటా ఎంట్రీ ఆపరేటర్ ప్రసన్న, ఫార్మసీ ఆఫీసర్ అంజి యాదవ్ ,ల్యాబ్ టెక్నీషియన్ మౌనిక, రామ రాజేష్ ఖన్నా , గూడెపు ప్రభాకర్, కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



**నేటి సాక్షి-వరంగల్:** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) వరంగల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎంఏ భవనంలో జరిగిన వేడుకలో వైద్యులు, ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఐఎంఏ వరంగల్ అధ్యక్షుడు డాక్టర్ కే నాగార్జునరెడ్డి మాట్లాడుతూ..“తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనేది ప్రజల సమిష్టి ప్రయత్నాల ఫలితం అన్నారు. ఈ పర్వదినాన్ని ప్రతి ఏడూ జరుపుకోవడం గర్వకారణం” అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం డాక్టర్లు, సభ్యులు తెలంగాణ సంస్కృతి, అభివృద్ధిపై ప్రసంగాలు చేశారు. తెలంగాణ ఉద్యమమ-ంలో ఆనాడు వరంగల్ ఐఎంఏ పాత్ర ను గుర్తు చేసారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అజిత్ మహమ్మద్ మాట్లాడుతూ.. సాధించుకున్న తెలంగాణ ను ఆరోగ్య తెలంగాణగా మార్చాలని, జిల్లాలోని వైద్యులందరు ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు డాక్టర్ కాళీ ప్రసాద్ రావు, డాక్టర్ విజయ చందర్ రెడ్డి, డాక్టర్ నాగేంద్ర బాబు, డాక్టర్ అశోక్ రెడ్డి, డాక్టర్ బందెల మోహన్ రావు, డాక్టర్ భూమిగారి మోహన్ రావు, డాక్టర్ మల్లేశం, డాక్టర్ కస్తూరి ప్రమీల, డాక్టర్ జనార్ధన్, డాక్టర్ శేషు మాధవ్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ కొత్తగాట్టు శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ డాక్టర్ అజిత్ మహమ్మద్, ఫైనాన్స్ సెక్రటరీ డాక్టర్ శిరీష్ కుమార్, ప్రెసిడెంట్ ఎలక్ట్ డాక్టర్ మన్మోహన్ రాజు లు తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



## మెట్ పల్లి నుండి అరుణ చలం ప్రత్యేక బస్సు



**నేటి సాక్షి, మెట్ పల్లి :** అరుణాచల గిరి ప్రదక్షిణ పురస్కరించుకొని "అరుణాచలం"కు మెట్ పల్లి డిపో నుండి సూపర్ లగ్జరీ బస్సును నడపనున్నట్లు మెట్ పల్లి డిపో మేనేజర్ దేవరాజం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల తొమ్మిదవ తేది సోమ వారం రోజున మధ్యాహ్నం 2.00 గంటలకు మెట్ పల్లి బస్ స్టేషన్ నుంచి బయలుదేరిన బస్సు కాణిపాకం మరియు గోల్డెన్ టెంపుల్ దర్శనం అనంతరము పదవ తేది మంగళ వారం రోజు రాత్రి వరకు అరుణాచలం చేరుకుంటుంది అని తెలిపారు. పదకొండవ తేది బుధవారం రోజున జేష్ఠ శుక్ల పౌర్ణమి అరుణాచల గిరి ప్రదక్షిణ అనంతరము తిరిగి సాయంత్రం నాలుగు గంటలకు అరుణాచలంలో బయలుదేరి పన్నెండవ తేది గురువారం రోజున ఉదయం మెట్ పల్లికి చేరుకుంటుంది అని ఆయన పేర్కొన్నారు. అలాగే ఈ సూపర్ లగ్జరీ బస్సుకు చార్జిలు పెద్దలకు ఐదు వేలు పిల్లలకు నాలుగు వేలుగా నిర్ణయించబడినది అని అన్నారు. అరుణ చలం వెళ్ళాలి అనుకునే ప్రయాణికులు అడ్వాన్స్ బుకింగ్ కొరకు 7382848630 9959412713, 9533006606, 7382851039, 9948941541లలో సంప్రదించాలని డిపో మేనేజర్ కోరారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు"

**నియోజకవర్గ అభివృద్ధిని ఎవ్వరు ఆపినా ఆగదు : ఎమ్మెల్యే బిఎల్ఆర్**



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ డిఎస్పి రాజశేఖర్ రాజు, మరియు ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి, స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద... అమరవీరుల స్థూపానికి మూలమాలను వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం పలు ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి కళాభారతి వరకు జాతీయ జెండాలు బతుకమ్మలు, బోనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయాక్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిఎస్పి రాజశేఖర్ రాజు ర్యాలీని ప్రారంభించారు. అనంతరం కళాభారతి వద్ద అధికారులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణ సమస్యలపై వారి కార్యాచరణపై ఎమ్మెల్యే బిఎల్ఆర్ కళాభారతిలో పవర్ ప్రజెంటేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రస్తావించారు. దశాబ్ద కాలంగా మిర్యాలగూడ పట్టణ అభివృద్ధి పేరుతో గత పాలకులు అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. తాము అధికారం చేపట్టే నాటికి వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉన్నాయని, నియోజకవర్గాన్ని గాడిన పెట్టి, అభివృద్ధి వైపు నడిపిస్తున్నామన్నారు. ఈ క్రమంలో అభివృద్ధిని ఓర్వలేక, గతంలో జరిగిన అవినీతి వెలుగులోకి వస్తుండటంతో కొందరు జీర్ణించుకోలేక, సోషల్ మీడియాలో పనికిరాని రాద్ధాంతం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. పార్టీలకు అతీతంగా మిర్యాలగూడ అభివృద్ధికి అందరూ భాగస్వాములు కావాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. గత కొద్ది సంవత్సరాలుగా బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినూత్న కార్యక్రమం "ఈశ్వర బంధం" కార్యక్రమం జూన్ 02 నుండి ప్రారంభిస్తునట్టు ప్రకటించారు. పత్యేక రాష్ట్ర సాధనలో అమరులైన వారి త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో చిన్నారులు అలరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మల్టీ పర్పస్‌లి సిబ్బందికి ప్రతీ సంవత్సరం తన సొంత డబ్బుతో బిఎల్ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెల్త్ మరియు లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ చేయిస్తానని వారికి చెక్కును అందజేశారు. అదేవిధంగా మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో చెత్త సేకరణ కోసం నూతనంగా మంజూరైన 12 టాటా ఏసీ వాహనాలను, ఆరు ట్రాక్టర్లను మున్సిపల్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, వివిధ పార్టీల నాయకులు, ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు, ప్రైవేట్ సంస్థలు వ్యాపారస్థులు, స్వచ్ఛంధ సంస్థల వారు, పలు విభాగాల అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, కళాకారులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, పోలీస్ అధికారులు, సిబ్బంది, మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## భూ బాధితులకు న్యాయం జరిగే వరకు వెంటే ఉంటా

**నేటి సాక్షి:జిన్నారం :** గుమ్మడిదల సర్వే నెంబర్ 109 భూమి విషయంలో న్యాయం జరిగే వరకు బాధిత రైతులకు తాను తోడుంటానని మాజీ మంత్రి హరీష్ రావు హామీ ఇచ్చారు. రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు హరీష్ రావును కలిసి తమ సమస్యలు వివరించారు. రైతుల వేదన విన్న హరీష్ రావు వెంటనే కలెక్టర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో ఒక్కో రైతుకు 600 గజాల భూమిని ఇవ్వాలని నిర్ణయించామని, దాని విలువ సుమారు 60 లక్షలు, నేటి ప్రస్తుత విలువ 2 కోట్లు ఉంటుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా లగచర్లలో రైతులకు పరిహారం చెల్లించి ఉద్యోగాలు ఇచ్చినట్లు, అదే తరహాలో గుమ్మడిదల రైతులకూ న్యాయం జరగాలని కలెక్టర్‌ను కోరారు. ప్రస్తుత ప్రభుత్వం పరిహారం అంశంలో గ్రామ పంచాయతీలో మూడు రెట్లు, మున్సిపల్ పరిధిలో రెండు రెట్లు ఇవ్వాలని చెబుతోందని అధికారులు వెల్లడించారు. ప్రస్తుత భూమి విలువ 7.5 లక్షల రూపాయలు కాబట్టి మున్సిపల్ ప్రాంతంగా 15 లక్షల పరిహారం ఇస్తామని చెప్పారు. అయితే రైతుల అసలు నష్టానికి ఇది సరిపోదని, తగిన పరిహారం, ఉద్యోగంతో పాటు పూర్తిస్థాయి న్యాయం జరిగే వరకు రైతుల పక్షాన పోరాటం చేస్తానని హరీష్ రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి రాష్ట్ర నాయకులు బాల్ రెడ్డి, వెంకటేశం గౌడ్, మండల పార్టీఅధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, రాజేష్, నాయకులు బాలకృష్ణారెడ్డి దేవేందర్ రెడ్డి, రాజశేఖర్, మంగయ్య, మల్లేష్ గౌడ్, సదానంద రెడ్డి, సత్యనారాయణ, రవీందర్ రెడ్డి ఆంజనేయులు యాదవ్, సూర్యనారాయణ, చంద్రారెడ్డి, సుధాకర్ రెడ్డి, జయపాల్ రెడ్డి, మల్లేష్, మోహన్, బీరప్ప, నారాయణ యాదవ్, పెంటయ్య, రాజు,రైతులు పాల్గొన్నారు.

# 'వెన్నుపోటు దినం'ను విజయవంతం చేద్దాం

## చంద్రగిరి నియోజకవర్గం ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జూన్ 4వ తేదీన నియోజకవర్గ కేంద్రాల్లో తలపెట్టిన 'వెన్నుపోటు దినం' నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పేరూరులో పోస్టర్లు ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేయడాన్ని ప్రజలు అందరికీ తెలిసేలా చేయాలన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన ఉన్న పథకాలకు మంగళం పాడేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ప్రజలను నిట్టనిలువునా మోసం చేసి అధికారాన్ని అనుభవిస్తున్న పాలకులపై ఒత్తిడి తెచ్చి ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేసేలా ప్రతి ఒక్క వైఎస్ఆర్‌సీపీ కార్యకర్త రోడ్డుపైకి రావాలన్నారు. ఈనెల 4వ తేదీన జరిగే వెన్నుపోటు దినం నిరసనకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ప్రతి ఊరు, ప్రతి పంచాయతీ, ప్రతి మండలం నుంచి వైఎస్ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తలు, జగనన్న అభిమానులు తరలివచ్చి నయవంచనకు పాల్పడిన కూటమి ప్రభుత్వానికి కనువిప్పు కలిగించేలా నిరసన గళం విప్పాలన్నారు. ఈ పోస్టర్ల ఆవిష్కరణలో ఎంపీపీ మూలం చంద్రమోహన్ రెడ్డి, సర్పంచ్ దామినేటి కేశవులు, వైస్ ఎంపీపీ విడుదల మాదవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మునీశ్వరరెడ్డి, చంద్రగిరి నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు చెంచు మోహన్ యాదవ్, సి.ప్రసాద్, గోపాల్ రెడ్డి, ప్రసాదరెడ్డి, నాగభూషణమ్మ, మల్లారపు వాసులతో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నేడు ఆత్మీయ సమావేశం**

చంద్రగిరి నియోజకవర్గం పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళ వారం ఉదయం 10 గంటలకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నారు. 4వ తేదీ జరిగే 'వెన్నుపోటు దినం' కార్యక్రమానికి పార్టీ క్యాడర్‌ను సమాయత్తం చేసే ఈ సమావేశంకు ముఖ్యఅతిథిగా జిల్లా పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి హాజరవుతున్నట్టు తెలిపారు. చంద్రగిరి మండలం నాగాలమ్మ కూడలి సమీపంలోని వైఎస్ఎంఆర్ కల్యాణ మండపం వేదికగా జరిగే ఆ సమావేశం కు ఆరు మండలాల నుంచి పార్టీ నేతలు, పంచాయతీ పార్టీ అధ్యక్షులు, అనుబంధ విభాగాల కమిటీ నేతలు, గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలతో పాటు పార్టీ సీనియర్ నేతలు తప్పక హాజరు కావాలని మోహిత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# కేసీఆర్ తోనే స్వరాష్ట్ర కల సాకారం: సింహాచలం జగన్

- అంబరాన్నంటిన ఆవిర్భావ సంబరాలు
- పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ



**నేటి సాక్షి, ఎండపల్లి (రియాజ్):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్బావ దినోత్సవం (జూన్-2)ను పురస్కరించుకుని సోమవారం మండల వ్యాప్తంగా వేడుకలు అంబరాన్నంటాయి. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట తహశీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, మండల పరిషత్ కార్యాలయం అవరణలో ఎంపీడీవో నరేష్ కుమార్, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శులు జాతీయ జెండా ఆవిష్కరించి, మిఠాయి పంపిణి చేసి సంబరాలు జరిపారు. అదేవిధంగా పలు పార్టీల నాయకులు కూడా కార్యకర్తలతో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సింహాచలం జగన్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి జై తెలంగాణ అని నినదించారు. అనంతరం జగన్ మాట్లడుతు... ఎన్నో ఎండ్ల స్వరాష్ట్ర కలను సాకారం చేసిన ఘనత కేసీఆర్ కే దక్కిందని, తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రం తీసుకురావడంలో కేసీఆర్ పాత్ర స్ఫూర్తిదాయకంగా అభివర్ణించారు. ఈ కార్యక్రమాల్లో అధికారుల గిర్దావర్ పొడేటి అన్వేష్, ఎవో మహేష్, పలు శాఖల అధికారులు, కాంగ్రేస్ పార్టీ ఉమ్మడి మండల అధ్యక్షులు తాటిపర్తి శైలేంధర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ మారం జలేంధర్ రెడ్డి, గంధం లక్ష్మీనారాయణ, మ్యాన రాయమల్లు, ఉద్యమ యువనేత రామడుగు రాజేష్, పలు గ్రామ శాఖల అధ్యక్షులు తనుగుల జగతి, గాధం బాస్కర్, వనం రామనయ్య, ఉప్పు రాజన్న, తిరుపతి, నాయకులు మైలారం సతీష్, పడిదం వెంకటేష్, మెరుగు జానీ, గంధం రవి, ఇప్పాల రాజు, బైకని రవి, రాజేశం, శేఖర్, రవి, నాగరాజు, అంజి, నర్సయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ పంపిణీలో అవకతవకలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ

**60 సంవత్సరాల పైబడిన, వికలాంగులకు ఇంటింటికీ వెళ్లి నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని**



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** నిత్యవసర సరుకులు పంపిణీలో అవకతవకలు జరగకుండా చూడాలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అధికారులను ఆదేశించారు సోమవారం తిరుపతి రూరల్ మండలం తిరుపతి రూరల్ మండలం, మల్లంగుంట పంచాయతీలో రేషన్ బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీకి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు దివ్యాంగుల ఇంటికి వెళ్లి రేషన్ బియ్యం సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో చేసిన తప్పులను సరిచేసి నేడు ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం నూతన రేషన్ పంపిణీ విధానాన్ని తీసుకొచ్చిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం అందించిన విషయాన్ని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని ఓర్వలేక వైసీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు. గ్రామాలలో చౌక దుకాణాల ద్వారా ప్రతి నెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు రేషన్ సరుకులు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు షాపులు తెరిచి ఉండేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి రేషన్ సరుకులు ఎప్పుడు ఇస్తారో అని ఎదురుచూపులకు స్వస్తి పలికి ప్రజలు ఎప్పుడు కావాలంటే అప్పుడు తీసుకునే సౌలభ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. తమ ఇబ్బందులను గుర్తించి రేషన్ షాపుల వద్దనే పంపిణీ విధానాన్ని ప్రవేశపెట్టిన ప్రజా ప్రభుత్వం అన్నారు. రేషన్ పంపిణీలో అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. రేషన్ షాపుల ద్వారా పేదలకు అందాల్సిన నిత్యావసర సరుకుల పంపిణీలో ఎలాంటి అవకతవకలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని రేషన్ డీలర్లను ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు మునికృష్ణా రెడ్డి,టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, మధు నాయుడు , గణపతి నాయుడు, ఊరిబిండి ముని శేఖర్, దిలీప్ యాదవ్, కిశోర్ ,రాజగోపాల్,కుర్రకాల్వ సుధాకర్, పరంధామ యాదవ్, తహసిల్దార్ రామాంజనేయ నాయక్, ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ-స్థులు, మహిళలు ఇతరులు పాల్గొన్నారు.

# జూరాల నుండి కోయిల్ సాగర్ ప్రాజెక్టుకు నీటిని విడుదల




**నేటిసాక్షి నారాయణపేట, జూన్ 2 :** జూరాల నుండి కోయిల్ సాగర్ కు నీటి ఎత్తిపోతల పథకంలో భాగంగా మక్తల్ నియోజకవర్గం నర్వ మండలం లంకాల శివారులోని స్టేజ్ -1 నుండి కోయిల్ సాగర్ కు నీటిని విడుదల చేసిన మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు గౌరవ శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి గారు, దేవరకద్ర శాసన సభ్యులు గౌరవ శ్రీ జి మధుసూదన్ రెడ్డి,అనంతరం గౌరవ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ మంచి ఆలోచన చేసే అధిపతి ఉంటే ప్రకృతి కూడా సహకరిస్తుందని అందులో భాగంగానే గతంలో స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వర్షాలు పడి రైతులు సౌభాగ్యవంతులు అయ్యారు నేడు కూడా మన ప్రియతమ ముఖ్యమంత్రి గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి కూడా వాతావరణం సహకరించడం, ముందస్తు వర్షాలు పడడం వల్ల రైతుల ముఖాల్లో ఆనందానికి అవధులు లేకుండా పోయాయని వారి పొలాల్లో వారి పనులలో నిమగ్నమై ఉన్నారు అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మక్తల్, దేవరకద్ర నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మరియు ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

మంగళవారం
3 జూన్ 2025







# చరిత్ర సృష్టించేది ఎవరో..?

ఐపీఎల్‌లో కొత్త ఛాంపియన్ ఎవరనేది? రేపటితో తేలియనుంది. ఫైనలోనూ అత్యుత్తమ ఆటతో కప్‌ను కొల్లగొటేందుకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(%=జటీ%), పంజాబ్ కింగ్స్(%ూబఅయిఖఎ ఖఱఅస్త్రం%) సిద్ధమయ్యాయి. లీగ్ ఆసాంతం అదరగొట్టిన రెండు జట్ల మధ్య టైటిల్ పోరు నువ్వా నేనా అన్నట్టు సాగనుంది. ఇద్దరిలో ఎవరు గెలిచిన చరిత్ర సృష్టించినట్టే. కొత్త ఛాంపియన్ ఆవిర్భవించినట్టే.ఆనవాయితీ ప్రకారం బిగ్ ఫైట్‌కు ముందు ఇరుజట్ల కెప్టెన్లు ట్రోఫీతో ఫొటోషూట్ చేశారు. నరేంద్ర మోదీ స్టేడియంలో సోమవారం సాయంత్రం శ్రేయాస్ అయ్యర్, రజత్ పాటిదార్ ఐపీఎల్ ట్రోఫీతో కెమెరాలకు ఫోజిచ్చారు. ఈ సందర్భంగా ఇరువరు ఆ ట్రోఫీని ఎంతో మురిపెంగా చూస్తూ.. ఎలాగైనా ఈసారి తమ వశం చేసుకోవాలనే సంకల్పంతో కనిపించారు. అనంతరం ఇద్దరూ ప్రీ- మ్యాచ్ మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

పద్దెనిమిదో సీజన్ ఐపీఎల్ చివరి మ్యాచ్. లక్ష మంది సామర్థ్యం కలిగిన అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా ఆర్సీబీ, పంజాబ్‌లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. అన్ని విభాగాల్లో సమఉజ్జీలుగా కనిపిస్తున్న వీటిలో ఆఖరి మురిపెం ఎవరిదనేది ఉత్కంఠ రేపుతోంది. ఎందుకంటే.. క్వాలిఫయర్ 1లో ఆర్సీబీ చేతిలో చిత్తుగా ఓడిన పంజాబ్.. ముంబైపై సింహ గర్జన చేసింది.

క్వాలిఫయర్ 2లో మొదట బ్యాటింగ్ చేసిన సూర్యకుమార్ యాదవ్(44), తిలక్ వర్మ(44) మెరుపులతో పాండ్యా సేన 203 రన్స్ చేసింది. భారీ ఛేదనలో ఓపెనర్లు శుభారంభం ఇవ్వగా.. కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ (87 నాటౌట్) చెలరేగాడు. బుమ్రా ఓవర్లో బౌండరీలతో రెచ్చిపోయిన అయ్యర్.. అర్ధ శతకంతో ముంబై ఫైనల్ ఆశలపై నీళ్లు చల్లగా.. 204 పరుగుల లక్ష్యాన్ని మరో 6 బంతులు ఉండగానే ఊదిపడేసింది పంజాబ్.

# చరిత్ర సృష్టించిన శ్రేయస్ అయ్యర్!

పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ చరిత్ర సృష్టించాడు. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలోనే మూడు వేర్వేరు జట్లను ఫైనల్ చేర్చిన తొలి కెప్టెన్‌గా నిలిచాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ముంబై ఇండియన్స్‌తో ఆదివారం జరిగిన క్వాలిఫయర్-2 మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన పంజాబ్ కింగ్స్ 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో ఫైనల్‌కు అర్హత సాధించిన పంజాబ్.. మంగళవారం జరిగే టైటిల్ ఫైట్‌లో మరోసారి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)తో తలపడనుంది.ఐపీఎల్ 2020 సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు సారథ్యం వహించిన శ్రేయస్ అయ్యర్.. ఆ జట్టును టాప్ ప్లేస్‌లో నిలిపడమే కాకుండా ఫైనల్‌కు తీసుకెళ్లాడు. గతేడాది కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) కెప్టెన్‌గా ఆ జట్టును ఫైనల్‌కు తీసుకెళ్లడమే కాకుండా టైటిల్ కూడా అందించాడు. తాజాగా పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్ చేర్చాడు. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో మరే కెప్టెన్ కూడా ఈ ఫీట్ సాధించలేదు. శ్రేయస్ అయ్యర్ సూపర్ కెప్టెన్సీతో 11 ఏళ్ల తర్వాత పంజాబ్ కింగ్స్ ప్లే ఆఫ్స్ చేరడమే కాకుండా ఫైనల్‌కు కూడా అర్హత సాధించింది. ఫైనల్లో విజయం సాధిస్తే పంజాబ్ కింగ్స్ తొలి టైటిల్‌ను ముద్దాడనుంది.



18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో పంజాబ్ ఫైనల్ చేరడం ఇది రెండోసారి మాత్రమే. 2014లో ఆ జట్టు ఫైనల్ చేరినా కేకేఆర్ చేతిలో ఓటమిపాలైంది. వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 203 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్(26 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 44), తిలక్ వర్మ(29 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 44)లతో పాటు నమన్ ధీర్(18 బంతుల్లో 7 ఫోర్లతో 37) రాణించారు. పంజాబ్ బౌలర్లలో అజ్మతుల్లా ఒమర్జాయ్ రెండు వికెట్లు తీయగా.. కైల్ జెమీసన్, మార్కస్ స్టోయినీస్, విజయ్‌కుమార్ వైశాఖ్, యుజ్వేంద్ర చాహల్ తలో వికెట్ తీసారు.

అనంతరం పంజాబ్ కింగ్స్ 19 ఓవర్లలో 207 పరుగులు చేసి గెలుపొందింది. శ్రేయస్ అయ్యర్‌తో పాటు నెహాల్ వధేరా(29 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 48), జోష్ ఇంగ్లీస్(21 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 38) రాణించారు. ముంబై బౌలర్లలో అశ్వని కుమార్ రెండు వికెట్లు తీయగా.. ట్రెంట్ బౌల్ట్, హార్దిక్ పాండ్యా చెరో వికెట్ పడగొట్టారు.



# నార్వే చెస్ ఛాంపియన్‌లో గుకేశ్ ఘనవిజయం

## అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ, చంద్రబాబు

న్యూఢిల్లీ, జూన్ 2: నార్వే చెస్ ఛాంపియన్ షిప్ 2025లో ఘన విజయం సాధించిన తెలుగు తేజం గుకేష్‌కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాని నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు నాయుడు గుకేష్‌కు అఇనందనలు చెప్పారు. గుకేష్ అసాధారణ, అత్యుత్తమ విజయం సాధించినందుకు అభినందనలు.. అని ప్రధాని మోదీ అన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ఎక్స్ వేదికగా అభినందించారు. నార్వే చెస్ చాంపియన్ షిప్ 2025 పోటీ- 6వ రౌండ్‌లో వరల్డ్ ఛాంపియన్ మాగ్నస్ కార్ల్‌సెన్‌పై గుకేష్ విజయం అతని ప్రతిభ, అంకితభావాన్ని తెలియచెబుతుందని మోదీ అన్నారు. గుకేష్‌కు ఇలాంటి మరిన్ని అద్భుత విజయాలు సిద్ధించాలని కోరుకుంటు-న్నానని మోదీ ఆకాంక్షించారు. మరోవైపు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కూడా గుకేష్‌కు శుభాకాంక్షలు చెప్పారు. ప్రపంచ ఛాంపియన్ మాగ్నస్ కార్ల్‌సెన్‌పై చారిత్రాత్మక విజయం సాధించిన గుకేష్‌కు హృదయపూర్వక అభినందనలు. ఈ అద్భుతమైన విజయం అతని ప్రతిభ, ప్రశాంతతను తెలియచేస్తుందని చంద్రబాబు అన్నారు. భారత చెస్ క్రీడారంగంలో గోకేష్ విజయం స్ఫూర్తిదాయకమన్న చంద్రబాబు, ఆంధ్రప్రదేశ్‌లోని మన ప్రతిభావంతులైన ఆటగాళ్లకు తమ మద్దతు ఎప్పుడూ ఉంటు-ందని చెప్పారు. వాళ్లు ప్రపంచ స్థాయి గుర్తింపు సాధించే దిశగా ప్రోత్సహిస్తూనే ఉంటామని చంద్రబాబు అన్నారు.

## బీసీసీఐ కొత్త అధ్యక్షుడిగా రాజీవ్? శుక్లా!

బీసీసీఐ అధ్యక్షుడిగా రాజీవ్ శుక్లా వచ్చే నెలలో బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ప్రస్తుత అధ్యక్షుడు రోజర్ బిన్నీ మరికొద్ది రోజుల్లో 70వ పడిలోకి అడుగుపెడుతున్నారు. బీసీసీఐ నిబంధనల ప్రకారం, 70 ఏళ్లు నిండిన వ్యక్తి పదవి నుంచి తప్పుకోవాలి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం బీసీసీఐ ఉపాధ్యక్షుడిగా ఉన్న రాజీవ్ శుక్లా సెప్టెంబరులో జరిగే బోర్డు వార్షిక సమావేశం వరకు తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపడతారు. తర్వాత ఆయన పూర్తిస్థాయి అధ్యక్షుడిగా పోటీ పడే అవకాశం ఉంది.2022లో సౌరవ్ గంగూలీ స్థానంలో బోర్డు అధ్యక్షుడిగా నియమితులైన బిన్నీ రోజర్, జూలై 19కి 70 ఏళ్లు పూర్తి చేసుకుంటున్నారు. ప్రస్తుతం 65 ఏళ్ల శుక్లా బీసీసీఐ వైస్? ప్రెసిడెంట్?గా పనిచేస్తున్నారు. 2020 నుంచి ఆయన ఆ పదవిలోనే కొనసాగుతున్నారు.సెప్టెంబర్‌లో జరిగే బోర్డు వార్షిక సమావేశం వరకు క్రియాశీల బీసీసీఐ చీఫ్‌గా ఉండనున్నారు.కాగా, రోజర్ బిన్నీ గతంలో కాంగ్రెస్ పార్టీ తరఫున రాజ్యసభ ఎంపీగా విధులు నిర్వర్తించారు. గతంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ఛైర్మన్‌గా పనిచేశారు. కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగానూ ఉన్నారు.కపిల్ దేవ్ నాయకత్వంలో 1983లో ప్రపంచకప్ గెలిచిన జట్టులో సభ్యుడిగా ఉన్నారు. 2000 సంవత్సరంలో ఐసీసీ ప్రపంచ కప్ గెలిచిన భారత అండర్- 19 టీమ్‌కు కోచ్‌గా పనిచేశారు. 2022 అక్టోబర్‌లో రోజర్ BCCI 36వ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆయన అధ్యక్షుడిగా ఉన్న కాలంలో టీమ్ఇండియా 2024 టీ20 వరల్డ్‌కప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ నెగ్గింది.ఆయన అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే ఐపీఎల్ తరహాలో మహిళల ఫ్రాంచైజ్ క్రికెట్ లీగ్ ఉమెన్స్ ప్రీమియర్ లీగ్  టోర్నమెంట్ ప్రారంభించారు. ఆటగాళ్లకు మెరుగైన ప్రోత్సాహకాలు, జీతం అందిచడంలో కృషి చేశారు. ఆటగాళ్లు డొమెస్టిక్ టోర్నమెంట్లలో పాల్గొనేలా చేయడం ద్వారా దేశీయ క్రికెట్‌కు ప్రాధాన్యత ఇవ్వడం వంటివి ఆయన అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే జరిగాయి.

# ఇంటర్నేషనల్ క్రికెట్‌కు హెన్రిచ్ క్లాసెన్ గుడ్ బై!

సౌతాఫ్రికా స్టార్ బ్యాటర్ హెన్రీచ్ క్లాసెన్ ఇంటర్నేషనల్ క్రికెట్?కు గుడ్ బై చెప్పాడు. ఈ మేరకు సోషల్ మీడియాలో సోమవారం ప్రకటించాడు. అంతర్జాతీయ క్రికెట్ నుంచి వైదొలుగుతున్న ఈరోజు తనకు బ్యాడ్ డే అని క్లాసెన్ పేర్కొన్నాడు. చాలా ఆలోచించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపాడు. సౌతాఫ్రికా జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించడం తన కెరీర్?లో గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నాడు. ఈ జర్నీలో తనకు మద్దతుగా నిలిచిన బోర్డు, టీమ్‌మేట్స్, ఫ్యాన్స్‌కు థాంక్స్ చెప్పాడు.కాగా, 33ఏళ్ల క్లాసెన్ ఆలస్యంగా అంతర్జాతీయ క్రికెట్‌లో ఎంట్రీ ఇచ్చాడు. 2018లో టీమ్ఇండియాపై వన్డేల్లో అరంగేట్రం చేశాడు. కేవలం ఏడేళ్లలోనే కెరీర్‌ను ముగించేశాడు. ఇప్పటివరకు క్లాసెన్ 4 టెస్టులు, 60 వన్డే, 58టీ20 మ్యాచ్‌ల్లో ఆడాడు. టెస్టుల్లో 104, వన్డేల్లో 2141 పరుగులు, టీ20ల్లో 1000 పరుగులు చేశాడు. వన్డేల్లో 4 సెంచరీలు, 11 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అంతర్జాతీయ క్రికెట్?లో పెద్దగా ఆకట్టుకోలేకపోయిన క్లాసెన్, ఐపీఎల్‌లో తన మార్క్ చూపించాడు. 2018లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఐపీఎల్ డెబ్యూ ఆడాడు. ఆ తర్వాత సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు మారాడు. అతడిని సన్‌రైజర్స్ ఫ్రాంచైజీ రూ.23 కోట్ల భారీ ధరకు రిటైన్ చేసుకుంది. ఆరెంజ్ ఆర్మీలో క్లాసెన్ దూకుడైన ఆటతీరుతో అలరిస్తున్నాడు. 49 మ్యాచ్‌ల్లో 169.73 స్ట్రైక్ రేట్‌తో 1480 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు ఉండడం విశేషం.మరోవైపు, సోమవారమే ఆస్ట్రేలియా క్రికెటర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ కూడా వన్డే ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. ఈ మేరకు రిటైర్మెంట్ నిర్ణయాన్ని సోషల్ మీడియాలో అనౌన్స్ చేశాడు. ఇకపై




టీ20, టెస్టుల్లో కొనసాగనున్నట్లు చెప్పాడు. ఒకేరోజు గంటల వ్యవధిలో ఇద్దరు ఆటగాళ్లు రిటైర్మెంట్ ప్రకటించడం వల్ల ఫ్యాన్స్ నిరాశ చెందుతున్నారు. 33ఏళ్లకే రిటైర్మెంట్ ఇవ్వడంతో షాక్?కు గురవుతున్నారు. ఈ సీజన్‌లోనూ క్లాసెన్ అద్భుతంగా రాణించాడు. పలు కీలక ఇన్నింగ్స్ ఆడాడు. 13 ఇన్నింగ్స్‌ల్లో 172.70 స్ట్రైక్ రేట్‌తో 487 పరుగులు చేశాడు. ఇందులో 25 సిక్స్?లు బాదడం విశేషం. ఇంటర్నేషనల్ క్రికెట్‌కు గుడ్ బై చెప్పినా, క్లాసెన్ ఐపీఎల్‌లో కొనసాగనున్నాడు.

# రిటైర్మెంట్ ప్రకటించిన  గ్లెన్ మ్యాక్స్‌వెల్



ఆస్ట్రేలియా స్టార్ ఆల్‌రౌండర్, వరల్డ్‌కప్ హీరో గ్లెన్ మ్యాక్స్‌వెల్ షాకింగ్ నిర్ణయం తీసుకున్నాడు. వన్డే ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ మేరకు తన నిర్ణయాన్ని సోమవారం వెల్లడించాడు. స్వార్థం కోసం ఆడడం తనకు అవసరం లేదన్నాడు. ఇకపై టీ20, టెస్టు ఫార్మాట్‌లో కొనసాగుతానని చెప్పాడు. వచ్చే ఏడాది జరగనున్న టీ20 వరల్డ్‌కప్‌కు ప్రిపేర్ అవ్వడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపాడు. '2027 వన్డే వరల్డ్‌కప్ గురించి సెలక్టర్లతో మాట్లాడాను. ఆ టోర్నీలో ఆడుతానని అనుకోవడం లేదని చెప్పా. అందుకే నా స్థానంలో ఇంకెవరికైనా అవకాశం ఇవ్వడానికి ఇదే కరెక్ట్ టైమ్ అని చెప్పాను. ఇప్పట్నుంచి జట్టులో ఉంటేనే, వరల్డ్‌కప్ వరకు నిలదొక్కుకోవడానికి సమయం దొరుకుతుంది. నాలో ఆట మిగిలి ఉన్నంతవరకు నేను రిటైర్మెంట్ అయ్యేది లేదని గతంలో చెప్పాను. కానీ, నా స్వార్థం కోసం ఒకటి, రెండు సిరీస్‌లు ఆడలేను. 2027 వన్డే వరల్డ్ కప్ కోసం జట్టు కూర్పు ఎంత ముఖ్యమో నాకు తెలుసు. అందుకే ఈ నిర్ణయం తీసుకుంటున్నాను' అని మ్యాక్స్?వెల్ వివరించాడు.కాగా, 2012లో మ్యాక్స్?వెల్ అఫ్గానిస్థాన్?పై వన్డేల్లో అరంగేట్రం చేశాడు. దాదాపు 13ఏళ్లు ఆసీస్ జట్టులో కీలక ప్లేయర్?గా కొనసాగాడు. 2015, 2023 వన్డే వరల్డ్? కప్ నెగ్గిన ఆసీస్ జట్టులో మ్యాక్స్?వెల్ సభ్యుడు. ఇక ఇప్పటివరకు 149 వన్డేల్లో ఆసీస్?కు ప్రాతినిధ్యం వహించాడు. 33.81 సగటుతో 3990 పరుగులు చేశాడు. ఇందులో 4 సెంచరీలు, 23 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. మరోవైపు బౌలింగ్‌లోనూ మ్యాక్స్?వెల్ ఆకట్టుకున్నాడు. ఆఫ్ స్పిన్‌తో 77 వికెట్లు పడగొట్టాడు. ఫీల్డింగ్?లో 91 క్యాచ్‌లు పట్టాడు.ఇక వన్డేల్లో మ్యాక్సీ డబుల్ సెంచరీ సైతం సాధించాడు. 2023 వరల్డ్?కప్?లో అఫ్గాన్?పై ద్విశతకం నమోదు చేశాడు. దీంతో ఛేజింగ్?లో డబుల్ సెంచరీ బాదిన తొలి ఆటగాడిగా రికార్డ్? సృష్టించాడు. ప్రస్తుత ఐపీఎల్?లో మ్యాక్సీ పంజాబ్ కింగ్స్? జట్టులో ఉన్నాడు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో చివరి వన్డే ఆడాడు.

నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..









# ఖరీదైన వస్తువులకు నేను దూరం: మృణాల్

మనకు తెలిసి సెలబ్రిటీల లైఫ్ అంటే లగ్జరీ గుర్తుకు వస్తుంది. వారు మాములుగా చిన్న చిన్న బ్రాండ్స్ వాడారు. అన్ని బ్రాండెడ్ వస్తువులనే ఎక్కువగా వాడుతుంటారు. కాస్ట్లీ వాచ్‌లు, కారులు, బట్టలు ఇలా ప్రతి ఒక్కటి లక్షల్లోనే ఉంటాయి. ఆ మధ్య త్రిష ఈవెంట్లకు రెండు లక్షల డ్రెస్ వేసుకొచ్చింది. అయితే మృణాల్ మాత్రం ఇందుకు భిన్నంగా ఉంటుందట.. 'సీతారామం' సినిమా ద్వారా పరిచయమైన ఈ హీరోయిన్ ఆ తర్వాత 'హాయ్ నాన్న' చిత్రంతో మంచి విజయం అందుకుంది. ప్రస్తుతం పాత్రలకు ప్రాధాన్యత ఉన్న చిత్రాలు ఎంచుకుంటూ దూసుకుపోతుంది. అయితే..తాజాగా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తనకి డ్రస్సుల పైన ఎక్కువ డబ్బులు ఖర్చు పెట్టడం ఇష్టం ఉండదని.. ఇప్పటివరకు కొన్నినా ఖరీదైన డ్రెస్ కేవలం 2000 అని చెప్పకొచ్చింది. ఇద్దంతా నమ్మశక్యంగా లేదు కదా.. ఎందుకంటే ఈ మధ్య కాలంలో నార్మల్ పీపులే వేలకు వేల డ్రేస్‌లు వేసుకుంటున్నారు. ఒక స్టార్ హీరోయిన్ అయి ఉండి ఇలా మాట్లాడటం చూసి.. 'ఈ హీరోయిన్ ఇంత పొదుపరిలా ఉంది' అని కామెంట్ లో పెడుతున్నారు అభిమానులు. కొంతమంది మాత్రం మృణాల్ చెప్పింది నిజమే అని.. తను డబ్బు విలువ తెలిసి ప్రవర్తిస్తుందని అభినందిస్తున్నారు.



# వీరమల్లు ట్రైలర్ కోసం ఆత్రుత

పవన్ కల్యాణ్ హరిహర వీరమల్లు కోసం ఫ్యాన్స్ ఎంతగానో వెయిట్ చేస్తున్నారు. అనేక వాయిదాల తర్వాత జూన్ 12న మూవీ రిలీజ్ చేస్తున్నారు. కానీ ఇంకా ప్రమోషన్లు స్టార్ట్ చేయలేదు. ట్రైలర్ విడుదల కోసం ఫ్యాన్స్ నుంచి ఒత్తిడి వస్తోంది. ఇంకా పది రోజులే ఉంది.. ఇంకెప్పుడు రిలీజ్ చేస్తారంటూ ఫ్యాన్స్ ఒకింత అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నిర్మాత ఏఎం రత్నం ట్రైలర్ రిలీజ్ డేట్ మీద క్లారిటీ– ఇచ్చారు. ఫ్యాన్స్ ఆవేదన నాకు తెలుసు. వారు ఎంతగానో వెయిట్ చేస్తున్నారు. కానీ సెకండ్ హాఫ్ లో సీజీ వర్క్ చాలా పెండింగ్ ఉంది. ఆ పనులు స్పీడ్ గా సాగుతున్నాయి. అతి త్వరలోనే వాటిని కంప్లీట్ చేసి రిలీజ్ చేస్తాం అన్నారు ఆ పనులన్నింటినీ దృష్టిలో పెట్టుకునే సినిమా రిలీజ్ డేట్ ను ప్రకటించాం. పోస్ట్ ప్రొడక్షన్ పనులకు టైమ్ పడుతుంది' అంటూ నిర్మాత చెప్పారు. చూస్తుంటే రెండు మూడు రోజుల్లో ట్రైలర్ రిలీజ్ చేసే అవకాశాలు ఉన్నాయి. పవన్ కల్యాణ్ కూడా ప్రమోషన్లలో పాల్గొనేందుకు డేట్స్ కేటాయించాడంట. రెండు కీలక ఇంటర్వ్యూలు, మూడు భారీ ఈవెంట్లు ప్లాన్ చేస్తున్నట్టు– తెలుస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో వస్తున్న ఈ సినిమా కోసం తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా ఈవెంట్లు ప్లాన్ చేస్తున్నారని టాక్.



# నా వ్యాఖ్యలు వక్రీకరిస్తే చేసేదేమీ లేదు

## నటుడు రాజేంద్ర ప్రసాద్

సీనియర్ నటుడు రాజేందప్రసాద్ నటించిన తాజా చిత్రం 'షష్టిపూర్తి' 'లేడీస్ –టైలర్' విడుదలైన 38 ఏళ్ల తర్వాత ఆయన, అర్చన ప్రధాన పాత్రల్లో ఈ చిత్రంలో నటించారు. పవన్ ప్రభ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా మే 30న ప్రేక్షకుల ముందుకువచ్చింది. తాజాగా ఈ టీమ్ సక్సెస్ మీట్‌ను నిర్వహించింది. అందులో రాజేందప్రసాద్ మాట్లాడుతూ.. తాను ఎప్పుడూ సరదాగా ఉంటానని అన్నారు. ఇళయరాజా పుట్టినరోజు నాడు ఈ సినిమా సక్సెస్ మీట్ నిర్వహించడం నాకెంతో ఆనందంగా ఉంది. ఆయనకు నేనంటే ఎంతో అభిమానం, ప్రేమ. ఈ మధ్య కొన్ని కార్యక్రమాల్లో నేను మాట్లాడిన మాటలను కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారు. అది మీ సంస్కారం మీద ఆధారపడి ఉంటుంది. వాటిని తప్పుగా అర్థం చేసుకోవడం మీ ఖర్మ. నేనైతే ఇలానే ఎప్పుడూ సరదాగానే ఉంటాను. మీడియాను నా కుటుంబంగా భావిస్తాను. నన్ను మీరంతా అన్నయ్య అని పిలవడం నా అదృష్టం అన్నారు. ఈ మధ్య ఓ కార్యక్రమంలో నేను పరిచయం చేసిన హీరోయిన్, యాక్టర్ గురించి సరదాగా మాట్లాడాను. వాటిని తప్పుగా అనుకున్నారు. నేను ఇలానే ఉంటాను. ఎందుకంటే అన్నయ్యను కాబట్టి. పెళ్లిపుస్తకం నుంచి షష్టిపూర్తి వరకూ కెరీర్ సక్సెస్‌ఫుల్‌గా నడిచింది. మీ అందరూ ఈ సినిమాను అదరించినందుకు ధన్యవాదాలు. మనం నటించే సినిమాల్లో మనం కనిపించకూడదు.. పాత్రలే కనిపించాలి. నాతో వర్క్ చేసిన నటీనటులంతా నాతో సరదాగానే ఉంటారు. అందులో తప్పేం లేదు అని రాజేంద్ర ప్రసాద్ చెప్పారు. ఎన్నో భిన్నమైన పాత్రల్లో నటించే అవకాశం వచ్చింది. అది దేవుడిచ్చిన వరం. నిజ జీవితంలో సవాళ్లను ఎలా ఎదుర్కొంటామో.. సినిమాల్లోని పాత్రల్లో వచ్చే వాటిని కూడా ఎదుర్కోవాలి. అది ఆర్టిస్టుల బాధ్యత. షష్టిపూర్తిలో నా బాధ్యతను నిర్వర్తించాను. మీరంతా ఆదరించారు. ఇలాంటి పాత్రలే చివరి శ్వాస వరకూ చేయాలని కోరుకుంటాను. నాపై అభిమానం చూపుతున్న అందరికీ పాదాభివందనం అని తెలిపారు.



# కాలానుగుణంగా నటులు మారాల్సిందే: విద్యాబాలన్

బాలీవుడ్ నటి విద్యా బాలన్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి 22 సంవత్సరాలు అయినా.. ఇప్పటికీ తనదైన అభినయంతో వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకుల మనసులను గెలుచుకుంటూ వస్తున్నది. హిందీతో పాటు- బెంగాళీ, మలయాళం, తమిళ భాషల్లోనూ తన ప్రతిభను చాటిన ఆమె.. 2019లో తెలుగు సినీరంగంలోకి 'ఎన్టీఆర్: కథానాయకుడు' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ప్రస్తుతం సుధీర్ బాబు హీరోగా తెరకెక్కుతున్న 'జటాధర' అనే సినిమాలో ఓ ముఖ్యపాత్రలో కనిపించనున్నారు. విద్యా బాలన్ తన అభిప్రాయాలను కూడా నిర్భయంగా వ్యక్తపరుస్తూ వస్తుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. సినీ పరిశ్రమలో మార్పులు అనివార్యమని, కాలానుగుణంగా నటీనటులూ మారాలని ఆమె సూచించారు. ముఖ్యంగా హీరోయిన్లు అవకాశాలను బట్టి తమను తాము కొత్తగా ఆవిష్కరించుకుంటూ ఉండాలి అని అభిప్రాయం వ్యక్తం చేశారు. అప్పడే వారు దీర్ఘకాలం పరిశ్రమలో కొనసాగగలరని.. లేకపోతే అభిమానులకు దూరవుతారని.. ఫేడవుట్ అవుతారని స్పష్టం చేశారు. తన వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడుతూ, చిన్నతనంలో తాను చాలా అల్లరి చేసేవాడినని, రాత్రిళ్లు మేలుకొని ఉండటం తన అలవాటని, ఆ అలవాటు-ను విడిచిపెట్టడం పెద్ద సవాలుగా మారిందని చెప్పారు. సినిమాలు తన జీవితంలో కీలకపాత్ర పోషించాయని, అవే తనను పూర్తిగా మార్చేశాయని వెల్లడించారు. పెళ్లి తర్వాత కూడా సినిమాలలో కొనసాగడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు. ఇదిలా ఉండగా.. విద్యా బాలన్ చివరిసారిగా భూల్ భూలైయా 3 మూవీలో కనిపించారు.



# అందాల బ్యూటీ

టాలీవుడ్‌లో దశాబ్ద కాలం క్రితం ముకుందా, ఒక లైలా కోసం సినిమాలతో పరిచయం అయిన ముద్దుగుమ్మ పూజా హెగ్డే. తక్కువ సమయంలోనే ఈ అమ్మడికి అల్లు అర్జున్‌తో 'డీజే' సినిమాలో నటించే అవకాశం దక్కింది. మొదటి రెండు సినిమాల్లో పద్ధతిగా, సాంప్రదాయబద్ధంగా కనిపించిన పూజా హెగ్డే డీజే సినిమాలో మాత్రం దుమ్ము దులిపేసింది. బికినీ ట్రీట్‌తో పాటు, హీరోతో రొమాంటిక్ సీన్స్, స్కిన్ షో ఇలా అన్నింటిని డీజే సినిమాలో చూపించడం ద్వారా అభిమానులను సొంతం చేసుకుంది. డీజే సినిమాలో ఈమె పోషించిన పాత్రతో టాలీవుడ్‌లో ఒకే సారి బిజీ అయింది. దాదాపు ఐదు.. ఆరు ఏళ్ల పాటు బిజీ బిజీగా మారింది. వరుస సినిమాలు చేసింది. తెలుగులోని దాదాపు అందరు యంగ్ స్టార్ హీరోలతో సినిమాలు చేయడం ద్వారా స్టార్ హీరోయిన్ ఇమేజ్‌ను సొంతం చేసుకుంది. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్.. నటన పరంగా మంచి మార్కులు దక్కించుకున్న పూజా హెగ్డే తక్కువ సమయంలోనే ఎక్కువ పెద్ద సినిమాలు చేసింది. తెలుగుతో పాటు ఇతర భాషల్లోనూ ఈమె సినిమాలు చేసింది. తెలుగులో ఈమె హీరోయిన్‌గా ఈ మధ్య కాలంలో కనిపించడం లేదు. కానీ ఇతర భాషల్లో ఈ అమ్మడు నటించే అవకాశాలు దక్కించుకుంటుంది. తెలుగులో రీ ఎంట్రీ కోసం తాపత్రయం చూపుతున్న పూజా హెగ్డేకు తిరిగి ఆఫర్లు దక్కే పరిస్థితి కనిపించడం లేదు. కానీ కోలీవుడ్‌లో మాత్రం ఈ అమ్మడు బిజీగా ఉంది. సినిమాలతో సంబంధం లేకుండా సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉండే పూజా హెగ్డే తాజాగా తన ఫ్యామిలీ పిక్‌ను షేర్ చేసింది. సన్నిహితులతో కలిసి వెజ్ బార్బెక్యూ ట్రీట్‌ను ఎంజాయ్ చేసింది. చెఫ్ ప్రహ్లాద్ హెగ్డేతో కలిసి అంటూ ఈ ఫోటోను షేర్ చేసింది. ఫోటోలో పూజా హెగ్డే చాలా ఉల్లాస భరితంగా, ఉత్సాహంగా కనిపిస్తుంది. సన్నిహితులతో పూజా హెగ్డే ఉన్న ఈ ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియాను షేక్ చేస్తుంది. ఈ అందాల బ్యూటీ బార్బెక్యూ ట్రీట్ ఫోటో అందరి దృష్టిని ఆకర్షించడం తో పాటు, ఫోటోలో ఉన్నది ఎవరు అంటూ చర్చకు తెర తీసింది.


Printed, Published and Owned by **K. SUDHAKAR,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 8-4-25, 2-32/1, MUTHANNAPET, BEJJANKI , DACHARAM, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SUDHAKAR. RNI NO : TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

# వెన్నుపోటు దినం కార్యక్రమం పై పోస్టర్ ఆవిష్కరణ



## నాలుగో తేదీ జరగనున్న వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి మండల పార్టీ అధ్యక్షులు కె ఆర్ వెంకటరెడ్డి

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** గంగాధర నెల్లూరు:వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి, రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి , నియోజకవర్గ ఇన్చార్జ్ కృపాలక్ష్మి సారథ్యంలో జీడి నెల్లూరు మండల కేంద్రంలో ఈనెల నాలుగవ తేదీ కూటమి ప్రభుత్వం మోసపూరిత హామీలపై నిరసనగా జరగనున్న వెన్నుపోటు దినంపై సోమవారం మండల కేంద్రంలోని రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కె ఆర్ వెంకటరెడ్డి, నాయకులు ముని రాజారెడ్డి, గుణశేఖర్ రెడ్డి, చిన్నమ రెడ్డి, సురేంద్ర రెడ్డి, నియోజకవర్గ యువత అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి, ఏకాంబరం, గోవిందరెడ్డి,వేలు, వెంకటేష్ రెడ్డి, హరి ప్రసాద్ రెడ్డి, బాలసుబ్రమణ్యం రెడ్డి, వేల్కూరు కుట్టి, రూప కుమార్ రెడ్డి, ఢిల్లీ కుమార్, జగదీష్ , భానుచంద్రారెడ్డి, బాలాజీ రెడ్డి, కేశవరెడ్డి, వరప్రసాద్, విష్ణు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం మన్సాన్పల్లిలో శ్రీవివేకనంద విద్యాలయ పాఠశాల లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు... ఈ యొక్క కార్యక్రమం లో మొదటగా ఈ పాఠశాలను నిర్మించిన మనసనపల్లి వాస్తవ్యులు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సామ ధన్పల్ రెడ్డినీ ఘనంగా సత్కరించడం జరిగింది... అలాగే ఆ పాఠశాల లో వివిధ తరగతుల కు పాఠాలు బోధించిన టీచర్ లకు(రాజు రెడ్డి,ముత్యం, పాండు, బాల కృష్ణ,శేఖర్ రెడ్డి, శంకర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రాము నాయక్,విజయ, రజితలకు ) కూడా సన్మానించడం జరిగింది ..ఇందులో బాగంగా చిన్న పెద్ద తరగతుల పాఠశాల విద్యార్థుల పూర్తి సహకారం తో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు శ్రీ వివేకానంద విద్యాలయ మనసనపల్లి ఎక్స్ రోడ్డు విద్యార్థినీ విద్యార్థులు. ప్రధానోపాధ్యాయులోని ఘనంగా సన్మానించి అనంతరం విద్యార్థులు ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



## గ్రామ గ్రామాన జెండా పండుగలు

**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 2 :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ప్రభుత్వ కార్యాలయంలో జెండాలను ఎగరవేశారు. గ్రామ గ్రామాన ప్రజలు ఘనంగా నిర్వహించారు. నారాయణ పేట జిల్లాలోని మరికల్ సిఐ కార్యాలయంలో జాతీయ జెండాను మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎగరవేశారు. అదేవిధంగా మరికల్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై రాములు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు. మరికల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల స్పెషల్ ఆఫీసర్ శైలేష్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు. మరికల్ గ్రామీణ గ్రంథాలయం వద్ద గ్రంథ పాలకులు మల్లికార్జున ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాన్ని ఎగురవేశారు. మరికల్ మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయ వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండాలను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మరికల్ మండల తాసిల్దారు అనిల్ కుమార్, ఎంపీడీవో కొండన్న, ఎంఈఓ మనోరంజని, మరికల్ మండల వ్యవసాయ శాఖ అధికారి రహిమాన్, మరికల్ మండల మహిళా సమైక్య అధికారి చెన్నప్ప, మరికల్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగరవేశారు. మరికల్ మండల పరిధిలోని జిన్నారం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగరవేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణ పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి, గొల్ల కృష్ణయ్య, హరీష్ కుమార్, రామకృష్ణారెడ్డి, గొల్ల రాజు, బొంత మొగులయ్య, ఎల్. రాములు,, అదేవిధంగా ధన్వాడ, నర్వ, నారాయణ పేట, మక్కల్, తదితర మండలాల్లో ప్రభుత్వ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### జెండాని ఆవిష్కరించిన పంచాయతీ కార్యదర్శి బి.స్వరూప్ కుమార్



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** 11వ తెలంగాణ ఆవిర్భవన దినోత్సవం సందర్భంగా కొండారెడ్డిపల్లి గ్రామపంచాయతీలో జెండా కార్యక్రమం చేయడం జరిగింది. అందులో పాల్గొన్న కొండారెడ్డిపల్లి పంచాయతీ కార్యదర్శి బి. స్వరూప్ కుమార్,కారోబార్ రాజు, మాజీ సర్పంచ్ పోలేపోగు రాజు, మాజీ డిప్యూటీ సర్పంచ్ పెబ్బే శివకుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ కుమ్మరి శేఖర్ అంగన్వాడి టీచర్ జగదీశ్వరి బాయ్ ఆశ వర్కర్ సుజాత సూరం పార్వతమ్మ త్రిప్పిశెట్టి సుదర్శన్ కుమ్మరి సత్యనారాయణ బుర్రి మల్లేష్ గౌడ్, కానం ప్రేమ్ కుమార్ గౌడ్, కుమ్మరి దశరథ్, వట్టెల లింగం, ఏర్పుల లింగం, బండ మల్లేష్, గౌతపురం శ్రీకాంత్, ఆకుల నాగయ్య, హంసమ్మ, కావాలి పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు

# జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన డిప్యూటీ తాసిల్దార్



- పెద్దపులి నాగారం గ్రామంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- అమరవీరుల త్యాగఫలమే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నవత

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా.. మహేశ్వరం డిప్యూటీ తాసిల్దార్ నవత జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం మాట్లాడుతూ.... అమరవీ-రుల త్యాగఫలమే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం 1969 కంటే మొదటి దశ నుంచి 1200 మంది తెలంగాణ అమరవీరుల త్యాగపల పోరాటంతో 2014 జూన్ రెండున తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది, అని డిప్యూటీ తాసిల్దార్ నవత తెలియజేశారు... ఈ యొక్క కార్యక్రమంలో... పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్, బండారి లింగం ముదిరాజ్,పంచాయతీ కార్యదర్శి రామకృష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పల్నాటి యాదయ్య, మాజీ వార్డు సభ్యులు గాజులపల్లి నరసింహ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జిల్లా పరిషత్ హై స్కూల్ చైర్మన్, పల్నాటి అశోక్ మాజీ వార్డ్ సభ్యులు, ఆయిలా శివకుమార్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అమీర్పేట రాములు, ఆయిల యాదయ్య గౌడ్, గ్రామపంచాయతీ కారోబార్ సురేష్,అంగన్వాడి టీచర్స్ మరియు గ్రామస్తులు గ్రామపంచాయతీ సిబ్బంది ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

## జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాల్లో సత్తా చాటిన చిట్యాల స్ఫూర్తి

**నేటి సాక్షి - మేడిపెల్లి దుమాల అనీల్ జూన్ 2 :** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన చిట్యాల శంకరయ్య సుజాత గార్ల కూతురు చిట్యాల స్ఫూర్తి జేఈఈ అడ్వాన్స్ 2025 పరీక్ష ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి సుదిప్తి పాసై మండలానికె ఆదర్శంగా నిలిచారు వరుసగా జేఈఈ అడ్వాన్స్ ర్యాంక్ 2270 జేఈఈ మెయిన్స్ ర్యాంక్ 89.10 ఎంసెట్ ర్యాంక్ 6151 అర్హత సాధించి ఆదర్శంగా నిలిచారు స్ఫూర్తి మాట్లాడుతూ కష్టపడితే సాధించలేనిది అంటూ లేదు రోజుకు 12 నుంచి 14 గంటలు కష్టపడ్డాను అన్నారు నన్నింతగా ప్రోత్సహించిన తల్లిదండ్రులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



## ఘన సన్మానం

### ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప హస్తకళా అభివృద్ధి సంస్థ చైర్మన్ కు ఘన సన్మానం



**నేటి సాక్షి తిరుపతి జిల్లా)(బాదూరు బాల) :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో ఆంధ్ర ప్రదేశ్ హస్తకళ అభివృద్ధి సంస్థ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ చంద్రశేఖర్ (చందు)పుష్పగుచ్ఛాలు అందించి దుశ్శాలవతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా గురువర్యులు ఆరోగ్య సంస్థ నిపుణులు, ప్రధాత డాక్టర్ పసుపు లేటి హరిప్రసాద్ మనసున్న మనిషి నిరాడంబరుడు నిగర్వి సహనశీలి సేవా తత్పురుషుడు ఆధ్యాత్మిక సంపన్నుడు ప్రత్యేకించి కలియుగ ప్రత్యక్ష మైనటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి యొక్క దివ్య అనుగ్రహం పొందినటువంటి డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ కు ఆ భగవంతుని ఆశీస్సులు ఆయనకు మెండుగా అందించాలని కోరుతున్నట్లు తెలిపారు

# బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహోత్సవం



## ఘనంగా శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహోత్సవం- పాల్గొన్న శ్రీరాములు అందెల

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామంలో ఈరోజు శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహోత్సవం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై బీరప్ప స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ బీరప్ప స్వామి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు జోరాల ప్రభాకర్ మరియు రావుల మల్లేష్ కలిసి శ్రీరాములు ని ఘనంగా ఆహ్వానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ సీనియర్ నాయకులు పెరాల శేఖర్ జి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీరకర్ణ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి, బంగారు అనిత ప్రభాకర్, గూడెపు ఇంద్రసేన, దడిగ శంకర్, బిజెపి మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు నవారు శ్రీనివాస్ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గడ్డం వెంకటేష్, కొంతం ప్రకాష్ రెడ్డి, సంపత్ రెడ్డి, భార్గవ్ రెడ్డి, గుండె నాగార్జున, దొడ్డి శ్రీశైలం, క్యారగారి అరవింద్, గడ్డం గణేష్, గడ్డం మధుతేజ, మీర్పేట్ మాజీ కార్పొరేటర్లు నీలా రవి నాయక్, చెవ్వ శ్రవణ్ కుమార్, రవి నాయక్, బిజెపి సీనియర్ నాయకులు గాజుల మధు, నిమ్మల రవికాంత్ గౌడ్, అంకంగారి రవి గౌడ్, బిట్టు, మురళీధర్ రెడ్డి, బిజెపి, బీజేవైఎం నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...

మంగళవారం
3 జూన్ 2025



# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

## పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్







**నేటి సాక్షినారాయణపేట, జూన్ 2:** ఎండి సి ఏ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్ జిల్లా అండర్ 19 వన్డే క్రికెట్ మ్యాచ్ ను ప్రారంభించిన: జిల్లా ఎస్పీ విద్యార్థులు చిన్నతనం నుండే చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడల వల్ల శారీరక దారుఢ్యంతో పాటు లీడర్షిప్ లక్షణాలు పెంపొందుతాయని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం ఐపీఎస్ అన్నారు.మహబూబ్నగర్ డిస్టిక్ క్రికెటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ లీగ్ పోటీలను, అంతర్ జిల్లా అండర్ 19 వన్డే మ్యాచ్ లో నాగర్ కర్నూల్ మరియు నారాయణపేట జట్లు పాల్గొనగా సోమవారం ఉదయం జిల్లా ఎస్పి యోగేష్ గౌతమ్ గారు మినీ స్టేడియం గ్రౌండ్లో ప్రారంభించి, కొంతసేపు క్రికెట్ బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అనంతరం ఎస్పీ గారు మాట్లాడుతూ... విద్యార్థులు ఆటలు ఆడటం వల్ల శరీర దారుఢ్యాన్ని పెంచడానికి మరియు ప్రాంతాల మధ్య సమన్వయం కొరకు స్నేహభావం పెంపొందించేందుకు ఉపయోగ పడతాయన్నారు. జిల్లా వైద్యాధికారి చంద్రమోహన్ గారు పాల్గొని నారాయణపేటలో ఈ సెలక్షన్ పోటీలు నిర్వహించడానికి సహకరించిన ఎండీసీఏ కార్యదర్శి రాజశేఖర్ గారికి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వర్లు మరియు ట్రైనీ ఎస్ఐ రేవతి, వెంకటేష్ శెట్టి మరియు పరిశీలకులు మహమ్మద్ మక్తర్ అలీ ,కోచ్ రమణ, సేవా భారతి శ్రీనివాస్ గౌడ్, కోచ్ అజయ్ కుమార్ ,చెన్నారెడ్డి, కోటి రవి ,అత్తర్ పాషా తదితరులు పాల్గొన్నారు. ప్రతిభ కనపరిచిన వారిని జిల్లా స్థాయి లో ఎంపిక చేస్తారు.

# సాధించుకున్న రాష్ట్రాన్ని ఆగము కాని వద్దు

## మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పిలుపు



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 2:** ఎందరో బలిదానాలు కేసీఆర్ గారి పోరాటం ద్వారా సాధించుకున్న రాష్ట్రాన్ని ఆగంకానీవద్దని మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ చౌరస్తా మరియు యాదవ్ నగర్ చౌరస్తాలో జాతీయ జెండా మరియు పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ పదేండ్లు కేసీఆర్ పాలనలో దేశంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి చేయించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వంది అని ఆయన తెలిపారు అనివర్గాల ప్రజల సంక్షేమం కోసం పదేండ్లు కేసీఆర్ కృషి చేస్తే కాంగ్రెస్ పార్టీ అధికారం కొచ్చి ఏడాదినరలో అనివర్గాల ప్రజల ఆశలపై నీళ్లు చల్లడం జరిగిందన్నారు ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టకుండా కలయాపన చేయడం జరుగుతుందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా తెలంగాణ వాదులు అందరూ ఏకమై ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన రీతిలో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అమరవీరుల ఆశయాలను ఒక బిఆర్ఎస్ పార్టీ మాత్రమే నెరవేరుస్తుందని ఈ విషయాన్ని మనం ప్రజల వద్దకు తీసుకుపోవాల్సిన అవసరం ప్రతి కార్యకర్తకు ఉందని అందుకు అనుగుణంగానే ప్రతి కార్యకర్త ముందుకు వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ పి నరసింహ గౌడ్ కె రాజేష్ గౌడ్ పార్టీ అధ్యక్షుడు ఏ మహిపాల్ రెడ్డి పట్టణ పార్టీ అధ్యక్షుడు జుట్ల చిన్న అనుమంతు మక్తల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు అన్వర్ హుస్సేన్ జగ్గాలి రాములు మొగిలప్ప బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజుల ఆసిరెడ్డి గుడిగండ్ల నర్సిరెడ్డి జి నరసింహారెడ్డి జుట్ల శంకరు మామిళ్ళ అమ్రేష్ శివారెడ్డి ఉప్పరి రఘు సురేషు వన్నెకారి రాజు బండారి ఆనందు ఎలిగండ్ల బాలప్ప మారుతి గౌడ్ పూజారి కురుమయ్య తిరుపతయ్య సాదిక్ సత్యనారాయణ గౌడ్ శ్రీధర్ కురువ నరసింహులు అశోక్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి శ్రావణ్ కుమార్ శ్రీనివాస్ రెడ్డి శేఖర్ రెడ్డి నరసింహ యాదవ్ సత్య రెడ్డి జయరాం రెడ్డి ల మనన్ మమిల్ల అమ్రేష్ ఎన్ బి నాయుడు కర్యం అంజనేయులు కృష్ణ యాదవ్ వెంకటేష్ వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మామిడి రైతులకు అండగా నిలవండి-గిట్టుబాటు ధరను కల్పించండి

- **తోతాపురిని పరిశ్రమలు కొనుగోలు చేసేవిధంగా చర్యలు చేపట్టండి**
- **అధికారులకు సూచించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల):** మామిడి సీజన్ నేపథ్యంలో మామిడి రైతులకు అధికారులు అండగా నిలవాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు సోమవారం ఓ ప్రకటనలో సూచించారు. అదే సమయంలో తోతాపూరి మామిడిని పరిశ్రమలు కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని, అన్నదాతలకు గిట్టుబాటు ధర కల్పించి, ఆదుకోవాలని ఆదేశించారు.ధరల పతనంతో మామిడి రైతులు దిగాలు అనే వార్త కథనం పై ఆయన స్పందించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మామిడి రైతుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తుందని చెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., చిత్తూరు పార్లమెంటులో మామిడి బోర్డ్ ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మామిడి రైతుల శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తుండడం అభినందనీయమన్నారు. మామిడి సీజన్లో మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించే అంశం పై ఇప్పటికే పలుమార్లు ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి, ఆ దిశగా.., దిశా నిర్దేశం కూడా చేసినట్లు ఆయన వివరించారు. అయితే సమీక్షా సమావేశాల సందర్భంగా తీసుకున్న నిర్ణయాలకు కట్టుబడి.., వాటిని తూచా తప్పకుండా అధికారులు అమలుపరచడం ద్వారా మామిడి రైతులకు మేలు చేసిన వారి మవుతామని అభిప్రాయపడ్డారు. అలా కాదని, అలసత్వం వహిస్తే సమస్య ఉత్పన్నమవుతుందనే విషయాన్ని జిల్లా యంత్రాంగం గ్రహించాలన్నారు. మామిడి రైతుల విషయంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించి, వారికి న్యాయం చేయాలని తెలియజేశారు. అప్పుడే ప్రభుత్వ ఆశయం కూడా నెరవేరుతుందని , మామిడి రైతుల కష్టానికి ఫలితం దొరుకుతుందన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.



# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుక



## కొండాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుక

**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** సోమవారం తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా సోమవారం కేటి దొడ్డి మండల పరిధిలోని కొండాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం. ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ : ఎన్నో పోరాటాల తర్వాత తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని. రాష్ట్ర సాధనకోసం 1969 నుండి పోరాటాన్ని ప్రారంభిస్తే 2014లో ఆ కల నెరవేరిందని... అంటే నాలుగు దశాబ్దాలకుపైగా పోరాట పలితమే ఇప్పుడున్న తెలంగాణ రాష్ట్రం. అని అన్నారు. అనంతం విద్యార్థులకు నోట్స్ బహుమతిగా అందజేశారు అనంతరం 10 తరగతి ఫలితాల్లో కేటి దొడ్డి మండలంలో కొండాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మొదటి రిజల్ట్ రావడంపట్ల హర్షం వ్యక్తంచేశారు తోటి ఉపాధ్యాయులను అభినందించారు రాబోయే విద్యా సంవత్సరంలో కూడా ఉపాధ్యాయులు తమ వంతు కృషి తో విద్యార్థులకు పాఠాలు బోధించి ఈ సారి గద్వాల్ జిల్లా లో కొండాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొదటి రిజల్ట్ వచ్చే విధంగా విద్యార్థులను సిద్దం చేయాలి అని తెలంగాణ ఆవిర్భావ సందర్భంగా అన్నారు. జూన్ 6 నుంచి బడి బాట కార్యక్రమం జూన్ 6 నుంచి కొండాపురం గ్రామంలో బడి బాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రధానోపాధ్యాయులు ప్రకటన చేశారు జూన్ 12 నుంచి పాఠశాలల రీ ఓపెన్ అవుతున్నా సందర్భంగా విద్యార్థులకు మోటివేషన్ చేస్తూ బడి బయట ఉన్న పిల్లలను పాఠశాలలో చేర్పించే విదంగా ఈ కార్యక్రమం ఉంటుంది అని అన్నారు మందుబాబులకు హెచ్చరిక కొండాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో కాంపౌండ్ లో కొందరు ఆకతాయిలు చికెన్ మందు తాగి కూర్చున్న దగ్గర నే సీసాలు పాఠశాల గదిలో తలుపుల పక్కన పడేసి పగలగొడుతున్నారు అని ఆదివారం సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది దీనిపైన స్పందిస్తూ : తప్పకుండా గా పాఠశాల ఆవరణంలో కాంపౌండ్ లో ఎవరైనా సరే చికెన్ మందు తాగినట్టు కనబడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ గారికి ఎస్ఐ గారికి ఫిర్యాదు చేస్తామని మందుబాబులకు హెచ్చరిక జారీ చేశారుఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు సి ఆర్ పి ఎఫ్ యుగంధర్ పాపయ్య పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు

# 100 కిలోల నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 2:** నారాయణపేట జిల్లా మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మరికల్ మండల కేంద్రానికి చెందిన 1)జి. శ్రీనివాసులు మరియు 2)ధన్వాడ మండలం, హనుమాన్ పల్లి గ్రామానికి చెందిన డొంకాల వెంకటయ్య అనే వ్యక్తులు మరికల్ లోని కుమ్మరి వాడలో శ్రీనివాసులు కు చెందిన ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచి నకిలీ పతి విత్తనాలు నిల్వంచి ప్రజలకు అమ్ముతున్నందున పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్ మరికల్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి 100 కేజీల నకిలీ పతి విత్తనాలను పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించి వ్యవసాయ అధికారి షేక్ మీహిజర్ రెహమాన్ పంచనామా అనంతరం శ్రీనివాసులు, వెంకటయ్య ల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రాము తెలిపారు. మరికల్ పోలీస్ స్టేషన పరిధిలో ఎవరైనా రైతులకు నకిలీ, కాలం చెల్లిన పత్తి విత్తనాలు, నాసిరకం ఎరువులను అమ్మిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై హెచ్చరించారు.

# మహేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**నేటిసాక్షి. కొడిమ్యాల 02. జూన్ :**కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన దాదాపు 30 మంది యువకులు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అందిస్తున్న ప్రజారంజక పాలనకు ఆకర్షితులై చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయడంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు.లి

# రాష్ట్ర సాధనలో ఉద్యమకారులదే ప్రధాన పాత్ర

## తెలంగాణ ఉద్యమంలో ఎంతో కీలక పాత్ర పోషించిన శ్రీకాంత్



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం :** తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారుల పాత్ర వెలకట్టలేనిదని తెలంగాణ అసైన్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్. కొనియాడారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా మలి విడత ఉద్యమకారులను ఉద్దేశించి.మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఏర్పడిన పార్టీలకు అతీతంగా ఉంటూ రాష్ట్రాన్ని సాధించేవరకు వేలాది మంది ఉద్యమకారులు రాష్ట్ర సాధన కోసం తమ వంతుగా కృషి చేశారని గుర్తు చేశారు. ముఖ్యంగా మన ప్రాంతంలో సామాన్య ప్రజల నుంచి మేధావుల వరకు అన్ని వర్గాల ప్రజలు ఉద్యమంలో పాల్గొని తమదైన పాత్రను పోషించారు. ఉద్యమంలో భాగంగా కొందరు జైలుకు వెళ్లారని, పోలీసులు కేసులు పెట్టారని, సీమాంధ్రలో బెదిరింపులకు దిగిన భయపడకుండా రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు చేసిన పోరాటం తీరు నేటి యువతకు ఆదర్శనీయమని గుర్తు చేశారు. సకల జనుల సహకారంతో స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని, ఇందులో ఉద్యమకారులు మొదటి వరుసలో ఉంటారని అభిప్రాయపడ్డారు. అని చిక్కిరి శ్రీకాంత్ తెలియజేశారు

# ఘనంగా జండా ఆవిష్కరణ



**నేటి సాక్షి, కొడిమ్యాల 02.జూన్ :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం. కొడిమ్యాల మండ కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం. మండల వ్యవసాయ కార్యాలయం ముందు. జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన తాసిల్దార్ కిరణ్ కుమార్. వ్యవసాయ అధికారిని పర్లపల్లి జ్యోతి. జూన్ 2 నా ప్రతి సంవత్సరం జరుపుకునే జాతీయ పతాక ఆవిష్కరణ వేడుకలు మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి. సింగిల్ విండో చైర్మన్ రాజా నర్సింగ్ రావు మల్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలువేరి నారాయణ. మాజీ సర్పంచులు. ఎంపీటీసీలు. వార్డ్ మెంబర్లు. మండల అధికారులు రాజకీయ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుక

### జాతీయ జెండాను ఆవిష్కరణ చేసిన జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ, మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ..మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్.మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గంజిపేట్ శంకర్... కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు.. అనంతరం సరితమ్మ మాట్లాడుతూ బానిస సంకెళ్లను నుంచి విముక్తి ప్రసాదించి.60 ఏళ్ల స్వరాష్ట కలను సహకారం చేసిన మన తెలంగాణ తల్లి సోనియామ్మ,రాహుల్ గాంధీ సూచనలతో పదేళ్లు కల్వకుంట్ల కుటుంబం చేతిలో బందిగా వున్న మన తెలంగాణ రాష్టాన్ని విముక్తి కలిగించిన మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ల సారధ్యంలో అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, తాలుకా, పట్టణ, ఆయా మండలాల మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి రూరల్ మండలం లింగేశ్వర నగర్ గ్రామానికి చెందిన నజీర్ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు ఆ సమాచారాన్ని తెలుసుకుని ఆ గ్రామ సర్పంచ్ ముసుకు కోటీశ్వరరావు నిరుపేద కుటుంబానికి చెందిన నజీర్ కుటుంబం సభ్యులను ఓదార్చారు అనంతరం 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ పదవి చేపట్టినప్పటి నుండి పంచాయతీ పరిధిలోని ఎవరు మృతి చెందిన మృతుని కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించే సాంప్రదాయానికి ఆనవాయితిగా మానవత్వం ఆ కుటుంబానికి నా శక్తిమేరకు సహాయ సహకారాలు అందజేస్తున్నట్లు తెలిపారు అందులో భాగంగా నజీర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి వారికి మనో ధైర్యాన్ని ఇస్తున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమం లో ఎంపిటిసిలు వార్డుసభ్యులు, గ్రామకమిటీ అధ్యక్షులు,తదితరులు పాల్గొని నివాళి అర్పించారు

# ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణి



**నేటిసాక్షి/మంగపేట :** మంగపేట మండలంలోని బుచ్చంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం గ్రామ పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, కార్యదర్శి సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాటూరి నాగయ్య ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులకు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాటూరి నాగయ్య మాట్లాడుతూ రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క బుచ్చంపేట గ్రామానికి 18 గృహాలను మంజూరు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ ప్రభుత్వం అగ్రగామిగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కారోబార్ మద్దెల లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి రాచకొండ సోమయ్య, మాజీ సర్పంచ్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ పల్లె శోభన్ బాబు, యూత్ నాయకులు ఎడ్ల నరేష్, జంగం భానుచందర్, సీనియర్ నాయకుడు గడ్డం శ్రీహరి, యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగెల్లి పరశురాం, నాలి రాంబాబు, కాటూరి నవీన్, గడ్డం పరమేష్, గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరులకు నివాళులు అర్పించిన సరితమ్మ



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని స్మృతి వనంలోని అమరవీరుల స్మారకస్థూపం వద్ద మరియు పాత బస్టాండ్ లోని 1969 తెలంగాణ ఉద్యమంలో నడిగడ్డ ప్రాంతాన్నికి చెందిన కొట్టం వేణుగోపాల రెడ్డి, పాశం సర్వారెడ్డి విగ్రహాలకు జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ...మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్ సీనియర్ సిటిజన్ ఫోరం నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు... అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు ఎన్నో పోరాటాల తర్వాత తెలంగాణ రాష్టాని సాధించుకున్నమని,1969 నుంచి పోరాట ఫలితంగా 2014 తెలంగాణ రాష్ట్ర ప్రజల కళ నెరవేరిందని,అప్పటి ఏఐసిసి అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీ చొరవ తో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందన్నారు...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, జిల్లా, తాలుకా, పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు. బీరెల్లి దానయ్య. టి ఎన్ ఎస్ ఎఫ్ ,రాష్ట్ర అధికార ప్రతినిధి. ఉప్పేర్ సుభాన్ 2 జూన్ గద్వాల ఈసందర్భంగావారుమాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర అవతరణ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ పండుగ.ఈరోజునహైదరాబాదుతోపాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అవతరణఉత్సవాలు జరుగుతాఇ జరుగుతాయని తెలిపారు. మండల స్థాయినుంచి రాష్ట్రస్థాయి వరకు వివిధ రంగాల్లో కృషి చేసిన వారికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ పురస్కారాలు అందించడం జరుగుతుంది అని అన్నారు.దశాబ్దాలుగా (1969 నుండి 2014వరకు) వివిధ దశలలో సాగిన తెలంగాణ ఉద్యమంలో వందలాది మంది ఆత్మహత్యలు చేసుకొన్నారు. ప్రత్యేక తెలంగాణ అంశంపై 2010లో శ్రీకృష్ణ కమిటీ ఏర్పాటై ఆరు ప్రతిపాదనలు చేసింది అనిఅన్నారు. ఆప్రతిపాదనలతో 2013, జూలై 30న ప్రత్యేక తెలంగాణ కొరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటి తీర్మానం చేయగా, 2013 అక్టోబరు 3న కేంద్ర మంత్రిమండలి ఆమోదం లభించగా... 2014, ఫిబ్రవరి 18న తెలంగాణ ఏర్పాటు బిల్లుకు భారతీయ జనతా పార్టీ మద్దతుతో లోకసభలో, ఫిబ్రవరి 20న రాజ్యసభ ఆమోదం పొందిందనీ అన్నారు.2014లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనను ఆదేశిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 (ఆంధ్రప్రదేశ్ విభజన బిల్లు, లేదా తెలంగాణ బిల్లు) ను ప్రవేశపెట్టింది అని అన్నారు.2014 మార్చి 1న బిల్లుపై రాష్ట్రపతి ఆమోదం లభించగా, 2014 జూన్ 2వ తేదీన దేశంలో 29వ రాష్ట్రంగా నూతనంగా అవతరించింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో, గువ్వల దీన్నే రంగస్వామి సాయికుమార్ నీలి పల్లిరాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల కోర్టులో జెండా ఆవిష్కరణ




**నేటి సాక్షి - కోరుట్ల :**తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, కోరుట్ల కోర్టు ఆరణంలో ఇంచార్జి జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా గౌరవ జడ్జి మాట్లాడుతూ %-% "తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎందరో అమరుల త్యాగాలు, సబ్బండ వర్గాల కృషి కారణమయ్యాయన్నారు. ఈ రాష్ట్ర ఫలాలను ప్రతీ పౌరుడూ అనుభవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి" అని అభిప్రాయపడ్డారు. తదనంతరం కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ మాట్లాడుతూ .."తెలంగాణ తొలి మరియు మలి ఉద్యమాల్లో ప్రాణత్యాగం చేసిన అమరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ, కళాకారులు, న్యాయవాదులు, ప్రజాస్వామిక వేత్తల పాత్ర ఎంతో ప్రాధాన్యత కలిగిందని" గుర్తు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలు తెలియజేస్తూ, మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు కస్తూరి రమేష్, ప్రధాన కార్యదర్శి కొంపల్లి సురేష్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీలు ఎండీ ఫసియుద్దీన్, సుతారి నవీన్, లేడీ రిప్రెసెంటేటివ్ అంబల్ల నాగ నిర్మల, లైబ్రరీ సెక్రటరీ మర్రిపల్లి గంగాధర్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు కడకుంట్ల సదాశివ రాజు, గోనే సదానంద్ నేత, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు రాసాభక్తుల రాజశేఖర్, ఊరడి నరేందర్, తదితర సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల పాత్ర మరువలేనిది

### జగిత్యాల పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు



**నేటి సాక్షి - జగిత్యాల :** జగిత్యాల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించరు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... జిల్లా ప్రజలకు పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం,అభివృద్ధి చెందడంలో రాష్టం కోసం జీవితాల్ని త్యాగం చేసిన అమరవీరుల పాత్ర ఎంతో ఉందని అన్నారు. సమాజం ప్రశాంత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ సిబ్బంది మనస్ఫూర్తిగా కర్తవ్య నిర్వహణ చేయాలని మరియు అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతగా పనిచేసి, రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయి లో జిల్లాకు మంచి పేరు, కీర్తి ప్రతిష్ట లు తీసుకురావాలని కోరారు. అనంతరం తెలంగాణ అమరవీరుల స్మారక స్తూపం వద్ద పుష్పాంజలితో నివాళులు ఘటించారు. ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పీ భీమ్ రావు, డిఎస్పి లు వెంకటరమణ, రఘు చందర్, రాములు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, ఇన్స్పెక్టర్ లు ఆరిఫ్ అలీ ఖాన్, వేణుగోపాల్ , కృష్ణ రెడ్డి, జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు,సిబ్బంది మరియు ఇతర సిబ్బంది హాజరయ్యారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
3 జూన్ 2025


# నాలుగు కోట్ల ప్రజల ఉద్యమ ఫలితమే తెలంగాణ రాష్ట్రం

## జాతీయ జండాను ఆవిష్కరించిన మండల అధ్యక్షులు గాలిపెల్లి మహేష్

**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** బుగ్గారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుగ్గారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్యఅతిధిగా సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొని జాతీయ జండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాలిపెల్లి మహేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు గారి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ సంక్షేమ శాఖ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆదేశాల మేరకు బుగ్గారం మండల మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఆ రోజుల్లో ఏ నాయకునికి లేని సిత్త శుద్ధి తెలంగాణ పట్ల కేవలం ఒక్క కెసిఆర్ మాత్రమె ఉండి ఈ తెలంగాణను నేను ఎట్లైన కాపాడుకోవాలి అని తెలంగాణ పట్ల అమితమైనా ప్రేమ, అవగాహన కల్గిన ప్రొపెసర్ జయశంకర్ ఆలోచనలు, సూచనలు తీసుకోని 2001 సంవత్సరంలో కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీని స్థాపించి ప్రజల్లోకి తెలంగాణ ఆవశ్యకత, అస్థిత్వం,మన వనరులు,



జరుగల్సిన అభివృద్ధి ప్రజాల్లోకి తీసుకెల్లి అనేక ఉ ద్యమాల ద్వారా పోరాడి తెలంగాణ సాధించి పధి సంవత్సరాలలో ఎనలేని అభివృద్ధి చేసారు అని మండల అధ్యక్షులు అన్నారు. ఇప్పుడు చూసుకుంటే కాంగ్రెస్ పాలనలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని అన్నారు. మండలంలో కాంగ్రెస్ ఇప్పుడు చేస్తున్న పనులు అయినా ప్రభుత్వ కార్యాలయాలు వాళ్ళు కొత్తగా తెచ్చింది ఏం లేదు అన్నీ గత బిఆర్ఎస్ ప్రభుత్వములో సాధించినవే అని తెలియాజేసారు. ఈ కార్యక్రమములో నాయకులు మాజీ ప్రజా ప్రతినిధిలు,మహిళాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

- కోరుట్ల మునిసిపాలిటి లో..'100 రోజుల కార్యాచరణ'కు శ్రీకారం
- మున్సిపల్ కార్మికుల సంఘటిత ర్యాలీ

**నేటి సాక్షి - కోరుట్ల :**తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని మునిసిపల్ కార్యాలయంలో జాతీయపతాక ఆవిష్కరణతో వేడుకలు ఘనంగా జరిగాయి.100 రోజుల కార్యాచరణ జెండా ఆవిష్కరణ అనంతరం, మునిసిపల్ కమీషర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన 100 రోజుల కార్యాచరణ కార్యక్రమాన్ని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ ప్రారంభించారు. అలాగే మునిసిపల్ కార్యాలయము నుండి కొత్త బస్టాండ్ వరకు 100 రోజుల ప్రణాళికా కార్యక్రమంపై ర్యాలీ, మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు.మెప్మ సిబ్బంది, కార్యాలయ సిబ్బందితో 100రోజుల ప్రణాళికా పై అవగాహన పై సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా శానిటేషన్ సిబ్బందికి పిపి కిట్స్ అందించారు. మెప్మ సిబ్బంది ఫుడ్ స్టాల్ ప్రారంభించారు.ఈ సందర్భంగా. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రోగ్రాం ని కోరుట్ల ప్రజలు విజయవంతం చేయాలని కోరారు.



దీనిలో భాగంగా మొదటి రోజు నుంచి తడి చెత్త పొడి చెత్త వేరు చేసే విధానం గురించి, ప్లాస్టిక్ నిషేధం, పబ్లిక్ టాయిలెట్ల వినియోగం, పరిసరాల పరిశుభ్రత, వనమహోత్సవం, భువన్ సర్వే, మహిళ సంఘాల పథకాలు మలేరియా డెంగ్యూ, డ్రై డే ఫ్రైడే, స్వచ్ఛత పోటీలు, మహిళా సంఘాల వివిధ కార్యక్రమాలు ఉ ఒంటాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్, మునిసిపల్ సిబ్బంది ,మెప్మ సిబ్బంది మహిళ సంఘాల సభ్యులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# దేవేందర్ గౌడ్ మరణంతో బిజెపిలో తీరని లోటు

## పార్థివ దేహాన్ని పై బిజెపి జెండా కప్పి నివాళులర్పించిన అందెల శ్రీరాములు

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల్ కటికపల్లి గ్రామ వాస్తవ్యులు బిజెపి సీనియర్ నాయకులు దేవేందర్ గౌడ్ ఈరోజు స్వర్గస్తులయ్యారు విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు నివాసానికి వెళ్లి దేవేందర్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీరాములు దేవేందర్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. దేవేందర్ గౌడ్ మరణించడం చాలా బాధాకరమని లేని లోటు పార్టీకి చాలా నష్టమని, పార్టీకి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, మండల బిజెపి మరియు బీజేవైఎం నాయకులు నివాళులు అర్పించారు.



# ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు పోటీలు

**నేటి సాక్షి-హన్మకొండ:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని "ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం" అంశం పై ఈ నెల జూన్ 5 న, వరంగల్ లోని కాకతీయ జూలోజికల్ పార్క్ లో ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ మరియు హన్మకొండ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ సంయుక్త ఆధ్వర్యలో అవగాహనా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ సంయుక్త కార్యదర్శి పిట్టల రవిబాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి మరియు వరంగల్ క్షేత్ర ముఖ్య అటవీ సంరక్షణాధికారి డి.భీమా నాయక్ ఐ.ఫ్.ఎస్, గౌరవ అతిథిగా హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, ఐ.ఏ.ఎస్, హన్మకొండ ఇంఛార్జి జిల్లా అటవీ అధికారి అనుజ్ అగర్వాల్, ఐ.ఫ్.ఎస్, మరియు కాకతీయ జూపార్క్ ఎఫ్.ఆర్.ఓ. మయూరి పాల్గొననున్నారు. ఈ ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా అవగాహనా నిమిత్తం ఆసక్తిగల పాఠశాల విద్యార్థులకోసం చిత్రలేఖనము, వ్యాసరచన మరియు వకృత్వ పోటీలను ఒకరోజు ముందు అనగా ఈ నెల జూన్ 4 వ, తేది ఉదయం గం.10:00 ని.ల నుండి మధ్యాన్నం గం.12:00 ని.ల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రతిభా పాఠవ పోటీలలో గెలుపొందిన మొదటి, రెండవ విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు, పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ అందజేస్తామన్నారు. హన్మకొండ ఫారెస్ట్ రేంజ్ అధికారిణి మయూరి ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ ఫౌండర్ ప్రెసిడెంట్ ఇందారం నాగేశ్వర్ రావు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. పోటీలో పాల్గొనే విద్యార్థులు రిజిస్ట్రేషన్స్ కొరకు తమ పేర్లను ఎఫ్.ఆర్.ఓ మయూరి మొబైల్ నెం. 8019919959 లేదా సంయుక్త




సెక్రెటరీ, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ రవిబాబు పిట్టల మొబైల్ నెం. 9849425271 లకు కాల్ చేసి నమోదు చేసుకోని సకాలంలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈసందర్భంగా అటవీ ఛాయా చిత్రాల ప్రదర్శన ఉంటుందని, అలాగే వన సేవ స్వచ్ఛంద సంస్థ కూడ ఈ కార్యక్రమ విజయంలో భాగస్వామ్య ముంటుందని ఈ సందర్భంగా తెలిపారు.

# జాతీయ జెండాను ఆవిష్కరణ చేసిన..



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జోగులాంబ గద్వాల కే టి దొడ్డి మండల కేంద్రంలోని మండల మహిళా సమైక్య కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలను పురస్కరించుకున్నా కే టీ దొడ్డి మండల మహిళ సమైక్య అధ్యక్షురాలు సి.సరిత మరియు మండల అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఏ పి ఎం.గోపాల్ కార్యాలయ సిబ్బందితో కలిసి జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు.. అనంతరం సరిత గారు మాట్లాడుతూ కే టి దొడ్డి మండల మహిళా సమైక్య అధ్యక్షురాలిగా ఎన్నుకుని మొదటి జెండా వందన కార్యక్రమం నా చేతుల మీద జరిగినందుకు చాలా ఆనందంగా ఉంది ఈ అవకాశం ఇచ్చిన మండల మహిళలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు. ఈ కార్యక్రమం లో మండల మహిళా సమైక్య సంఘం సభ్యులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అమరవీరుల స్తూపంనికి నివాళులు అర్పిస్తున్న..



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** సోమవారం గద్వాల పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర సలహాదారులు ఢిల్లీ అధికార ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి ఎంపీ మల్లు రవి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్ బి. యం సంతోష్ కలిసి స్మృతివనంలో అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళు లర్పించారు.ఢిల్లీ అధికార ప్రతినిధి, ప్రభుత్వ సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి కి, ఎంపీ మల్లు రవి గారికి, శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఎమ్మెల్యే ఘనంగా స్వాగతం పలికారు తెలంగాణ అమరవీరులకు రెండు నిముషాలు మౌనం పాటించారు జరిగినది అనంతరం గద్వాల జిల్లా పాత బస్టాండ్ నందు కీ.!!శే పాశం సర్వారెడ్డి కొట్టంకీ.!!శే వేణుగోపాల్ విగ్రహాలకు నివాళులర్పించి జరిగింది ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నేటి సాక్షి,గన్నేరువరం, బుర్ర అంజయ్య గౌడ్ :** మండల కేంద్రంలోని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి గన్నేరువరం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చింతల శ్రీధర్ రెడ్డి, మాతంగి అనిల్, నల్ల చంద్రారెడ్డి, మార్గం మల్లేశం, బొడ్డు సునీల్, గువ్వ వీరయ్య, పురం శెట్టి బాలయ్య, కటకం తిరుపతి, దేశరాజ్ అనిల్, రాపోల్ నవీన్, దేశరాజ్ నవీన్, నక్క అంజయ్య, ఏలేటి సతీష్ రెడ్డి, నక్క దామోదర్, తదితరులు పాల్గొన్నారు

# జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**నేటి సాక్షి - జగిత్యాల :** జగిత్యాల జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (జూన్ 1వ తేది నుండి 30 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# డిప్యూటీ తహశీల్దారుపై చర్యలు తీసుకోండి

## జిల్లా కలెక్టర్‌కు తిరుపతి రూరల్ ఎంపీపీ, వైస్ ఎంపీపీల ఫిర్యాదు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :**తిరుపతి రూరల్ మండలం తహశీల్దారు కార్యాలయంలో ప్రధాన డిప్యూటీ తహశీల్దారు గా విధులు నిర్వహిస్తున్న మోహన్ అసలైన ఉద్యోగం వదిలిపెట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ కోట్లు విలువైన ప్రభుత్వ భూములు అమ్మేస్తున్నారని తిరుపతి రూరల్ ఎంపీపీ మూలం చంద్ర మోహన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ విడుదల మాదవరెడ్డిలు జిల్లా కలెక్టర్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో తన ద్విచక్రవాహనంపై ప్రతి రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు తిరుగుతూ విలువైన ప్రభుత్వ భూములు, కాలువలు, కుంటలు, బంజరు భూములు, రెవెన్యూకు సంబంధం లేని మఠం భూములను సైతం భూ ఆక్రమణ దారులకు దారాదత్తం చేయిస్తున్నారన్నారు. ఆ తరువాత భూములు ఆక్రమించిన అక్రమార్కులతో కలసి ఆ భూములను అడ్డదారిలో అమ్మేసి 25 శాతం వాటా తీసుకుంటున్నారని వివరించారు. ఒక బాధ్యత గల రెవెన్యూ అధికారిగా ఉండాల్సిన వ్యక్తి రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కలసి భూములు అమ్మేస్తుండటం పట్ల గ్రామాల్లోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఇటీవల జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో తమకు తెలియ పరిచారని చెప్పారు. డిప్యూటీ తహశీల్దారు మోహన్ తహశీల్దారు కార్యాలయంలో కన్నా రియల్ ఎస్టేట్ వ్యాపారులు, భూ ఆక్రమణదారులతోనే అధిక సమయం గడుపుతూ ఆక్రమిత భూముల వైపు పరుగెడుతున్నారని ఫిర్యాదు చేశారు. అలాగే తహశీల్దారు కార్యాలయంకు సామాన్య ప్రజలు ఏ పని మీద వెళ్లినా డిప్యూటీ తహశీల్దారు మోహన్ చుట్టు తిరిగి డబ్బులు ముట్ట జెపితే తప్ప పనులు జరగడం లేదన్నారు. అక్కడ తహశీల్దారు కూడా డిప్యూటీ తహశీల్దారు మోహన్ చెబితే తప్ప ఏ ఫైలు ముందుకు కదలించడం లేదన్నది వాస్తవమన్నారు. ప్రజలను అన్ని రకాలుగా ఇబ్బందులు పెడుతూ ప్రభుత్వ భూములను అమ్మేస్తున్న డిప్యూటీ తహశీల్దారు మోహన్‌ను కలెక్టర్‌కు సరెండర్ చేస్తూ రాబోయే మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో తీర్మాణం చేయదలిచామన్నారు. ఆ డిప్యూటీ తహశీల్దారు చేస్తున్న అవినీతి, అక్రమాలను సరిచేసి సామాన్యులకు పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ప్రభుత్వ భూములను అమ్మేస్తున్న డిప్యూటీ తహశీల్దారు మోహన్‌పై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆ ఫిర్యాదుపై స్పందించిన జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ సమగ్ర విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# రాజన్న ఆలయ విస్తరణ పై త్వరలో పవర్ పాయింట్ ప్రదర్శన

- రూ.76 కోట్ల పనులకు త్వరలో టెండర్లు
- భీమేశ్వరాలయంలో దర్శనాలకు ఏర్పాటు..
- రాజన్న ఆలయాన్ని మూసివేయడం లేదు
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- హాజరైన వీటీడీఏ వైస్ చైర్మన్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ : ( కోక్కుల వంశీ)** :వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనుల పై త్వరలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వేములవాడ పట్టణ వాసులు, భక్తులు, ప్రజలందరికీ అవగాహన కల్పించనున్నట్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ, భీమేశ్వరాలయంలో ఏర్పాట్లపై ఆలయ గెస్ట్ హౌస్ లో సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్రావు,వీటీడీఏ వైస్ చైర్మన్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**ప్రభుత్వ విప్ మాట్లాడుతూ**

రాజన్న ఆలయ విస్తరణపై భక్తులు, వేములవాడ వాసులు, ప్రముఖులు, పండితులు అందరికీ త్వరలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించనున్నట్లు విప్ తెలిపారు. రూ. 76 కోట్లతో ఆలయ విస్తరణ పనులకు త్వరలో టెండర్లు పిలువనున్నట్లు వివరించారు. రాజన్న ఆలయాన్ని మూసివేయమని స్పష్టం చేశారు. దీనిపై ఎలాంటి అసత్య ప్రచారాలు చేయవద్దని సూచించారు.స్వామి వారికి నిత్య పూజలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఆలయంలో పనులు చేపట్టనున్న దృష్ట్యా భక్తులకు భీమేశ్వరాలయంలో దర్శనానికి ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. భీమేశ్వరాలయంలో నిత్య కల్యాణం షెడ్లు, భక్తుల దర్శనం క్యూలైన్లు, కోడెమొక్కుల క్యూ లైన్లు, ఆలయ ఆవరణలో షెడ్లు తదితరుల మౌలిక వసతులు వంటి మొత్తం 8 పలు అభివృద్ధి పనులకు త్వరలో టెండర్లు పిలువనున్నట్లు వెల్లడించారు. విశాలమైన స్థలం, ఆధునిక సౌకర్యాలతో గోశాలలు నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించగా, స్థానికంగా స్థలం గుర్తించాలని చర్చించారు.రాజన్న ఆలయ సమీపంలో కిలోమీటర్ పరిధిలో పెద్ద పెద్ద భవనాలు నిర్మించవద్దని గతంలో జారీ చేసిన జీవో ను 100 మీటర్లకు కుదించాలని చర్చించి సదరు జి ఓ సవరణ ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించాలని పేర్కొన్నారు.

**కోడెల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి**

రాజన్న ఆలయానికి సంబంధించిన గోశాల లోని కోడెల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని దేవాదాయ శాఖ కమిషనర్ అధికారులను ఆదేశించారు ఈ సందర్భంగా గోశాల ఆవరణ కోడెలను కలెక్టర్ తో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. కోడలకు పచ్చి గడ్డి ఇవ్వాలని నాణ్యమైన దాన పెట్టాలని క్రమం తప్పకుండా వైద్య శిబిరాలు నిర్వహించి కావాల్సిన మందులు అందజేయాలని ఆదేశించారు.సమావేశంలో స్థపతి వల్లి నాయగన్, ఈఓ వినోద్, ఈఈ రాజేశ్, డీఈ రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.జి 1 ఏరియాలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రామగుండం ఏరియా-1 ఆద్వర్యంలో ఉదయం జియం ఆఫీసు నందు ముఖ్య అతిథి ఆర్టీ-1 జిఎం లలిత్ కుమార్. అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్. జెండా ఎగుర వేసి తెలంగాణ వేడుకలను ప్రారంభించడం జరిగినది. ముఖ్య అతిథులు, యూనియన్ నాయకులు, అధికారులు, ఉద్యోగులు తెలంగాణ తల్లి చిత్రపటమునకు, ప్రొఫెసర్ స్వర్గీయ జయ శంకర్ అమర వీరుల చిత్ర పటాలకు, అమరవీరుల స్తూపానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించటం జరిగింది. అనంతరం జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణ గీతాల తో వేడుకలను ప్రారంభించడము జరిగింది. అనంతరం వందలాది కళాకారులు అధికారులు, ఉద్యోగులతో జిఎం కార్యాలయం వద్ద పచ్చా జెండా ఊపి "తెలంగాణ రన్" ప్రారంభించడం జరిగినది. ఇట్టి చౌరస్తా, నుండి జియం ఆఫీసు వరకు ఘనంగా నిర్వహించటం జరిగింది. జిఎం కార్యాలయం వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహానికి జియం మరియు అధికారులు, యూనియన్ నాయకులు, ఉ ద్యోగులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇట్టి తెలంగాణ రన్ జియం ఆఫీసు నుండి చౌరస్తా వరకు ఇందులో వివిధ సాంస్కృతిక కళాకారులు ఒగ్గు డోలు విన్యాసాలు, నృత్య కళకారులు, భవాని పోతురాజుల వేషాలు, మహిళల డప్పు చప్పుళ్ళు, బోనాలు, కోలాటం, బతుకమ్మలు, డిజే సౌండ్ సిస్టంతో నృత్యాలు చేస్తూ వివిధ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి సమ్మర్ కోచింగ్ విద్యార్థులు, అధికారులు, యూనియన్ నాయకులు, సింగరేణి సేవా సమితి సభ్యులచే వివిధ సాంప్రదాయ ప్రదాన వేడుకలు ఆకట్టుకొన్నాయి. అనంతరం చౌరస్తాలో నిలబడి కళకారుల నృత్యా విన్యాసాలతో హోరెత్తించారు. అనంతరం జియం ఆఫీసు వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహానికి జియం అధికారులు యూనియన్ నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ... సుదీర్ఘ కాలం పోరాట ఫలితం ద్వారా సాధించిన తెలంగాణ రాష్ట్రం అని ఇది అమరవీరుల త్యాగ ఫలితమని బంగారు తెలంగాణ సాధనలో మన వంతు కర్తవ్యంగా నిర్దేశించిన లక్ష్యాల ఉత్పత్తి సాధించి బంగారు తెలంగాణకు బాటలు వేద్దాం అని తెలిపారు. ఈ తెలంగాణను మన వంతు అగ్రభాగాన నిలుపుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఇట్టి వేడుకలలో అధిక సంఖ్యలో ఉద్యోగులు, సూపర్ వైజర్లు, యూనియన్ ప్రతినిధులు, అధికారులు, కుటుంబ సభ్యులు పట్టణ ప్రాంత పురజనులందరూ పాల్గొని విజయ వంతం చేయటం జరిగింది. సాయంత్రం జవహార్ లాల్ నెహ్రూ స్టేడియం పలు సాంస్కృతిక కార్యాక్రమాలు, జబర్దస్త్ కళాకారులచే ఘనంగా కార్యక్రమం మరియు వివిధ రకాల రుచికరమైన వంటకాల స్టాళ్ళను ఏర్పాటు చేయటం జరిగిందని జీఎం తెలిపారు.ఈ కార్యక్రమమంలో జియం క్వాలిటీ బైద్య, ఏఐటియుసి సెంట్రల్ సెక్రటరి కే.స్వామి, డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, డిజియం పర్సనల్ కిరణ్ బాబు, అధికారులు దాసరి వెంకటేశ్వర్లు, ఆంజనేయులు,సాయి ప్రసాద్, ఆంజనేయ ప్రసాద్, కర్ణ, జితేందర్ సింగ్, వరప్రసాద్,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,సీనియర్ పిఓ శ్రావణ్ కుమార్, హనుమంతరావు, వీరారెడ్డి గనుల ఫిట్ సెక్రటరిలు, సంక్షేమ అధికారులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాపెల్లి గ్రామంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** గొల్లపల్లి మండలం రాపల్లి గ్రామంలో సెక్రటరీ మరియు ఏఎంసి డైరెక్టర్ జలంధర్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు అనంతరం మాట్లాడుతూ అమరవీరుల త్యాగఫలమే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం 1969 కంటే మొదటి దశ నుంచి 1200 మంది తెలంగాణ అమరవీరుల త్యాగపల పోరాటంతో 2014 జూన్ రెండున తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది, అని కొనియాడారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ పంచాయతీ సిబ్బందులు పాల్గొన్నారు

# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**నేటి సాక్షి,వేమనపల్లి :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సోమవారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఎ.సంధ్యారాణి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో డి.కుమారస్వామి, నీల్వాయి పోలీస్ స్టేషన్లో ఎస్ఐ శ్యామ్ పటేల్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రాజేష్,పశు వైద్యాధికారి కార్యాలయంలో వైద్యులు పవన్,ఐకెపి ఎపిఎం ఉమారాణి, మండల విద్యాధికారి కార్యాలయంలో ఎంఈఓ శ్రీధర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి వీరన్న, నీల్వాయి ఎఫ్ఆర్ఓ అప్పాలకొండ, వేమనపల్లి ఎఫ్ఆర్ఓ దయాకర్, విద్యుత్ ఎఈ దీక్షిత్, మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ జడ్పిటిసి ఆర్.సంతోష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ సాబీర్ అలి,బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కోలి వేణుమాధవ్ రావు, బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బిజెపి మండల అధ్యక్షులు ఏట మధుకర్ జాతీయ జెండా ఆవిష్కరించారు.

# నేటి నుండి భూ భారతి రెవెన్యూ సదస్సులు

**నేటి సాక్షి,వేమనపల్లి :** ప్రభుత్వ ఆదేశాల ప్రకారం భూభారతి చట్టం అమలులో భాగంగా గ్రామాల్లో నెలకొన్న భూసమస్యల పరిష్కారం కోసం నేటి నుంచి ఈ నెల 20 వరకు మండలంలోని రెవెన్యూ గ్రామాల వారీగా భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నట్లు తహసీల్దార్ సంధ్యారాణి తెలిపారు.నేటి నుండి జక్కేపల్లి,మామడ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుంది.ఇట్టి సదస్సులలో రైతులు వారి భూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తుతో పాటు తగిన ఆధారాలను ఆదార్ కార్డును జత చేసి సదస్సులలో ఇవ్వాలని కోరారు.

# హైస్కూల్ లో జెండా ఆవిష్కరణ

## ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్




**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్) :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, పెద్దపులి నాగారం హైస్కూల్లో ఆవరణలో ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ జాతీయ పతాకావిష్కరణ చేశారు.ఈ సందర్భంగా వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ "తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎందరో అమరుల త్యాగాలు, సబ్బండ వర్గాల కృషి కారణమయ్యాయన్నారు. ఈ రాష్ట్ర ఫలాలను ప్రతీ పౌరుడూ అనుభవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి" అని అభిప్రాయపడ్డారు.తెలంగాణ తొలి మరియు మలి ఉద్యమాల్లో ప్రాణత్యాగం చేసిన అమరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ, కళాకారులు, న్యాయవాదులు, ప్రజాస్వామిక వేత్తల పాత్ర ఎంతో ప్రాధాన్యత కలిగిందని" గుర్తు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలు తెలియజేస్తూ, మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో.. ప్రధానోపాధ్యాయులతో పాటు స్కూల్ టీచర్స్ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
3 జూన్ 2025


# త్యాగాల పునాధుల మీద ఏర్పడిన రాష్ట్రం

- అమరుల త్యాగాలు వెలకట్టలేనివి
- స్వచ్ఛంద సంస్థల ఐక్య వేదిక ఆధ్వర్యంలో అమరవీరులకు ఘన నివాళులు.



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :**తెలంగాణ రాష్ట్రం దశాబ్దాల పోరాటాల తర్వాత, ఎన్నో త్యాగాల ఫలితంగా ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం, ఇది కేవలం ఒక రాజకీయ సరిహద్దు కాదు, ఒక సంస్కృతి, భాష, సంప్రదాయాల యొక్క ఒక ప్రత్యేకమైన రాష్ట్రం 2014 జూన్ 2 న, ఇది ఒక కొత్త రాష్ట్రంగా ఆవిర్భావించి నేటికీ పదకొండు ఏళ్ళు అవుతున్న తరణంలో ఈ పాదకొండేళ్ళలో ఏలిన ప్రభుత్వాలు వందేండ్ల విధ్వంసం జరుగుతుందని సామాజిక కార్యకర్త మద్దెల దినేష్ ఆగ్రహం వ్యక్తం చేసారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్వచ్ఛంద సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపం దగ్గరికి చేరుకొని స్థూపానికి పూలమాలవేసి అనంతరం ఘనంగా నివాళులర్పించడం జరిగింది అన్నారు.అనంతరం ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సుమారు 1200 మంది విద్యార్థిలు యువత ప్రాణ త్యాగం చేసారని గుర్తు చేశారు. యూనివర్సిటీలు ఉద్యమ నిలయాలుగా మారారని పిల్లాడిని నుండి వృద్ధుడి వరకు పిడికిలి బిగించి కన్నెర్ర చేసి ప్రాణాలు సైతం లెక్క చేయకుండా ఉద్యమాలు నిర్వహించడం జరిగిందన్నారు.మా నీళ్లు, మా నిధులు, మా ఉద్యోగాలు మాకు కావాలని పోరాటం చేసి రాష్ట్రాన్ని సిద్ధించుకుంటే దొరల పాలనా గడిల పాలనాలు కొనసాగిస్తున్నారని, మిగులు రాష్ట్రంగా ఏర్పడితే అప్పుల రాష్ట్రంగా మార్చారని ఆవేదన వ్యక్తం చేసారు. ఇక రామగుండం నగర పాలక సంస్థ అధికారులు అయితే అవినీతి తప్ప మరొక ధ్యాస లేదని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ రోజున కానీ ప్రధాన చౌరస్తాలోని అమరవీరుల స్థూపన్ని ఘోరంగా అవమాపరిచారని అయిన ఆగ్రహం వ్యక్తం చేసారు. పోరాటాల పురిటి గడ్డ విప్లవ చైతన్యం కలిగిన విప్లవాల గని గోదావరిఖని లో కనీసం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం అని తెలిసికూడా అమరవీరుల స్థూపనికి గౌరవ సూచికంగా అధికారికంగా ఎలాంటి అలంకరణ చేయకపోవడం అమరవిరులను అవమాన పర్చినట్టే అని ఆగ్రహం వ్యక్తం చేసారు. నిరంతరం రామగుండం నగర పాలక సంస్థ ముఖ్య అధికారులు అధికార పార్టీ నేతలకు అనుకూలంగా పనిచేస్తూ వారి మెప్పు పొందే ఎందుకే ప్రయత్నం చేస్తున్నారు తప్ప వారితో ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేకుండా పోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా అమరవీరుల స్థూపాన్ని అగౌరవపరిచిన ప్రధాన అధికారులను సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ గారికి డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు గోలివాడ చంద్రకళ, కంది సుజాత, సరిత, రామ, శిరీష, గడప శ్రీకాంత్, మల్లికార్జున్, రమాదేవి, స్వరూప, రామ, విజయ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలు, అనారోగ్య పరిస్థితుల కారణంగానే కోడెలు మృత్యువాత

- జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి..
- మరో 3 కోడెల మరణం, 6 కోడెలు పరిస్థితి విషమం..
- గోశాలలో ఇప్పటికీ 16 కోడెలకు అనారోగ్యం



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ : ( కోక్కుల వంశీ ) :** తిప్పాపూర్ లోనే గోశాలలో అనారోగ్యంతో బాధపడుతున్న మరో 3 కోడెలు మరణించాయని, 6 కోడెల పరిస్థితి విషమంగా ఉందని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అకాల వర్షాలు అనారోగ్య పరిస్థితుల కారణంగా తిప్పాపూర్ లోని గోశాలలో మొదట 8 కోడెలు మరణించగా జిల్లా యంత్రాంగం వెంటనే అప్రమత్తమై 5 వెటర్నరీ డాక్టర్లతో కూడిన 12 మంది వైద్య బృందం ఏర్పాటు చేసి గోశాలలోని పశువులను పరిశీలించడం జరిగింది.రెండవ రోజు అనారోగ్య కారణంతో మరో 5 కోడెలు మరణించాయి. అనారోగ్యం పాలైన 20 పశువులను ప్రత్యేకంగా చికిత్స అందించి వాటిలో 16 పశువుల ప్రాణాలు రక్షించామని, రెండవ రోజు మరో 4 కోడెలు మరణించాయని అన్నారు.ఆదివారం సాయంత్రం నుండి సోమవారం వరకు మరో 3 కోడేలు మరణించాయని, గోశాలలో ఉన్న 1300 పశువులలో మరో 4 కోడెలు అనారోగ్యం పాలయ్యాయని, ప్రస్తుతం మొత్తం 16 పశువులు అనారోగ్యంతో బాధ పడుతున్నాయని, వీటిలో 6 కోడెలు పరిస్థితి విషమంగా ఉందని, వీటిని బ్రతికించేందుకు వెటర్నరీ డాక్టర్లు తీవ్రంగా కృషి చేస్తున్నారని, అవసరమైన ఫ్లుయిడ్స్, మందులు అందిస్తున్నారని, వైద్యులు అందించే చికిత్సకు ఆ కోడెలు స్పందించడం లేదని తెలిపారు. గోశాలలో మె-ుత్తం 20 కోడెలు అనారోగ్య పరిస్థితులతో మరణించాయని, ప్రస్తుతం 16 కోడెల అనారోగ్యంతో ఉన్నాయని, 5 వెటర్నరీ వైద్యుల బృందం గోశాలలో ఉండి సేవలు అందిస్తున్నారని , మిగిలిన కోడెలు ఆరోగ్యంగా ఉన్నాయని అన్నారు. పచ్చగడ్డి సరఫరా కాంట్రాక్టర్ తో చర్చలు జరిపి రోజు సరఫరా చేసే ఒక ట్రాక్టర్ గడ్డికి బదులు, నేటి నుంచి రెగ్యులర్ గా రోజు 10 టన్నుల (5 ట్రాక్టర్) గడ్డి వచ్చేలా ఏర్పాట్లు చేసుకున్నామని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న అసత్య ప్రచారాలను రాజన్న స్వామి భక్తులు నమ్మవద్దని, కోడెల ఆరోగ్య సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఆపకుండా పేర్కొన్నారు.

# ఓటమి భయంతోనే స్థానిక ఎన్నికలు నిర్వహించట్లేదు



- ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ శ్రేణులకే ఎమ్మెల్యే గా వ్యవహరిస్తున్నారు.
- ఇకనైనా నియోజకవర్గ ప్రజలు అందరికీ ఎమ్మెల్యే అనే అవగాహన కి రావాలి

**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.జాతీయ జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ పాలనలో సుభిక్షంగా ఉందని, పదేండ్ల పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని,కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారు.మాటతప్పి100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అంటూ మోసపూరిత హామీలతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. త్వరలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు. అధికారులు కాంగ్రెస్ పార్టీ కి పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని,సమాచారం ఇవ్వడం లేదని, ఎమ్మెల్యే గారే మీకు సమాచారం ఇవ్వొద్దు అంటున్నారని, ఇదెక్కడి పాలననో ప్రజలకు తెలపాలన్నారు. ఎమ్మెల్యే గారు ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులకే ఎమ్మెల్యే గా వ్యవహరిస్తున్నారని, మాన కొండూరు నియోజకవర్గ ప్రజలందరి కీ ఎమ్మెల్యే అనే విషయం మర్చిపోతున్నారని, ఓటమి భయంతోనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ముందు కు రావట్లేదన్నారు. ఇకనైనా 6 గ్యారంటీ ల అమలు చేయాలి, స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చు రాజయ్య,మాజీ ఎంపీటీసీ దుంబాల రాజా మహేంధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జెల్ల అయిలయ్య యాదవ్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ముక్కిస తిరుపతి రెడ్డి, సీనియర్ నాయకులు బోయిన పల్లి శ్రీనివాస్ రావు, గుబీరే మల్లేశం, దీటి బాల నర్సు, దీటి రాజు, పట్టణ అధ్యక్షులు వంగల నరేష్, పొట్లేపెల్లి శివ కృష్ణ, బోల్లం శ్రీధర్, బిసి సెల్ అధ్యక్షులు కల్లూరి రమేష్ ,తిప్పరపు మహేష్, లింగాల బాబు, ఆయిలేని నరసింహా రెడ్డి, అమరగొండ రాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన..



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహేశ్వరం మండల పిఎసిఎస్ కేంద్ర కార్యాలయ ఆవరణలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ దేవరంపల్లి.వెంకటేశ్వర్ రెడ్డితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించిన పిఎసిఎస్ చైర్మన్, రంగారెడ్డి జిల్లా డీసీఎంఎస్ డైరెక్టర్ మంచే.పాండు యాదవ్ లికార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్లు కాడమోని ప్రభాకర్,పోల్కం బాలయ్య, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మునగపాటి నవీన్, మాజీ సర్పంచ్ బండారు లింగం,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉద్యమ కారుడు దిద్దేల అశోక్ ముదిరాజ్, ఆంజనేయులు గౌడ్ ,శివ, గణేష్ ,రాఘువేందర్, బాబయ్య తదితరులు పాల్గొన్నారు

## పేటలో ఘనంగా జెండా పండుగలు



**నేటి సాక్షి, నారాయణపేట, జూన్ 2 :** నారాయణపేట జిల్లా డిసిసి కార్యాలయంనందు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా ఉదయం 9 గంటలకు జాతీయ పతాకాన్ని నారాయణపేట జిల్లా డిసిసి అధ్యక్షులైన కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఎగురవేసి, తదనంతరం తెలంగాణ గీతాన్ని పాడి,అలాగే తెలంగాణ అమరవీరులందరికి మౌనం పాటించడం జరిగింది..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణపేట నియోజకవర్గ ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, నారాయణపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ విజయ్ కుమార్ గారు, నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి నారాయణపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు ప్రసన్నా రెడ్డి నారాయణపేట జిల్లా ఓబీసీ చైర్మన్ గొల్ల కృష్ణయ్య , కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ,సేవాదళ్,యూత్ కాంగ్రెస్,, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులంతా పాల్గొన్నారు.

## జగిత్యాల జడ్పీ ఆఫీస్ లో జెండా వందనం



**నేటి సాక్షి - జగిత్యాల :**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంతో పాటు జిల్లా పరిషత్ కార్యాలయం జాతీయ జెండా ఆవిష్కరించారు. జగిత్యాల జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి హొదాలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో జె డ్పి సిఓ గౌతమ్ రెడ్డి , డిప్యూటీ జెడ్పిసిఓ నరేష్, జిల్లా పరిషత్ అధికారులు తదితరులు. పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**నేటి సాక్షి, మెట్ పల్లి :** పట్టణంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ టీ. మోహన్ జాతీయ జెండా పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, తెలంగాణ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో జూన్ రెండు నుండి సెప్టెంబర్ పది వరకు జరిగే వంద రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభం చేశారు.ఇందులో భాగంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు అందరికి నూతన ఆప్రాన్ లను పంపిణీ చేశారు. అలాగే మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్పీలు, పుర ప్రముఖులు మరియు పట్టణ ప్రజలు అందరితో కలిసి ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారం ఏర్పాటు చేశారు. కమిషనర్ ఆధ్వర్యంలో వంద రోజుల ప్రణాళికా విజయానికి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..


# అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు



**నేటి సాక్షి మహబూబాబాద్ నరసింహుల పేట ( భూక్యా రవినాయక్)జూన్ 02:** ఆత్మగౌరవ ఉద్యమమే ఊపిరిగా.. అరవై ఏళ్ల ఆశ నెరవేరిన రోజు నాలుగున్నర కోట్ల ప్రజల స్వప్నం సాకారం అయిన నర్సింహులపేట మండల కేంద్రంలో జండా ఎగురావేసిన మండల పార్టీ అధ్యక్షులుమైదం దెవెందర్ గారు నాయకులు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండ బిక్షం రెడ్డి గారు యల్లు మధుసూదన్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి కుంభం సువీర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ జాటోత్ దెవెందర్ మాజీ ఎంపీటీసీల పోరం అధ్యక్షులు గుగులోత్ రవి నాయక్ కొండబాత్తిని జగదీశ్ బండి రమేష్ నర్సయ్య బొల్లం రమేష్ బాలు నాయక్ లింగ్య నాయక్ మూడవత్ వెంకన్న మందుల యాకన్నా గుజి వీరస్వామి అల్లిపురపు రవీందర్ రెడ్డి పటేల్ రామన్న శ్రీశైలం సోమన్న వీరు నాయక్ లక్ పతి సోషల్ మీడియా మారపంగు వీరన్న తదితరులు పాల్గొన్నారు

## పసుపులేటికి ఎమ్మెల్యే అభినందనలు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :**రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అభినందనలు తెలిపారు. విజయవాడలోని లేపాక్షి భవన్ లో సోమవారం ఉదయం డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ పూజలు నిర్వహించి బాధ్యతలు స్వీకరించారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హాజరై పుష్పగుచ్చం ఇచ్చి డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ను అభినందించారు. హరిప్రసాద్ నేతృత్వంలో హస్తకళల అభివృద్ధి సంస్థ అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులుగా, పార్టీ పీఏసీ మెంబర్ గా హరిప్రసాద్ చేసిన సేవ ఎనలేనిదని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో హరిప్రసాద్ కుటుంబ సభ్యుల తో పాటు తిరుపతికి చెందిన జనసేన నాయకులు పలువురు పాల్గొన్నారు.

## తనయుడి చేతిలో తండ్రి హత్య..

**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** కుటుంబ కలహాల నేపథ్యంలో తనయుడి చేతిలో తండ్రి హతమైన ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం దేవుని తండాలో సోమవారం సాయంత్రం ఘోర సంఘటన చోటుచేసుకుంది.కుటుంబ కలహాలతో ఆగ్రహించిన కుమారుడు తండ్రిని కారుతో తొక్కి హత్య చేసిన ఘటన కలకలం రేపుతోంది. స్థానికుల వివరాల ప్రకారం, దేవుని తండాకు చెందిన జాటోత్ తిరుపతి (43) మద్యం సేవించి ఇంటికి వచ్చి గొడవ చేస్తుండగా, అతని కుమారుడు రాజేష్ ఆగ్రహంతో



నిలిపిన కారు తీసుకుని తండ్రిపై దూసుకెళ్లాడు. దింతో తండ్రి తిరుపతిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వేములవాడ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ దారుణ ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. కుటుంబ కలహాలు ఈ స్థాయికి చేరడంపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మహిళా మృతి



**నేటి సాక్షి, నారాయణపేట, జూన్ 2 :** నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో శ్రీమతి అలివేలుమంగా వయసు 46 సంవత్సరాలు ఈమె దామరగిద్ద ప్రాథమిక పాఠశాల నందు ప్రధా నోపాధ్యాయురాలుగా పనిచేస్తుంది ఈమె నిన్న అనగా తేది:01.06.2025 నా సాయంత్రం అందాగా నాలుగు గంటల సమయంలో అపస్మారక స్థితిలో ఇంటిలో ఉన్నటు వంటి గదిలో పడి ఉండగా ఆమె భర్త వెంకటేశ్వరరావు మరియు ఇతరుల సహాయంతో ఆమెను నారాయణ పేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే ఆమె మరణిం చినట్లు వైద్యులు ధ్రువీకరించినారు. ఇట్టి విషయాన్ని ఆమె భర్త ఆమె తరుపు బంధువులకు తెలియజేయగా ఈరోజు మృతురాలి అన్న అయినా మడుగు రమణ తన చెల్లెలి మరణం విషయంలో అనుమానం ఉన్నదని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు నారాయణపేట ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

## వ్యవసాయ మార్కెట్ లో జెండా ఆవిష్కరణ



**నేటి సాక్షి, మెట్ పల్లి రూరల్ :** పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్ జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో పాలక వర్గ సభ్యులు, వ్యాపారస్థులు, హమాలి, చాట కార్మికులు, కార్యదర్శి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

---

- **తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**
- **జగిత్యాల కలెక్టరేట్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు.స్వరాష్ట్ర సాధన పోరాటంలో అసువులు బాసిన అమర వీరులందరికీ ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ లు ఘనంగా నివాళులు అర్పించారు. ఎందరో అమర వీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ఈరోజు అన్ని రంగాల్లో దశదిశలా వెలుగులు విరజిమ్ముతోందని లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తోందని చెప్పుకునేందుకు గర్వ పడుతున్నామన్నారు. ఈ సందర్భంగా అమరుల కుటుంబాలకు, ఉద్యమ కారులకు, స్వరాష్ట్ర సాధన పోరాటంలో పాలుపంచుకున్న ప్రతీ ఒక్కరికి పేరుపేరునా ప్రణామాలు తెలియజేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 'తెలంగాణ రైజింగ్-2047' విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్టు గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారన్నారు.

**ఇవీ..తెలంగాణ రైజింగ్-2047 కీలకాంశాలు**

తెలంగాణ రైజింగ్-2047 విజన్ లో నాలుగు కీలక అంశాలు ఉన్నాయి. పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచస్థాయి ఇన్రా్ఫ డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యమిస్తారన్నారు. ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టిందన్నారు. తెలంగాణ సమగ్రాభివృద్ధికి ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జిపాలసీ, ఇన్రా్ఫ అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను ప్రభుత్వం సిద్ధం చేసిందన్నారు. ఈ విజన్ డాక్యుమెంట్ భవిష్యత్ తెలంగాణకు ఒక భగవద్గీత. ఇది తెలంగాణ రూపురేఖలనే మార్చేస్తుందని అభిప్రాయపడ్డారు.

ఆడ బిడ్డలకు అండదండలు

ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుందన్నారు. అందుకే, రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే వంటగ్యాస్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, ఇందిరమ్మ ఇళ్ళు వంటి పథకాలతో పాటు, సంపన్నులతో సమానంగా తెలంగాణ మహిళలతో విద్యుత్ ప్లాంట్లు కూడా ఏర్పాటు చేయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు.మహిళలు పెట్రోలు బంకుల నిర్వహణ, మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ చేపట్టారని వివరించారు. శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్ళను ప్రభుత్వం ప్రారంభించిందని.. మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేయించి, ఆర్టీసీకి అద్దెకు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఇందులో 150 బస్సులు ఇప్పటికే అందజేయటం జరిగిందని తెలిపారు.

**రైతులకు రుణవిముక్తి**

దేశ వ్యవసాయ చరిత్రలో నిలిచిపోయేలా అధికారంలోకి వచ్చిన కేవలం ఎనిమిది నెలల కాలంలో 25 లక్షల 35 వేల 964 మంది రైతులను రుణ విముక్తులను చేయడం జరిగిందన్నారు. 20,617 కోట్ల రూపాయల రుణమాఫీ చేశామనీ గర్వంగా చెప్పుకున్నారు.రైతుకు పెట్టుబడి సాయం పెంచి, రైతుభరోసా పథకం కింద ఎకరానికి 12,000 రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని.. రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తూ, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతు ఖాతాలో నగదు జమచేయడం జరుగుతోందని పేర్కొన్నారు. గత ఏడాది 2.90 కోట్ల టన్నుల ధాన్యం పండించి తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా నిలిచారని వివరించారు. అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 10 వేల రూపాయలు పరిహారం ఇస్తున్నామన్నారు. సన్నధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నామని.. భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయటం జరుగుతోందని పేర్కొన్నారు. పేదల ఆకలి తీర్చటంతోపాటు, వారు ఆత్మగౌరవంతో జీవించేందుకు ఇందిరమ్మ ఇళ్ళు, సన్నబియ్యం పథకాలను అమలుచేస్తున్నామన్నారు.

**ఎస్సీవర్గీకరణతో సామాజిక న్యాయం**

సంక్షేమంతోపాటు సామాజిక న్యాయంలో సయితం తెలంగాణ దేశానికి దిశానిర్దేశం చేస్తోందని.. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని ఆయన అన్నారు. పారదర్శకంగా కులగణన నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

**యువతకు ఉపాధి, ఉద్యోగాలు**

ఈ రాష్ట్ర యువతే ప్రజా ప్రభుత్వ నిజమైన నిర్మాతలు. వారి భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ, యువత ఉపాధి, ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది. మొదటి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీచేసిందని.. 3 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించి, ప్రయివేటు రంగంలో లక్ష ఉద్యోగాలు సృష్టిస్తున్నామన్నారు. రాజీవ్ అభయ హస్తం పథకం కింద సివిల్స్ చదివే వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు.తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఎకానమీ స్టేట్ గా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని.. విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టామన్నారు. 25 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ళ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. 58 పాఠశాలల నిర్మాణం చేపట్టామని.. పాఠశాలల అభివృద్ధికి విద్యాకమీషన్ ఏర్పాటుచేశామన్నారు.

**ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం**

రాష్ట్రంలో నిరుపేదలకు నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం చేపడుతున్నారని వివరించారు. రాష్ట్రంలో 4లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే గృహనిర్మాణాలు ప్రారంభించడం జరిగిందని.. నిర్మాణ దశలను బట్టి లబ్ధిదారుల ఖాతాలలో నగదు జమ చేస్తున్నామన్నారు.

**విశ్వ వేదికపై తెలంగాణ**

తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ వేదికపై ఆవిష్కరించడంలో విజయం సాధించామని.. అమెరికా, దక్షిణ కొరియా, సింగపూర్, దావోస్, జపాన్ దేశాలలో పర్యటించి బారీగా పెట్టుబడులు సాధించామన్నారు. హైదరాబాద్ వేదికగా పలు గ్లోబల్ ఈవెంట్లు నిర్వహించామని సగర్వంగా పేర్కొన్నారు. ఏఐ గ్లోబల్ సమ్మిట్, బయో ఏషియా సదస్సు, ప్రపంచ సుందరి పోటీలను విజయవంతంగా నిర్వహించామని పేర్కొన్నారు.మహిళల ఆర్థిక సాధికారతకు, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇందులో భాగంగా జగిత్యాల జిల్లాలోని 7 వేల 596 స్వయం సహాయక సంఘాలకు 766.66 కోట్ల ఋణాలను మంజూరు చేశాం. 4 వేల 796 మంది మహిళలకు 77.27 కోట్ల రూపాయల స్త్రీనిధి ఋణాలను ఇచ్చాం. మహాలక్ష్మి పథకంలో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు 3 కోట్ల 11 లక్షల 64 వేల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారన్నారు. దీని ద్వారా మహిళలకు 121 కోట్ల 47 లక్షల రూపాయల లబ్ధి చేకూరింది. మన జిల్లాలో 2 లక్షల 89 వేల 725 మంది లబ్దిదారులకు 6 లక్షల 54 వేల 103 గ్యాస్ సిలిండర్లను 500 రూపాయలకే సరఫరా చేయడం జరిగింది. వాటి విలువ 19 కోట్ల 49 లక్షల రూపాయలు కాగా ఈ సొమ్మును ప్రభుత్వం చెల్లించింది.మన జిల్లాలో డీఎస్సీ ద్వారా 375 మంది టీచర్ పోస్టులకు ఎంపికయ్యారు. దీంతో పాటు టి.ఎస్.పి.ఎస్.సి. ద్వారా నిర్వహించిన వివిధ రకాల పోటీ పరీక్షలకు మన జిల్లా నుండి చాలా మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. ఇటీవలనే 119 మంది గ్రామ పాలన అధికారుల ఎంపికకు రాత పరీక్ష నిర్వహించాం. ఎస్టీ, ఎస్సీ, బీసి మరియు మైనారిటీ స్టడీ సర్కిళ్ల ద్వారా వివిధ పోటీ పరీక్షలకు హాజరయ్యే నిరుద్యోగ యువతకు కావాల్సిన పుస్తకాలను ఉచితంగా అందిస్తూ, నిపుణులైన అధ్యాపక బృందంచే ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు.

**అంతర్జాతీయ స్థాయిలో నాణ్యమైన విద్యకోసం..**

అన్ని సామాజిక వర్గాలకు చెందిన విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో జగిత్యాల నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను స్థాపిస్తున్నామని




ఆయన ప్రకటించారు.జగిత్యాల జిల్లాలో 279 మంది యువతను లైసెన్స్ డ్ సర్వేయర్లుగా ఎంపిక చేసి నిపుణులచే శిక్షణ ఇస్తున్నామని వివరించారు.రైతుల సంక్షేమానికి వ్యవసాయ పురోగతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని.. జిల్లాలో 'రైతు ఋణ మాఫీ పథకం' కింద మొత్తం 80 వేల 515 మంది రైతులకు 721 కోట్ల 74 లక్షల రూపాయల ఋణాలు మాఫీ చేశామన్నారు. రైతు భరోసా పథకం ద్వారా 2024-25 యాసంగి సీజన్ కు గాను ఒక లక్ష 80 వేల 914 మంది రైతులకు 121.78 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేశాం. ఈ వానాకాలం వ్యవసాయానికి కావాల్సిన ఎరువులు 24 వేల 418 మెట్రిక్ టన్నుల నిల్వలను రైతులకు అందుబాటులో ఉంచడం భూ భారతిని జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు వెళుతున్నామన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని బుగ్గారం మండలాన్ని పైలెట్ గా ఎంపిక చేసి ఆ మండలంలోని ప్రతి గ్రామంలో రెవెన్యూ అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భూ సమస్యలున్న 865 మంది రైతుల నుండి అర్జీలు స్వీకరించి, భూ భారతి పోర్టల్ ద్వారా 199 అర్జీలను శాశ్వత పరిష్కారం చేయడం జరిగింది. మిగతా ధరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగంగా పూర్తి చేస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా 428 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 4 లక్షల 50 వేల 369 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేశాం. ధాన్యం విక్రయించిన 82 వేల 967 మంది రైతులకు 1,045 కోట్ల రూపాయలను నేరుగా రైతు ఖాతాలో జమ చేయడం జరిగింది. మన జిల్లాలో కొత్త రేషన్ కార్డుల కోసం ధరఖాస్తు చేసుకున్న వారిలో 11 వేల 641 మంది అర్హులను గుర్తించాం. ఈ ధరఖాస్తులను అధికారులు పారదర్శకంగా పరిశీలించి నూతన రేషన్ కార్డులను జారీ చేయడం జరుగుతోందన్నారు. రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల నమోదు చేసుకున్న ధరఖాస్తులను పరిశీలించి సభ్యుల పేర్లు రేషన్ కార్డులో చేర్చి బియ్యం సరఫరా చేస్తున్నామని తెలిపారు.మన జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 61 వేల 365 మంది ధరఖాస్తు చేసుకున్నారని.. ఇందులో జిల్లాకు మొదటి దఫా 7 వేల 328 ఇండ్లు మంజూరు చేశామని చెప్పారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో 19 వేల 611 మందికి 46 కోట్ల 20 లక్షల విలువ చేసే శస్త్ర చికిత్సలు ఉచితంగా చేయించాం. 200 యూనిట్లలోపు విద్యుత్ వాడే వినియోగదారులందరికి జీరో బిల్లులు జారీ చేశాం. తద్వారా జిల్లాలో సుమారు 2 లక్షల విద్యుత్ సర్వీసులకు గాను 101 కోట్ల 27 లక్షల రూపాయలను సబ్సిడీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించిందని ఆయన పేర్కొన్నారు.

---

# సోనియా గాంధీ చొరవతోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది

## ముక్కిస రత్నాకర్ రెడ్డి

**నేటి సాక్షి,బెజ్జంకి :** బెజ్జంకి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి,మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ పులి క్రిష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో 28వ రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ జూన్ 2, 2014 న స్థాపించబడిందనీ అన్నారు.అంతేకాకుండా అరవై ఏళ్ల ఆకాంక్షను నెరవేర్చిన తల్లీ సోనియమ్మ మాట తప్పకుండా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసిన తెలంగాణ ప్రజల గుండె చప్పుడు విన్న ఆమె ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసి నిస్వార్థ సేవకురాలు సోనియమ్మని అన్నారు. తెలంగాణ సమాజం సోనియమ్మకు రుణపడి ఉంటుందనీ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో ఎంతోమంది అమరుల త్యాగాలకు ఊపిరి పోసిందని,గతంలో పాలించిన బి ఆర్ ఎస్ పార్టీ అమరుల ఆకాంక్షాలకు విరుద్ధంగా ఉందనీ తెలిపారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

మంగళవారం
3 జూన్ 2025




# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వాకిటి



**నేటి సాక్షి, నారాయణపేట, జూన్ 2** :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదోడికి గూడు సమకూర్చాలని దృఢ సంకల్పంతో మొదలుపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో భాగంగా నేడు మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో మొదటి వార్డులో మొదటి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి,10 వ వార్డ్ నూతన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన నియోజకవర్గం శాసనసభ్యులు గౌరవ శ్రీ వాకిటి శ్రీహరి నూతనంగా మంజూరు చేయబడిన ఇందిరమ్మ ఇండ్ల ధ్రువపత్రాలను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే అనంతరం గౌరవ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో 5 లక్షల రూపాయల ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఐదు పైసలు కూడా లబ్ధిదారులు ఏ ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకుడికి గాని,మధ్య దళారులకి గాని ఇవ్వాల్సిన అవసరం లేదని ఇది పేదల ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల పార్టీ అని,ఇప్పటి వరకు పేదలకు ఇళ్లను ఇప్పటి వరకు ఇచ్చింది ఏ పార్టీ అయినా ఉంది అంటే అది కేవలం ఒక్క కాంగ్రెస్ పార్టీ అని,అప్పటికైనా ఇప్పటికైనా పేదోడికి అండదండగా ఉండే పార్టీ ఏదైనా ఉందంటే అది ఒక్క కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో గౌరవ ఎమ్మెల్యే గారితో పాటు మక్తల్ పట్టణ మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

## జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్



**నేటి సాక్షి, నారాయణపేట, జూన్ 2 :** నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.బాధ్యతతో విధులు నిర్వహించి ప్రజలకు సేవ చేయాలి.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ను పురస్కరించుకొని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ జాతీయ జండాను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఎస్పీ గారు జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... తెలంగాణ ఎన్నో పోరాటాల ఫలితంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం జరిగింది. సమాజంలో శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. ప్రస్తుతం అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందుతుందని తెలంగాణ ఏర్పడిన తర్వాత అనేక రకాల వసతులు నీళ్లు, నిధులు, నియమకాలు, పోలీస్ శాఖలో నూతన వాహనాలతో పాటు, కొత్త పోలీస్ భవనలు సమకూర్చుకోవడం జరుగుతుందని ప్రస్తుతం ఆధునిక టెక్నాలజీ పెరిగింది అని సాంకేతికంగా భారతదేశంలోనే తెలంగాణ పోలీస్ నెంబర్ వన్ గా ఎదిగిందని ఇవన్నీ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సమకూర్చుకోవడం జరిగింది. కావునా తెలంగాణ రాష్ట్రం ఎందరో మహానుభావుల త్యాగల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని వారి అందరిని స్మరించుకుంటూ సెలబ్రేషన్స్ చేసుకోవడం జరుగుతుంది తెలిపారు. పోలీసులు వృత్తి దైవంగా భావించి పనిచేయాలని సంఘ విద్రోహుల పట్ల కఠినంగా ఉంటూ, సాధారణ ప్రజలకు భరోసా కల్పిస్తూ ఎలాంటి వివక్ష లేకుండా ప్రజలందరికీ ఒకే రకమైన సేవలు అందించాలి అన్నారు. అధికారులు మరియు సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతతో పని చేసి జిల్లా ప్రజలకు మరింత మెరుగైన సేవల ను అందిస్తూ పోలీసుశాఖకు మంచి పేరు తీసుకరావాలని ఎస్పీ గారు కోరారు. అనంతరం పోలీస్ అధికారులు సిబ్బందికి మిఠాయిలు పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ లు . రియాజ్ హూల్ హక్, సిఐ లు శివ శంకర్, సిఐ రమ్ లాల్, రాజేందర్ రెడ్డి, నరసింహ, ఎస్సై లు వెంకటేశ్వర్లు, శివ శంకర్, రమేష్, సునీత, , ఐటీ కోర్, స్టాఫ్, పోలీసు సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఎగురేసిన ఎమ్మెల్యే వాకిటి



**నేటి సాక్షి, నారాయణపేట, జూన్ 2 :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మక్తల్ నియోజకవర్గ కేంద్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన మక్తల్ నియోజకవర్గం శాసన సభ్యులు గౌరవ శ్రీ డా"శ్రీహరి, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులను సన్మానించి విద్యార్థులకు స్వీట్లు తినిపించిన గౌరవ ఎమ్మెల్యే అనంతరం మక్తల్ మున్సిపల్ కార్యాలయం, ఎంపీడిఓ కార్యాలయం,మార్కెట్ యార్డ్ కార్యాలయం,తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొన్న గౌరవ ఎమ్మెల్యే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గం నుండి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయల ఇందిరమ్మ ఇల్లుతో సత్కరిస్తామని అన్నారు. అదేవిధంగా కష్టసాధ్యమైన తెలంగాణను ఇచ్చినటువంటి శ్రీమతి సోనియా గాంధీ గారిని మనం చిరకాలం గుర్తుంచుకోవాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో గౌరవ ఎమ్మెల్యే గారితో పాటు మక్తల్ పట్టణ మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆర్ ఎఫ్ సి ఎల్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్సిఎల్) ఉద్యోగులు ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు. జూన్ 2, 2025న జరిగిన ఈ కార్యక్రమం, రాష్ట్ర ఆవిర్భావాన్ని గౌరవించడంలో RFCL యొక్క శ్రామిక శక్తి యొక్క సామూహిక గర్వం ఉత్సాహాన్ని ప్రదర్శించింది. అనేక రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి ప్రసంగాలు ఉత్సాహభరితమైన అలంకరణలతో RFCLలో వాతావరణం ఆనందం గా దేశభక్తితో నిండిపోయింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన Alok Singhal,CEO & Uday Rajhansa CGM (ప్రాజెక్ట్),జాతీయ జెండాను ఎగురవేయడంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. RFCL ఉద్యోగులు జాతీయ జెండాను గౌరవించడం ద్వారా దేశం రాష్ట్రం పట్ల తమకున్న అత్యంత అంకితభావాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో Alok Singhal తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీఈఓ తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ వ్యవసాయ మరియు రసాయన రంగాల వృద్ధి మరియు పురోగతిలో RFCL ఉద్యోగుల యొక్క అమూల్యమైన సహకారాన్ని నొక్కిచెప్పారు, సంస్థ నుండి నిరంతర మద్దతును హామీ ఇచ్చారు. రాష్ట్ర మొత్తం యూరియా ఉత్పత్తిలో RFCL 25%కి , తద్వారా రాష్ట్రంలో వ్యవసాయ వృత్తికి భారీగా సహాయపడుతుంది అన్నారు. ఆర్ఎఫ్సిఎల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాష్ట్ర విజయాలను స్మరించుకోవడంలో దాని ఉద్యోగుల ఐక్యత మరియు గర్వానికి ఉదాహరణ. ఇది తెలంగాణ ప్రగతి శ్రేయస్సు కోసం RFCL యొక్క నిబద్ధతను బలపరిచింది, అదే సమయంలో దాని శ్రామిక శక్తిలో స్నేహ భావాన్ని పెంపొందించడం, సానుకూల శక్తివంతమైన పని వాతావరణాన్ని సృష్టించడం జరిగింది.

## తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ



**నేటి సాక్షి, నారాయణపేట, జూన్ 2** :తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలం టై రోడ్డు చౌరస్తాలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో పూలమాలలు వేశారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నూతన ఎస్సైగా తిరుపతి రెడ్డి




**నేటి సాక్షి,బెజ్జంకి :** బెజ్జంకి మండల నూతన ఎస్సైగా బద్దిపడగ తిరుపతి రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు.సిద్దిపేట మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ నుండి బెజ్జంకి మండలానికి బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలకు కృషి చేస్తామని, అక్రమ ఇసుక రవాణా,మట్టి,అసాంఘిక కార్యకలాపాలు,తదితర వాటిపై ప్రత్యేక దృష్టి కేటాయిస్తామన్నారు. పోలీస్ సిబ్బంది నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**నేటి సాక్షి ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల: ( కోక్కుల వంశీ ) :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ అమరవీరులకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సోమవారం ఘనంగా నివాళులు అర్పించారు. సిరిసిల్ల పట్టణంలోని పాత బస్ స్టాండ్ సమీపంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ అమరవీరులకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి, ఎస్పీ మహేష్ బి గితే తదితరులు నివాళులు అర్పించారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలను సీతంపేట బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మండల పార్టీ అధ్యక్షులు డా..బండి రజినీ కుమార్ హాజరై సీతంపేట క్రాస్ వద్ద మండల పార్టీ అధ్యక్షులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మరియు గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు సమ్మయ్య పార్టీ జెండా ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా ఉద్యమ కారుల ఫోరం అధ్యక్షులు రవీందర్, హసన్ పర్తి మండల యూత్ నాయకులు మేక భగవాన్ రెడ్డి, ఎల్లాపూర్ మాజీ సర్పంచులు కుమార్ రామకృష్ణ రెడ్డి, మల్లా రెడ్డి పాక్స్ వైస్ చైర్మన్, ఎల్లాపూర్ గ్రామ పార్టీ దోమ శ్రీనివాస్, సీతంపేట మాజీ సర్పంచులు శరత్ కుమార్, జనార్ధన్, మాజీ ఎంపీటీసీ రజిత - చేరాలు, మాజీ ఉప సర్పంచ్ భగవాన్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజు, మద్దెల తిరుపతి, గంగిల భాస్కర్ రెడ్డి, రవి, బిళ్ళ రాజు, వీర స్వామి, చిరంజీవి, మరియు సోషల్ మీడియా కన్వీనర్ బండారి అశోక్ పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
17
మంగళవారం
3 జూన్ 2025

## జాతీయ జెండాను ఎగురవేసిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సోమవారం ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఎగురవేశారు. పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. త్రివర్ణ పతాకం ఆవిష్కరణ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ స్వరాష్ట్రం సాధించేందుకు పోరాడిన అమరవీరుల త్యాగాలను రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో స్మరించుకుంటున్నామని పేర్కొన్నారు. తెలంగాణ దేశంలోనే యంగెస్ట్ రాష్ట్రం అని, అన్ని రంగాల్లో రాష్ట్రం ముందుకెళుతుందన్నారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు రాష్ట్రం అభివృద్ధికి సంక్షేమానికి మరింత కృషి చేసి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా నిలపాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా స్కౌట్స్, గైడ్స్ కు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్లు వై వి గణేష్, మేన శ్రీను, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ముఖ్య అతిధిగా హజరయి కమిషనరేట్ కార్యాలయ అవరణలో జాతీయ జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని అలపించారు. అనంతరం పోలీస్ కమిషనర్ కమిషనర్ చేతుల మీదుగా చిన్నారులతో పాటు పోలీస్ సిబ్బందికి మిఠాయిలను అందజేసి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమములో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, అదనపు డిసిపిలు సురేష్ కుమార్, రవి, ప్రభాకర్ రావుతో పాటు ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు ఇతర విభాగాలకు చెందిన పోలీస్ మరియు పరిపాలన సిబ్బంది పాల్గోన్నారు.

## రాజన్నను కుటుంబ సమేతంగా దర్శించుకున్న..



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ: ( కోక్కుల వంశీ ) :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారిని సోమవారం రాష్ట్ర దేవాదాయ శాఖ కమీషనర్ ఎస్. వెంకట్రావు కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి కోడె మొక్కుచెల్లించుకున్నారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం పూర్ణ కుంభంతో ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. స్వామి వారి కళ్యాణమండపములో ఆలయ అర్చకులు కమిషనర్ దంపతులకు వేదోక్త ఆశీర్వాదం అందించగా, అనంతరం ఈ వో కే. వినోద్ శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు. వారి వెంట ఆలయ సిబ్బంది ఉన్నారు.

## పాఠశాలకు ఎంపికైన విద్యార్థులు

### అభినందించిన పేట ఎమ్మెల్యే



**నేటిసాక్షి, నారాయణపేట, జూన్ 2 :**నారాయణపేట జిల్లాలోని కోయిలకొండ మండల పారుపల్లి గ్రామ శ్వేత విద్యా మందిర్ స్కూల్ కు చెందిన విద్యార్థులు నవోదయ స్కూల్ కు ఎంపికైన విద్యార్థులను సన్మానించిన నారాయణ పేట్ ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి అభినందించారు.

## మున్సిపాలిటీ కార్పొరేషన్ లో తెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకలు



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** ఎందరో త్యాగాల ఫలితంగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు కమిషనర్ ఎఫ్ ఎ సి అరుణ శ్రీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశాల మేరకు నగర అభివృద్ధి , సంక్షేమం ధ్యేయంగా ఒక మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో జూన్ 2 నుండి సెప్టెంబర్ 10, 2025 వరకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేయయనున్నట్లు తెలిపారు . ఈ వంద రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రదానంగా పారిశుద్ధ్య నిర్వహణ తో పాటు మెరుగైన వసతుల కల్పన పై దృష్టి సారించనున్నన్నట్లు తెలిపారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతంగా చేపట్టేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ సంధర్భంగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక పోస్టర్ ను ఆవిష్కరి%శీ%చి కార్యక్రమాన్ని ప్రారంభించారు . అనంతరం వంద రోజుల ప్రణాళిక విజయానికి , మున్సిపల్ అభివృద్ధికి పాటుపడతానని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఆ తరువాత పచ్చజెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. నగర పాలక సంస్థ కార్యాలయం నుండి మున్సిపల్ టి జంక్షన్ మీదుగా ప్రదాన చౌరస్తా వరకు స్వశక్తి సంఘాల మహిళలు , ఆర్ పిలు , మున్సిపల్ అధికారులు సిబ్బంది ర్యాలీ గా తరలివెళ్ళి అమరవీరుల స్తూపం కూడలి చుట్టూ మానవ హారం గా ఏర్పడ్డారు. అనంతరం వంద రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టే కార్యక్రమాల్లో భాగస్వాములమవుతామని డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి. ప్రదాన చౌరస్తాలో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సంధర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు తెలంగాణ రాష్ట్ర గీత జయ జయ హే తెలంగాణ తో పాటు అమర వీరుల త్యాగాలను స్మరిస్తూ పలు గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , ఎ.సి.పి. శ్రీహరి , ఆర్ ఓ ఆంజనేయులు , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జమీల్ , ఎ ఇ తేజస్విని , టి పి ఓ నవీన్ , సూపరింటెం డెంట్ పబ్బాల శ్రీనివాస్ , సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం , కుమార స్వామి , ఆర్ ఐ శంకర్ రావు , సీనియర్ అకౌంటెంట్ లు రాజ్ కుమార్ , రవి తేజ , మెప్మా టి ఎం సి మౌనిక , నాయకులు పాతపెల్లి ఎల్లయ్య ,బాల రాజ్ కుమార్ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , సి ఓ లు , ఆర్ పి లు , మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

### తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలలో జాతీయ జెండాను ఎగురవేసిన మంత్రి కొండ సురేఖ



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** వేడుకలలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, జి డబుల్ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే హనుమకొండ పోలీస్ కమీషనరేట్ కార్యాలయ ఆవరణలోని పరేడ్ గ్రౌండ్స్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రత్యేక వాహనంలో మంత్రి కొండా సురేఖ, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పోలీస్ పరేడ్ ను పర్యవేక్షించారు. వివిధ పోలీస్ విభాగాలు పరేడ్ లో పాల్గొన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, జిల్లా సమగ్ర ప్రగతిని వివరిస్తూ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ సందేశం ఇచ్చారు. రాష్ట్ర సాధనలో అమరులైన వారి కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ, వైద్య ఆరోగ్య, వ్యవసాయ, ఆర్టీసీ, జిల్లా గ్రామీణ అభివృద్ధి, పౌర సరఫరాలు, మత్స్య, తదితర శాఖలు ప్రభుత్వ పథకాలను తెలియజేస్తూ తయారు చేసిన శకటాలు ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్య క్రమాలను తెలియజేస్తూ ఆకట్టుకునేలా రూపొందించిన ఆయా శకటాల సంబంధిత శాఖల అధికారులకు మంత్రి కొండా సురేఖ అభినందనలు తెలియజేశారు. పలు గీతాలకు విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. పలువురు పోలీస్ అధికారులకు మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా సేవా పతాకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఇతర జిల్లా అధికారులతో పాటు ప్రజలు పాల్గొన్నారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన రాష్ట్ర అవతరణ వేడుకలకు ముందుగా అదాలత్ జంక్షన్ లోని అమరవీ-రుల స్తూపం వద్ద అమర వీరులకు రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అమర వీరులకు నివాళులు అర్పించారు.

## మంత్రి చేతుల మీదుగా రైతులకు విత్తనాలను పంపిణీ

### జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు):** వరంగల్ జిల్లా కేంద్రం లోని ఖిలా వరంగల్ మైదానంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజలను ఉద్దేశిస్తూ జిల్లా ప్రగతి గురించి వివరించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, నగర మేయర్ గుండు సుధారాణి, శాసన మండలి సభ్యులు బస్వారాజు సారయ్య, శ్రీపాల్ రెడ్డి, శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజ్, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, డీసీపీ అంకిత్ కుమార్ లతో కలిసి స్వాతంత్ర సమర యోధులను సన్మానించారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ సంస్కృతి, దేశభక్తి ఉట్టి పడేలా విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఈ సందర్భంగా మంత్రి చేతుల మీదుగా రైతులకు విత్తనాలను పంపిణీ పంపిణీ చేశారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలు తెలియజేస్తూ ప్రదర్శించిన శకటాలు, ఏర్పాటు చేసిన స్టాల్స్ లను మంత్రి సందర్శించారు. అంతకు ముందు ఖిలా వరంగల్ మధ్య కోటలోని తెలంగాణ అమర వీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలు అర్పించిన త్యాగధనులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ అమర వీరుల కుటుంబాలకు మంత్రి శ్రీనివాసరెడ్డి నగర మేయర్ గుండు సుధారాణి, ఎం ఎల్ సి లు బస్వరాజు సారయ్య, శ్రీపాల్ రెడ్డి, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, కే ఆర్ నాగరాజు శాలువాలతో సన్మానించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, నగర మేయర్ గుండు సుధారాణి, శాసన మండలి సభ్యులు బస్వారాజు సారయ్య, శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజ్, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తెలంగాణ అమరవీరుల కుటుంబాలు, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ వేడుకలు

### బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు నేతృత్వంలో



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** వర్ధన్నపేట నియోజకవర్గం ఇంచార్జి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాలు మేరకు 65 వ డివిజన్ గూగులోతు దివ్య రాణి రాజు నాయక్ ఆద్వర్యంలో చింతగట్టులో నాలుగున్నర కోట్ల ప్రజల నిరీక్షణ ఫలించిన, పరాయి పాలన నుంచి స్వపరి పాలన వైపు అడుగుడి,కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో 14 ఏళ్ల సుదీర్ఘ పోరాటంతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం (జూన్ 2) సందర్భంగా జాతీయ జెండా మరియు బి ఆర్ ఎస్ పార్టీ జెండా నీ ఆవిష్కరించిన 65 డివిజన్ నాయకులు నద్దునూరి నాగరాజు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన వారికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డివిజన్ నాయకులు నద్దునూరి ప్రసాద్, దామెర సాగర్, మార్క భాస్కర్, జనగాని రమేష్, కాయిత రఘువీర్ రెడ్డి, తంగళ్ళపల్లి కోటీశ్వర్, నద్దునూరి సంపత్, మారేడుగొండ నాగార్జున, తంగేళ్లపెల్లి కుమారస్వామి, చింత శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.